ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 18 పేజీలు: 10+4 వెల: 6.50

మహాకుంభ్‌లో ఇప్పటికి 55 కోట్ల మంది పుణ్యస్నానం 5లో

లోయలో పడిన బస్సు: 51 మంది దుర్మరణం

# ఇక ఆక్వాలో అద్భుత ఫలితాలు



మంగళవారం ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి అచ్చెన్నాయుడు,సిఎస్ విజయానంద్

## ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్త డిమాండ్

### రాష్ట్ర జివిఎలో ఆక్వా వాటా 8.8శాతం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగంలో సాంకేతికతను వినియోగించడంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం అభివృద్ధి యంత్రం(గ్రోత్ ఇంజన్)గా నిలుస్తుందని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. మూడు రోజుల పాటు విజయవాడలోని ఓ హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ మంగళవారం చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆయన జ్యోతి ప్రజ్వలన అనంతరం కీలక ప్రసంగం చేసారు. ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సిఎం వివరించారు. ప్రకృతి సేద్యంద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్‌విషయంలో తగు మార్పులు చేయాలని సిఎం అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సిఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని...202930నాటికి 10 లక్షల >>2



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ 2లో

# ఖతార్, భారత్ మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

### వచ్చే ఐదేళ్లలో 28 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం

### ప్రధాని మోడీతో ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ అహ్మద్ భేటీ



మంగళవారం విజయవాడ సబ్‌జైల్‌లో వంశీతో ములాఖత్ తరువాత మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోంది..

### తీవ్రంగా విమర్శించిన మాజీ సిఎం జగన్

### విజయవాడ సబ్‌జైల్లో ఉన్న వల్లభనేనితో ములాఖత్

### టిడిపి కార్యాలయం తగలబడలేదు: మీడియాతో జగన్

**విజయవాడ.ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోందని వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.ఇందుకు వంశీ వంటి తమ పార్టీ నేతలపై పెట్టిన కేసులు నిదర్శనమన్నారు. ప్రభుత్వం తమ పార్టీనేతలపై పెట్టే ప్రతి కేసు ఇల్లీగల్ కేసే, ప్రతి కేసులోనూ వీరే బెదిరిస్తున్నారు. తిరిగి మమ్మల్నే బెదిరిస్తున్నారంటూ తప్పుడు కేసులు పెడుతున్నారు,అసలు ఎవరు, ఎవరిని బెదరిస్తున్నారు. ప్రతి విషయంలోనూ వారే తప్పుడు కేసులు పెడుతున్నారు. పారిశ్రామికవేత్తలను, రాజకీయనేతలను వదిలిపెట్టడం లేదు. ప్రతి ఒక్కరినీ వీరే బెదరించి, అవతలి వారు బెదిరిస్తున్నారంటూ అక్రమ కేసులు పెడుతున్నారు. ఇవ్వన్నీ ఊరికే పోవు. ఇవ్వన్నీ కూడా వీరికి చుట్టుకుంటాయన్నారు. అప్పుడు >>2

# మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు



మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి దుర్గేష్

### ఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి దుర్గేష్

### పూర్తి సాయం అందిస్తామని షెకావత్ హామీ

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏపీకి మరిన్ని పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులను కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడించినట్లు రాష్ట్ర టూరిజం, కల్చరల్ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం విజయవాడ నుండి ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సాయంత్రం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు శాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు స్వయంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని కలిసి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి సంబంధించిన పలు పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. నూతన ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని వస్తే కొత్త ఆర్థిక సంవత్సరంలో మరిన్ని ప్రాజెక్టులకు ఆమోదం తెలిపేందుకు సంసిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ఈ క్రమంలో దేశంలో ఏర్పాటు చేయనున్న బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో భాగంగా ఎపికి ఒక సర్క్యూట్ కేటాయిస్తామని తెలిపారన్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సెంటర్ ఎపిలో ఏర్పాటు చేయమని మంత్రి దుర్గేష్ అడగగా అందుకు కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందించారన్నారు. ఎపిలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చర్ రిలేషన్స్, లలిత కళా అకాడమీ ఏర్పాటు, జీవీఆర్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజీలో కళాక్షేత్ర ఆడిటోరియం, సాహిత్య అకాడమీ రీజినల్ సెంటర్ ఏర్పాటు అంశాలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించగా సానుకూలంగా స్పందించారన్నారు. అదే విధంగా శ్రీశైలం మెగా టూరిజం హబ్, సూర్యలంక బీచ్, మచిలీపట్నం, నెల్లూరు మైపాడ్ బీచ్‌లు అభివృద్ధి, మంగళగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాకుళంలోని అరసవిల్లి దేవాలయం, నెల్లూరులోని వేదగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరాలయాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను కేంద్రమంత్రికి వివరించారు. అరకులో నేషనల్ అడ్వెంచర్ అకాడమీ, గుంటూరులో ఫుడ్ క్రాఫ్ట్ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్, తిరుపతి ఐఐటీలో టూరిజం స్టార్టప్స్ కోసం ఇంక్యూబేషన్ సెంటర్ తదితర అంశాలను వెల్లడించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించనట్లు తెలిపారు. త్వరలోనే ఎపికి పర్యాటక ప్రాజెక్టులు కేటాయించి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పర్యాటకాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు మంచి విజన్ ఉన్న నేతలుగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అభివర్ణించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం న్యూఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్ మంగళవారం బిజిబిజీగా గడిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగే సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్2025 ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మంత్రి దుర్గేష్ రాష్ట్ర పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎస్ఎటీటీఈ2025 వేదికగా వివరించనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా 28 రాష్ట్రాలు, 50 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల సమక్షంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పర్యాటకరంగానికి కల్పించిన పరిశ్రమహోదా, నూతన టూరిజంపాలసీ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి అనుకూలమైన పరిస్థితులు తదితర వివరాలను వివరించనున్నారు.




# రేపు ఢిల్లీ బాద్‌షా ప్రమాణం

### రామ్‌లీలామైదాన్‌లో భారీ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** రెండున్నరదశాబ్దాల తర్వాత దేశరాజధాని న్యూఢిల్లీరాష్ట్రంలో బిజెపి పాలన పగ్గాలుచేపడుతోంది. ఇందుకోసం ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు సిద్ధం అవుతోంది. 20వ తేదీ రామ్‌లీలా మైదాన్‌లో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారంచేస్తారు. ఆయనతోపాటే ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేస్తారని బిజెపి నేతలు చెపుతున్నారు. కాగాప్రమాణస్వీకారానికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ చీఫ్‌లు ఇతర ముఖ్యులు హాజరవుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రిరాజ్‌నాథ్; హోంమంత్రి అమిత్‌షాలతోపాటు కేంద్రకేబినెట్‌మంత్రులు కూడా హాజరవుతారని బిజెపి కేంద్ర కమిటీ చెపుతోంది. అలాగే భారీ ఎత్తున సినీతారలు, పారిశ్రామికవేత్తలకు కూడా ఢిల్లీసర్కారు ఇప్పటికే ఆహ్వానాలు పంపించింది. ప్రమాణస్వీకారానికి ముందు కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 59 మంది సినీతారలు, ప్రముఖపారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, రాయబారులు, 20 రాష్ట్రాలముఖ్యమంత్రులు, డిప్యూటిసీఎంలు, కేంద్రమంత్రులు,బిజెపి నాయకులు పలువురు పాల్గొంటున్నారు.


# ఆంధ్రా వర్సిటీ విసిగా ప్రొ. జిపి రాజశేఖర్

### మరికొన్ని వర్సిటీలకూ విసిల నియామకం

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్టంలోని పలు విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆంధ్రా వర్సిటీ విసిగా ప్రొఫెసర్ జి.పి రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఐఐటి ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర అచార్యునిగా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ విసిగా ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం ప్రసాద్ వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ఉన్నారు. యోగి వేమన వర్సిటీకి విసిగా ప్రొపెసర్‌గా పి.ప్రకాశ్‌బాబును నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన హెచ్‌సియూ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్‌లో బయో టెక్నాల >>2

# బోర్డు సభ్యుడికి 'రూల్స్' వర్తించవా?

### తన కోసం మహద్వారం తెరవాలంటూ ఆలయ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన కర్ణాటక మెంబర్ నరేశ్ కుమార్



**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో విఐపిలూ సామాన్యభక్తులేనని, హడావిడి, ఆర్భాటం చేయొద్దని స్వయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హితవుపలికినా మార్పుమాత్రం కనిపించడంలేదు. ఇందుకు తాజా నిదర్శనంగా దేవుని దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడానికి పడికావలి ముందున్న మహద్వారం గేట్‌ద్వారా బయటకు వచ్చేందుకు బోర్డు సభ్యుడు రావడం, అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగి నిరాకరించడంతో రగడ చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం ఈ సంఘటన ఆలయం ప్రాంగణంలోనే జరిగింది. అయితే ఆ బోర్డుసభ్యుడి వెనుకనే వచ్చిన ఇద్దరు అధికారులు కూడా ఈ తతంగంపై నోరుమెదపకపోవడం మరీ చోద్యంగా మారింది. కర్నాటకకు చెందిన బోర్డుసభ్యుడు నరేశ్‌కుమార్ మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్లాడు. స్వామివారిని దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నాడు. వేదపండితుల వేదాశీర్వచనం అనంతరం ఆయన ఆలయం వెలుపలకు రావడానికి మహద్వారం గేట్ వద్దకు చేరాడు. ఆ సమయంలో గేట్‌లో విధుల్లో ఉన్న ఓ అటెండర్ స్థాయి ఉద్యోగి ఈ గేట్ తెరవడానికి లేదని, పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఆలయం వెలుపలగేట్‌ద్వారా వెళ్లాలని కోరాడు. అయితే తానూ బోర్డుసభ్యుడినని ఆయన సిబ్బందిపై విరుచుకుపడ్డాడు. తానే వచ్చినా గేట్ తెరవవా అంటూ >>2

# పిఎస్‌లలో సిసి కెమెరాల వివరాలివ్వండి

### ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు




**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి టీవి కెమెరాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 1392 పోలీస్‌స్టేషన్లు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో1001 స్టేషన్లలో మాత్రమే కెమెరాలు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. 81 జైళ్లలో 1226 కెమెరాలు అమర్చగా 788 మాత్రమే పనిచేస్తున్నాయని, పాడైన వాటి మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు స్టేషన్ ప్రాంగణం మొత్తం కనిపించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారా,లేదా అనేది పరిశీలించి రాష్ట్ర ఐటీ విభాగ ఉన్నతాధికారికి నివేదికలు సమర్పించాలని డీఎస్పీలందరికీ సూచించింది. ఆ నివేదికలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పోలీస్‌స్టేషన్లు జైళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు వీడియో స్టోరేజ్ సామర్థ్యం ఎంత? ఎన్ని రోజులు ఫుటేజ్‌ను భద్రపరుస్తున్నారు. తదితర వివరాలతో అఫిడవిట్ వేయాలంది. ఈ కేసులో విచారణను మార్చి 10కి వాయిదా వేసింది.హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతోకూడిన ధర్మాసనం సోమవారం ఈ ఉత్తర్వులిచ్చింది. అన్ని ఠాణాలు కారాగారాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు రాష్ట్రంలో పూర్తిగా అమలు కాలేదంటూ న్యాయవాది తాండవ యోగేష్ గతంలో హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేశారు. సిసి కెమెరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలంటూ 2019 జులై 15న కోర్టు ఉత్తర్వులిచ్చింది. వాటికి అధికారులు కట్టుబడలేదంటూ యోగేష్ వేసిన కోర్టుధిక్కరణ వ్యాజ్యంపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. ప్రభుత్వ న్యాయవాది విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ లాకప్ ఉన్న పోలీస్‌స్టేషన్లలో కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పాడైన వాటిని బాగుచేసే బాధ్యతను రెండు ఏజెన్సీలకు అప్పగించామన్నారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ ఇప్పటికీ 391 స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదన్నారు. కటారు గోపిరాజు అనేవ్యక్తిని అక్రమంగా నిర్భందించారంటూ పల్నాడు జిల్లా మాచవరం పోలీసులపై దాఖలైన పిటిషన్‌ను సైతం పైన పేర్కొన్న కోర్టుధిక్కరణ కేసుతో కలిసి విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో సిసి టివి ఫుటేజ్ కాలిపోయిందంటూ మాచవరం పోలీసులు గతంలో కోర్టుకు నివేదించారు.

# ఎర్రచందనానికి గ్లోబల్ టెండర్లు

### రూ. 500 కోట్ల ఆదాయంపై ప్రభుత్వం ఆదేశాలు



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అటవీ శాఖ వద్ద పేరుకుపోయి ఉన్న నిల్వలను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం నిల్వలను గ్లోబల్ టెండర్ల ద్వారా విక్రయించేందుకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ ఆర్.పి. ఖజురియ టెండర్ ఉత్తర్వులను జారీ చేశారు. 1990 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిలువలను విక్రయించే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. తాజాగా కూటమి ప్రభుత్వం 21 సారి టెండర్లను ఆహ్వానించింది. గత ఏడాది నవంబర్లో కూడా విక్రయించాలని టెండర్లను పిలిచింది.అయితే ఆశించిన స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభించలేదు. దీంతో అనుకున్న స్పందన లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం విక్రయించేందుకు వెనక్కు తగ్గింది. తాజాగా మరోసారి 905 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు టెండర్లను ఆహ్వానించడం జరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఏ గ్రేడ్ ఎర్రచందనం విలువ 75 లక్షలకు తక్కువ లేదని సమాచారం. అయితే గత నవంబర్లో జరిగిన టెండర్లలోఅంతర్జాతీయ మార్కెట్లో గతంలో రాష్ట్రంలో నిలవలను కైవసం చేసుకునేందుకు కొందరు సిండికేట్‌గా మారినట్లు కూడా ప్రచారం ఉంది. అందుకే టెండర్లలలో ఎర్రచందనం నిల్వలను కొనుగోలు చేసేందుకు తక్కువ రేటు కోడ్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా టెండర్ ప్రక్రియ ప్రకారం ఈనెల 28న మొదటి విడత ఈ టెండర్ కం వేలం జరగనుంది. రెండో విడత మార్చి 13న నిర్వహిస్తారు. ఇప్పటికే రాజంపేట, భాకరాపేట, పీలేరు ప్రాంతాల నుంచి ఎర్రచందనం దుంగలను తిరుపతి సెంట్రల్ డిపోకు తరలించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న 5300 మెట్రిక్ టన్నులు ఉన్నాయని అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. కనీసం ఈ ఏడాది 500 కోట్ల రూపాయల ఆదాయం లభించే అవకాశాలు ఉన్నట్లు శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఏమాత్రం ఆదాయం వస్తుందో వచ్చే నెలకి గాని తెలియదు.

# హైకోర్టులో వల్లభనేని పిటిషన్

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పిటిషన్ దాఖలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కాసరనేని వెంకట పాండురంగారావుపై గత ఏడాది జరిగిన దాడికి సంబంధించి నమోదైన కేసులో పోలీసులు తనను ఇరికించే అవకాశం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు వంశీ ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును కోరారు. పాండురంగారావుపై దాడి ఘటనలో తనకు ఎలాంటి సంబంధంలేదు. పోలీసులు రాజకీయ కారణాలతో తనను నిందితునిగా చేర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. తనతో పాండురంగారావుకు గతంలో ఉన్న రాజకీయ విభేదాలతో ఇప్పుడు తనను లక్ష్యంగా చేసుకుని ఈ కేసులో ఇరికించాలన్న ఉద్దేశంతో పోలీసులు ముందుకు వెళ్తున్నారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు వల్లభనేని వంశీ.



మంగళవారం ప్రయాగ రాజ్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దంపతులు, కుమారుడు అకీరానందన్, మిత్రుడు త్రివిక్రమ్

# కుంభమేళా పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేసిన పవన్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో మహాకుంభ మేళా సందర్భంగా కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాదు నుంచి నేరుగా ఆయన సతీసమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమం చేరుకున్నారు. పవన్ సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకిరానందన్ తదితరులు అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం మహా కుంభమేళాలో... పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభమేళాకు రావడం తన అదృష్టమని ఆయన తెలిపారు. భారతీయ సాంస్కృతీక జీవనం అపూర్వమన్నారు. నదులు, నదాలను పూజించడం, పుణ్యస్నామాచరించడం భౌతికంగాను, ఆధ్యాత్మికంగా ఆనందాన్ని పంచుతా యన్నారు. సనాతన ధర్మాన్ని పాటించడమంటే మనని మనం గౌరవించుకోవడం, ఇతరులను కించపర్చడం కాదన్నారు.అది గ్రహిస్తే సనాతన ధర్మంపై ఎవ్వరు కువిమర్శలు చేయలేరన్నారు. ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పుణ్యస్నానం చేసి తరించాలని ఆయన సూచించారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన సతీమణి అన్నా లెజినోవా,కుమారుడు అకీరానంద్‌తో పాటు మిత్రుడు, ప్రముఖ సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.



మంగళవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద కుటుంబసభ్యులతో పుణ్యస్నామాచిరించిస్తున్న మంత్రి సవిత

# త్రివేణి సంగమంలో పుణ్యస్నామాచరించిన మంత్రి సవిత

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భర్త సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్‌తో కలిసి మంత్రి సవిత పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకంఖి అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

## జ్ఞానేశ్ నియామకంపై రగడ

# అర్ధరాత్రి సిఇసియా?

### సుప్రీం ఉత్తర్వులు బేఖాతరు చేయడమే..

### హడావుడి ప్రకటన ప్రధానికి తగునా?

### ప్యానెల్ మీటింగ్‌లో డిస్సెంట్‌నోట్ ఇచ్చానన్న రాహుల్

### పిటిషన్లపై 'సుప్రీం'లో నేడు విచారణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి పేరునుఖరారుచేసి అర్ధరాత్రిపూట ప్రకటించడంపై రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. సిఇసి ఇతర కమిషనర్ల నియామకానికి ఏర్పాటుచేసిన ముగ్గురుసభ్యుల ప్యానెల్ ప్రధానిమోడీ అధ్యక్షతన పనిచేస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, విపక్షనేత రాహుల్‌గాంధీ, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌లు ఉన్నారు. కమిటీ ఎంపిక సమయంలోనే సుప్రీంలో కేసు నడుస్తున్నందున ఉత్తర్వులు వచ్చేంతవరకూ వేచి ఉండాల్సిందిపోయి హడావిడిగా అర్ధరాత్రిపూట ప్రకటించడం ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాలకు ఎంతమాత్రం తగదని గౌరవప్రదం కానేకాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సోమవారం రాత్రిపొద్దుపోయాక సిఇసిగా జ్ఞానేష్ కుమార్‌ను నియమిస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటివరకూ ఆయన పనిచేసిన కమిషనర్ పోస్టుకు వివేక్‌జోషి అనే అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలోనే రాహుల్‌గాంధీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకూ వాయిదా వేయాలని కోరారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్లు బుధవారం విచారణకురానున్నాయి. అయినాకూడా ప్యానెల్ నిర్ణయాన్ని మార్చుకోక పోవడంతో రాహుల్ తన అసమ్మతి నోట్‌ను ప్రకటించారు. ప్యానెల్ సమావేశంలో తాను డిస్సెంట్‌నోట్ ఇచ్చానని స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న ఎన్నికల సంఘం కార్యనిర్వాహక ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా ఉండాలని, ఎన్నికల కమిషనర్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నియామకాలను రాజకీయ జోక్యంనుంచి మినహాయించాలని డిమాండ్‌చేసారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరించారని, కమిటీనుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని మోడీ ప్రభుత్వం కోట్లాది మంది ఓటర్ల సమైక్యత, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను లాగేసుకుంటున్నదని ఆయనపేర్కొన్నారు.

2023 సంవత్సరం మార్చిరెండోతేదీ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునుప్రకటిస్తు సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాలను ప్రధానమంత్రి, విపక్ష నేత, సుప్రీంచీఫ్‌జస్టిస్‌ల ఆధ్వర్యంలోని కమిటీ సిఫారసులతో జరగాలని ఆదేశించిన అంశాన్ని గుర్తుచేసారు. సుప్రీంకోర్టు తీర్పు మిలియన్లకొద్దీ ఓటర్ల సమైక్యత ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తోందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు ఎవనువెంటనే ప్రభుత్వం 2023 ఆగస్టులో ఒకచట్టాన్ని తెచ్చి సుప్రీంకోర్టు ఉత్తర్వుల స్ఫూర్తిని దెబ్బతీసిందని అన్నారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తిని తప్పించడం న్యాయవ్యవస్థనుంచి తమ అధీనంలోకి రాజ్యాంగాన్ని తీసుకోవడమేనని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యంద్వారా సవాల్‌చేసారు. ఈనెల 19వ తేదీ సుప్రీంలో ఈ పిటిషన్ విచారణకు వస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగా సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చేంతవరకూ సిఇసి, కమిషనర్ల నియామకాలను పక్కనపెట్టాలని డిమాండ్‌చేస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## ప్రొ. జిపి రాజశేఖర్

>> జీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాయలసీమ వర్సిటీ వెంకట బసరవరావు, అనంతపురం జేఎన్టీయూ హెచ్.సుదర్శనరావు, తిరుమల పద్మావతి మహిళా వర్సిటి ఉమ, మచిలీపట్నం కృష్ణా వర్సిటీ కె.రాంజీ, ఆదికవి నన్నయ వర్సిటీ ప్రసన్న , విక్రమ సింహపురి వర్సిటీ అల్లం శ్రీనివాసరావు వీరంతా మూడేళ్ల పాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు.

## 'రూల్స్' వర్తించవా?

>> చిందులు తొక్కాడు. అంతటితో ఆగకుండా మాటదురుసుగా వ్యవహరించాడు. ఈ విషయం తెలుసుకున్న కొందరు ఉద్యోగులు అక్కడకు చేరుకున్నారు. వివిఎస్‌ఒ అల్లంసురేంద్ర, ఆలయ సెక్యూరిటీ మహద్వారం గేట్‌వద్దకు చేరుకుని బోర్డు సభ్యుడిని సర్దిచెప్పారు. చివరకు వారే దగ్గరుండి ఆయన్ను వమద్వారంగేట్ ద్వారానే బయటకు సాగనంపారు. కాగా టిటిడి ఉద్యోగి తీరుపై బోర్డుసభ్యుడు ఆగ్రహం వ్యక్తం చేయడం మరీ కొసమెరుపు.మహద్వారం గేట్‌ద్వారా ఆలయం లోపల అర్చకులు, పండితులు, స్వాములు, అత్యవసర ఉద్యోగులు, పరకామణి కార్మికులు మాత్రమే అనుమతి ఉంటుంది. అలాంటిది బోర్డు సభ్యుడు ఇలా వ్యవహరించడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.

## పోలీసు నియామక నిబంధనల సవరణ

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ నియామక నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఎస్‌ఐ (సివిల్) పోస్టులను 65 శాతం (గతంలో 55 శాతం) డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని సూచించింది. ప్రమోషన్ ద్వారా 30 శాతం, బదిలీల ద్వారా 5 శాతం భర్తీ చేయాలని పేర్కొంది. గత ఏడాది జులై 1 నుంచి ఏర్పడిన ఖాళీలను ఈవిధానంలో భర్తీ చేయాలని ఆదేశించింది.

రాష్ట్ర, కేంద్ర అవార్డులు పొందినవారికి కేటగిరీలను బట్టి 525 మార్కులు ఇచ్చి నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇక ఆక్వాలో అద్భుత ఫలితాలు

>> ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని..వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలన్నారు..అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సిఎం...నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా...టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

**ఆక్వాసాగుకు రాష్ట్రం అనుకూలం..**

ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది....మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014 - 19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జివిఎ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా...వాల్యుయేషన్‌లో వాళ్లు ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు అని సీఎం అన్నారు

**పభుత్వం నుంచి అన్నిరకాల ప్రోత్సాహం.**

వ్యవసాయ,అనుబంధాల రంగంల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచడంతో పాటు సాంకేతికతను అందుకు వినియోగించుకోవాలన్నారు.టెక్నాలజీ ద్వారా మార్కెటింగ్,ఆదాయం వృద్ధి చేసుకోవాలన్నారు.1995లో ఐటీ అన్నాను..నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలన్నారు. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఎఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటాయి. వీటి సమాచారాన్ని ఎఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు.

తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఎఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు...ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది" అని సిఎం అన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

### కరోనా సంక్షోభంలో ప్రజలకు మరింత చేరువైన సంస్థ: గవర్నర్ నజీర్



మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కలుసుకున్న దృశ్యం

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** సంతృప్త సేవా కార్యక్రమాలు అందించడంలో రెడ్‌క్రాస్ ప్రశంసనీయంగా వ్యవహరిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్‌నజీర్ వ్యాఖ్యానించారు.కరోనా సంక్షోభకాలంలో రెడ్ క్రాస్ అపూర్వ సేవా కార్యక్రమాలను నిర్వహించింద న్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ తన సమాజ హిత కార్యక్రమా లను విస్తృత పరచి ప్రజలకు సేవలు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ కు నూతన చైర్మన్‌గా ఎన్నికైన వై. డి. రామారావు, కోశాధికారిగా ఎన్నికైన పి. రామచంద్ర రాజు లు ప్రధాన కార్యదర్శి ఏకేఫరిడా తో కలిసి మర్యాదపూర్వకంగా రాజ్ భవన్ లో గవర్నర్ ని కలుసుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ వారిని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 20 రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన రక్త సేవలు అందుతున్నాయన్నారు.

# ఖతార్, భారత్ మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** భారత్ ఖతార్‌లమధ్య వచ్చే ఐదేళ్లలో 28 బిలియన్ డాలర్లమేర ద్వైపాక్షిక వాణిజ్యం జరగాలని రెండుదేశాలు అవగాహనకు వచ్చాయి. భారత్‌లో రెండురోజులపాటు పర్యటించిన ఖతార్ ఎమిర్ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్‌థాని ప్రధానిమోడీతో ద్వైపాక్షిక భేటీ జరిపారు. వాణిజ్యం,పెట్టుబడులు, ఇంధన రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలనినిర్ణయించారు. రెండుదేశాల ప్రజలమధ్య సత్సంబంధాలు మరింత పెరగాలని అభిలషించారు. ఖతారి ఎమీర్ తనతోపాటే భారీ ప్రతినిధుల బృందాన్ని తీసుకురావడంతో భారత్‌లో ఉన్న పెట్టుబడుల అవకాశాలు వారికి తెలుస్తాయని చెప్పారు. వ్యూహాత్మక భాగస్వామ్యంపై రెండుదేశాలమధ్య ఒప్పందంజరిగింది. ఇరువురునేతల భేటీ తర్వాత విదేశాంగశాఖ కార్యదర్శి అరుణ్‌కుమార్ ఛటర్జీ మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో రెండువైపులా రెట్టింపు ద్వైపాక్షిక వాణిజ్యం జరగాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఖతార్‌నుంచి ఎమీర్‌తోపాటు మంత్రులు, సీనియర్ అధికారులు, పారిశ్రామికవేత్తలు అనేక మంది వచ్చారు. గతంలో మార్చిలో ఖతార్ ఎమీర్‌ను భారత్‌లోపర్యటించాలని ఆదేశంలోపర్యటించిన ప్రధానిమోడీ ఆహ్వానించారు. మంగళవారం ఉదయం ఎమీర్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానిమోడీలు సాదరంగా ఆహ్వానించారు. సాయంత్రం ఎమీర్ గౌరవార్థం రాష్ట్రపతిముర్ము తేనీటి విందు ఇచ్చారు. అనంతరం ఎమీర్, ప్రధానిమోడీలతో కలిసి హైదరాబాద్ హౌస్‌లో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం వంటివి కీలకంగా చర్చల్లో ప్రస్తావ నకు వచ్చాయన్నారు. ప్రస్తుత వాణిజ్యం రెండుదేశాలమధ్య 14 బిలియన్ డాలర్లవరకూ సాగుతోందని, వచ్చే ఐదేళ్లలో రెట్టింపుచేయాలని నిర్ణయించారు. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారత్‌లో 1.5 బిలియన్ డాలర్లు పెట్టుబడుల్పు పెట్టింది. జాయింట్ బిజినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో భేటీలుకూడా జరిగాయి.

## ప్రజాస్వామ్యం కూలిపోతోంది..

>> వారి పరిస్థితి అతి దారుణంగా తయారవుతుందన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్‌కు వల్లభనేని వంశీ అరెస్ట్ అద్దం పడుతోందన్నారు. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ సబ్ జైల్లో ఉన్న వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు గన్నవరం టిడిపి ఆఫీసుపై దాడి కేసులో సాక్షులను బెదిరించారన్న కేసులో వంశీ అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. జైలులో వంశీని జగన్ పరామర్శించారు. జగన్‌తో పాటు వంశీని కలిసిన వారిలో తలశిల రఘురాం, వంశీ సతీమణి పంకజశ్రీ ఉన్నారు.మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినానికి విజయవాడ జిల్లా జైల్లోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. జగన్‌తో పాటు వంశీని కలిసేందుకు మాజీఎంఎల్ఏల్లో సింహాద్రి రమేష్‌ను మాత్రమే జైల్లోకి వెళ్లేందుకు అనుమతించారు పోలీసులు. దాదాపు అర్ధగంట ములాఖత్‌లో జగన్ వంశీతో మాట్లాడారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతుంటే అరెస్ట్ పరిణామాలు చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వంశీని అరెస్ట్ చేసిన తీరు దారుణం అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకున్నాడు. వంశీ తప్పు చేయలేదని సత్యవర్ధన్ చెప్పినప్పటికీ తప్పుడు కేసు పెట్టారని అన్నారు. టిడిపి నేత పట్టాభి రెచ్చగొట్టడంవల్లే గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జరిగింది. మొదట్లో వంశీ పేరు ఎక్కడా లేదు. దాడి ఘటనలో వంశీ లేరు. వంశీని 71వ నిందితుడిగా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఘటన జరిగినప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయానని సత్యవర్ధన్ చెప్పాడు. సత్యవర్ధన్‌ను తీసుకెళ్లి తెల్లకాగితంపై సంతకం చేయించుకున్నారని జగన్ ఆరోపించారు.పట్టాభి రెచ్చగొట్టడం వల్లే గన్నవరం టిడిపి ఆఫీస్‌పై దాడి జరిగిందన్నారు. టిడిపి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు జగన్. వంశీకి నెలల తరబడి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారంటూ కొత్త విషయాన్ని బయట పెట్టారు. వంశీకి బెయిల్ రాదని టిడిపి నేతలు ముందుగా వ్యాఖ్యానిస్తున్నా రంటే కేసులు ఎంత కఠిన చట్టాలతో పెట్టాలని చూస్తున్నారన్నారు.

సత్యవర్ధన్ కోర్టును తప్పుదోవ పట్టించారంటూ, ఆ మర్నాడే 11న విజయవాడ, పటమట పీఎస్‌లో సత్యవర్ధన్ మీద ఒక ఎఫ్ఐఆర్ పెట్టి, దాన్ని వారి కుటుంబ సభ్యులకు చూపించి, బెదిరించారు.ఆ మర్నాడు ఫిబ్రవరి 12న సత్యవర్ధన్ అన్నతో సత్యవర్ధన్ వద్ద ఉన్న రూ.20 వేలు లాక్కుని, అతడిని కిడ్నాప్ చేశారని, దీనిని ఎవరో చూసి తమకు చెప్పారంటూ పోలీసులకు ఒక ఫిర్యాదు చేయించి వెంటనే కేసు రిజిస్టర్ చేశారు.ఆ మరుసటి రోజు ఫిబ్రవరి 13వ తేదీ తెల్లవారుజామున వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే,అదే రోజు 13వ రోజు సాయంత్రం సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ నమోదు చేసి, అందులో వంశీపై చెప్పించారు.అంటే కనీసం ఎవరైతే కిడ్నాప్ అయ్యారని చెబుతున్నారో.. అతడి స్టేట్‌మెంట్ నమోదు చేయక ముందే, వంశీని తెల్లవారుజామునే అరెస్ట్ చేశారంటే ఎంత కుట్రపూరితంగా ఈ అరెస్ట్ జరిగిందో అర్థమవుతోందన్నారు.



మంగళవారం మహాకుంభమేళాలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

# కల్తీనెయ్యి సూత్రధారులే ఇక కీలకం!

### ఆ నలుగురికీ రిమాండ్

**తిరుమల, ఫిబ్రవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణల కేసులో పాత్రధారులు నలుగురికీ సిబిఐ సిట్ కస్టడీ ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆ నలుగురు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. వారి ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు నిర్ధారించడంతో వారిని కోర్టులో హాజరుపరచారు. న్యాయమూర్తి మళ్లీ వారికి రిమాండ్ ఆదేశించడంతో తిరుపతి సబ్‌జైల్‌కు తరలించారు. కాగా ఈ నలుగురినీ బెయిల్‌పై విడుదల చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం సాయంత్రం బెయిల్ పిటిషన్ పరిశీలించిన న్యాయమూర్తి బుధవారం (నేడు)కు వాయిదా వేశారు. కల్తీనెయ్యి కేసులో సిబిఐ సిట్ బృందం లోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు నలుగురు నిందితులను కస్టడీకి తీసుకుని ఐదురోజులు విచారణ చేశారు. టెండర్లు దక్కించుకోవడం, ఆ తరువాత నెయ్యిని నిబంధనల మేరకు సరఫరా చేయకపోవడం వంటి ఘటనల్లో అసలు కీలక సూత్రధారుల్ని పట్టుకునేందుకు సిట్ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉన్న ఆధారాలతో మరిన్ని సమాధానం రాబట్టిన సిట్ అధికారులు ఇద్దరిని కీలకసూత్రధారులుగా ప్రస్తుతానికి నిర్ధారించింది. ఆ ఇద్దరికీ నోటీసులు జారీచేసి శుక్రవారం లేదా శనివారం విచారణకు పిలుస్తోందనేది సమాచారం తెలుస్తోంది. కల్తీనెయ్యి వినియోగించారనే సంచలన భాగోతంలో పలు రకాలుగా పలు కీలక విషయాలు తెలిసినా ప్రత్యేకంగా నలుగురిని అరెస్టుచేసి రిమాండ్ నుండి కస్టడీకి తీసుకుని లోతుగా విచారణచేశారు.

చాలావరకు పొంతనలేని సమాధా నాలుఇవ్వడం, తమకు గుర్తులేదు, అప్పట్లో ఎవరో చెప్పారు,మేం నెయ్యిపంపాము అనే వివరాలు ఇవ్వడంతో సిబిఐ సిట్ అధికారులు ఖంగుతినే పరిస్థితి నెలకొంది. వేర్వేరుగా విచారణ చేస్తున్నా సమాధానాలు రాబట్టడంలో కొంత సహనంతో వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదు సంస్థలు, కాంట్రాక్టర్ల నుండి కమీషన్లు ఇచ్చుకు న్నారా? ఇందుకు ఎవరు కీలకంగా వ్యవహరించా రని సమాధానాలు సేకరించడంతో తదుపరి ముందుకు వెళ్ళనున్నారనేది ట్విస్ట్.

# విజయ్ కుమార్ ముందస్తు బెయిలుపై వాదనలు

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో వాదనలు ముగిసాయి. ఒక వర్గం మీడియాకు అనుచిత లబ్ధి చేకూర్చారన్న ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు.అదే విధంగా ఒక దినపత్రిక సిబ్బందిని, కొన్ని మీడియా పక్షాల పనిచేసిన వారికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా జీతాలు ఇచ్చారనే అభియోగాలున్నారు.కొందరు మీడియా న్యూస్ యాంకర్లు పేరు పెట్టి విజయభాస్కర రెడ్డిని ఏకవచనంతో పిలిచేవారనని,వారిని ఉద్దేశపూర్వకంగా విజయకుమార్‌రెడ్డి ప్రోత్సా యించారనే ఆరోణలు ఉన్నాయి.వారికి ప్రత్యేక ఫ్యాకేజీలు ఐఅండ్‌పీఆర్ నిధులతోనే కొనుగోలు చేసి ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయిదీంతో ఆయనపై కూటమి ప్రభుత్వం విజిలెన్స్ ద్వారా తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఏసీబీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరుకు విజయ్‌కుమార్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్. దాఖలు చేపారు.ఈ క్రమంలో విజయ్‌కుమార్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్ చేసినట్టు హైకోర్టు ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 19-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.7.33
స్వాతి ఉ.10.39
వర్జ్యం : సా.4.54-6.42
దు.ఉ.12.06-12.52
శుభసమయం : ఉ.9.40-10.30
సా.5.00-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:**రుణవత్తిడులు ఎక్కువై ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** ఇంటాబయటా సమస్యలు వేధిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**కన్య :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు. ప్రయాణాలు.

**తుల :** నూతన వస్తు, వస్త్రా, విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలలో లాభాలు సాధిస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం.

**కుంభం:** ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు. ధనవ్యయం పెరుగుతుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో రూ.750కోట్లతో అత్యాధునిక ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

## 2026నాటికి రేణిగుంట-వాడి సెక్షన్ పూర్తి



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వ శాఖ రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో సుమారు రూ.750కోట్ల అంచనా వ్యయంతో 536.57కి.మీ రైలు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌లో ప్రస్తుతం రైళ్లు 130కి.మీల వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ రైళ్ల నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు(అప్ అండ్ డౌన్) రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రేణిగుంట-గుంతకల్లు-వాడి మార్గంలో ఏడు రీచ్‌లుగా విభజించి పనులను ప్రారంభించింది. నాల్వార్-యర్మరాస్‌ల మధ్య 85కి.మీ, యర్మరాస్- ఆదోని 78.362కి.మీలు, ఆదోని-గుంతకల్లు 50.577కి.మీలు ఇందులో భాగంగా మొట్టమొదటగా గుంతకల్లు-మొలగవల్లి స్టేషన్ల మధ్య 23కి.మీలలో నాలుగు బ్లాక్‌లను ఏర్పాటు చేశారు. తద్వారా రైళ్ల నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా రైళ్లు సజావుగా రాకపోకలు సాగించేందుకు అవకాశం కలిగింది. గుంతకల్లు-వేములపాడు మధ్య 64.1కి.మీలు, వేములపాడు- ముద్దనూరు మధ్య 63.89కి.మీలు, ముద్దనూరు-నందలూరు మధ్య 94.54కి.మీలు, నందలూరు-రేణిగుంట మధ్య 85.72కి.మీలు చొప్పున గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 536.57కి.మీల మేర ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను 2026నాటికి పూర్తి చేసేందుకు రైల్వే శాఖ రేయింబవళ్లు అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ నూతన వ్యవస్థ అమలుతో రైళ్లను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో రైళ్లను సమర్థవంతంగా నిర్వహణ,భద్రత,ఆపరేషనల్ ఎఫిషియెన్సీ మరింతగా పెరుగుతుంది.

# మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్చి 14న పిఠాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆపార్టీ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దీనికి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ , ఇతర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం స్ట్రైక్ రేటుతో జనసేన విజయం సాధించిన తర్వాత నిర్వహిస్తున్న తొలి ఆవిర్భావ దినోత్సవ సభ ఇదేనని పేర్కొంది.ఈసభకు ఎన్డీఏకూటమి పక్షాలనేతలు హాజరై సందేశాలు ఇచ్చే అవకాశం ఉంది.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

**విజయవాడ, ఫిబ్రవరి18, ప్రభాతవార్తప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఏపీ పర్యాటక(టూరిజం)శాఖమంచికబురుచెప్పింది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలను ఆయా శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపనుంది. విజయవాడ నుండి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.రాజమండ్రి నుండి ప్రత్యేక టూరిజం బస్సులుబయలు దేరనున్నాయి. మూడురోజులపాటు ఏపీ టూరిజం ఆధ్వర్యంలో శ్రీశైలంయాత్ర కొనసాగుతుంది.టూరిస్టులను తీసుకువెళ్లే ప్రదేశాలు శక్తిపీఠం శ్రీశైలంభ్రమరాంబటెంపుల్, శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయం, త్రిపురాంతకేశ్వరి స్వామి టెంపుల్, బాలా త్రిపురసుందరి దేవి టెంపుల్. మహాశివరాత్రిసందర్భంగా అక్కడికివెళ్లాలను కునే భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

# తిరుమల సమాచారం



## నవీముంబైలో అమ్మవారి ఆలయానికి స్థలం కేటాయించండి

### సిఎం చంద్రబాబుద్వారా మహారాష్ట్ర సిఎంకు వినతి

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** వాణిజ్యరాజధాని ముంబైలోని నవీముంబైలో పద్మావతి అమ్మవారి ఆలయానికి, టిటిడి సమాచార కేంద్రం నిర్మించేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా మహారాష్ట్ర సిఎం దేవేంద్రపఢ్నవీస్‌కు విజ్ఞప్తి చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. నవీముంబైలో ఇప్పటికే శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మాణం కోసం 3.61 ఎకరాల స్థలాన్ని లీజు ప్రాతిపదికన కేటాయించారని, అయితే మరో 1.50 ఎకరాల స్థలంలో అమ్మవారి ఆలయాన్ని కూడా నిర్మించాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ఈ మేరకు స్థలాన్ని కేటాయించాలని,బాంద్రాలో టిటిడి సమాచార కేంద్రానికి కూడా కొంత స్థలాన్ని కేటాయించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఇఎస్ఐ ఆస్పత్రిలో అధికారుల నిర్లక్ష్యంపై కఠినచర్యలు

## రాజమండ్రి హాస్పిటల్లో 9మంది సస్పెన్షన్



హాస్పటల్లో ఆకస్మిక తనిఖీ చేస్తున్న కార్మికశాఖ మంత్రి సుభాష్

**సచివాలయం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ఈఎస్ఐ ఆస్పత్రిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు.ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ తక్షణమేచర్యలు తీసుకున్నారు. విధులను సక్రమంగా నిర్వహించని కారణంగ 5గురు వైద్యులు,4గురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు.సోమవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో,కొందరు వైద్యులు,సిబ్బంది హాజరు నమోదుచేసుకొని తమ కర్తవ్యాలను నిర్వర్తించకుండా ఆస్పత్రి నుంచి వెళ్ళి పోతున్నట్లు గుర్తించారు.మంత్రి హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించగా కొందరు హాజరు నమోదు చేయకపోవడం,కొందరు హాజరు నమోదుచేసి వెంటనే వెళ్ళిపోవడం,మరికొందరు సమస్యలకు సరైన సమాధానం ఇవ్వకపోవడం వెల్లడైంది.ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న మంత్రి, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌ను తక్షణమే చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.ఫలితంగా బాద్యతారహితంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఈఎస్ఐ బీమా చందాదారులు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి అన్నారు. రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించ బోమని,ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని, నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకో బడతాయని మంత్రి తెలిపారు.

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్,అన్ని వైద్య సిబ్బంది, ఆస్పత్రి సిబ్బందిని తమ విధులను నిబద్ధత, సత్ప్రవర్తనతో నిర్వహించాలని, ఈఎస్ఐ పథకం కింద లబ్దిదారుల సంక్షేమానికి కృషిచే యాలని కోరారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సూక్ష్మ సేద్య పరికరాలు

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 100 శాతంరాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గరిష్ఠంగా అయిదెకరాల వరకు రూ.2.18 లక్షలు మించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన లో భాగంగా సూక్ష్మ సేద్య ప్రాజెక్టు కింద బిందు, తుంపర సేద్య రాయితీ వివరాలపై వ్యవసాయ, సహకార శాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సూక్ష్మ సేద్య పథకాన్ని మూడేళ్లపాటు అటకెక్కించారు. దీంతో అన్నదాతలు రూ.లక్షలు ఖర్చుపెట్టి సొంతంగా పరికరాలు అమర్చుకోవాల్సి వచ్చింది. 2022లో పథకాన్ని ప్రకటించి 2022-23,2023-24 సంవత్సరాల్లో నామమాత్రంగా అమలుచేశారు. దానికిరూ.1150కోట్ల మేర బకాయిలు పెట్టారు.



## వారణాశిలో వేడుకగా శ్రీనివాసకల్యాణం

### గోవిందనామస్మరణలతో ప్రతిధ్వనించిన ప్రాంతం

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో నిర్వహించే రీతిలోనే ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో భాగంగా వారణాశిలో మంగళవారం శ్రీనివాసకల్యాణాన్ని నిర్వహించారు.బిర్లమందిర్ బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రాం గణంలో ఆలయ అర్చకులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు వేంచేపుచేశారు. అక్కడఉదయం 11 నుండి 12గంటల వరకు వేదపండితులు వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్య పూజ, మంగళసూత్ర ధారణ మొదలైన ఘట్టా లతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ శ్యామలరావు దం పతులు, హెచ్‌డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, పారుపత్తేదార్ బాల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి బ్రాహ్మణ సంఘటన మద్దతు



ఎన్నికల ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్ఎల్సీ కూటమి అభ్యర్థికి తమ సామాజిక వర్గం మద్దతు ఉంటుందని బ్రాహ్మణ కార్పరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య ప్రకటించారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద సూర్య మాట్లాడుతూ విద్యాధికుడు మాజి మంత్రి కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎమ్ఎల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్య ఓటువేసి ప్రతి ఒక్కరూ ఆయన గెలుపునకు దోహదపడాలని ఈ సందర్భంగా మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య పిలుపునిచ్చారు.సకల జనుల శ్రేయస్సే ఎన్‌డిఏ కూటమి ప్రధాన ఎజెండాగా పరిపాలన కొనసాగిస్తున్న ఈ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ప్రాధాన్యత సం తరించుకొని ఉందని యువతి యువకులు విద్యార్థికులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు దోహదపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఆలపాటి ఎన్నికల ప్రచార పోస్టరును వేమూరి ఆనంద సూర్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి దుర్గా సారధి, అందుకూరి శ్రీమన్నారాయణ, రాచూరి విజయలక్ష్మి, నందిరాజు ప్రకాష్ , కల్పన, రాజ హనుమంతరావు, పెండ్యాల సుబ్బారావు,వల్లి, భమిడిపాటి కుమార్ శర్మ పలువురు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్‌పై పునరాలోచించాలి

**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయాల రేషనలైజేషన్‌లో విఆర్‌వోలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, వెంటనే గ్రామ వార్డు సచివాలయం రేషనలైజేషన్‌పై పునరాలోచించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా గ్రామస్థాయిలో రైతులకు ప్రజలకు అనుసంధానంగా వుండి రైతుల భూ సమస్యలు, ప్రజలకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తున్న విఆర్‌ఓలకు గత ప్రభుత్వంలో రీసర్వే పేరిట పనిఒత్తిడికి లోనై సూసైడ్ చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం వస్తే విఆర్‌వోలపై పనివత్తిడి తగ్గి ప్రమోషన్లు, డిఎ బకాయిలు, పాత బకాయిలు, ఐఆర్ ప్రకటిస్తారని ఆశతో ఉద్యోగులంతా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు. కానీ కొంతమంది అధికారులు ఇస్తున్న తప్పుడు నివేదికల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వుందన్నారు. 90శాతం రెవెన్యూ సేవలందిస్తున్న విఆర్‌వోలకు స్టేషనరి, సిస్టంస్ వంటివి ఇవ్వకపోయినా రాత్రి పగలు తేడా లేకుండా విశ్రాంతి దినాల్లో కూడా సేవలందిస్తున్నారని, వారికి రెండు సచివాలయాలు ఒక విఆర్‌ఓకు కేటాయించడం ద్వారా పనిఒత్తిడి పెరిగిపోతుందని, సకాలంలో పని పూర్తవకపోతే దీనిపై అధికారులు తప్పుడు నివేదికలు ఇస్తారని, దానివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశముందని, కాబట్టి ఈ సచివాలయాల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

# నడకమార్గంలో తెలంగాణ భక్తుడు మృతి

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలి నడకన శ్రీవారి మెట్లమార్గంలో వస్తున్న తెలంగాణ భక్తుడు గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. తెలంగాణ హైదరాబాద్ షాద్ నగర్‌కు చెందిన వెంకటేశ్(50)మంగళవారం మధ్యాహ్నం కొండకు నడకన వస్తున్నాడు. శ్రీవారిమెట్లమార్గంలో వస్తున్న అతను 200 మెట్లు ఎక్కినతరువాత తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుండెపోటు రావడంతో కిందవాలిపోయాడు. తోటిభక్తులు గమనించి వెంటనే వైద్య అధికారులకు, విజిలెన్స్‌కు తెలిపారు. వెంటనే చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# విజయవాడలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ బెంచ్




**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ బెంచ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చింది. క్యాట్ బెంచ్‌ను విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ భవన్‌లో ప్రారంభించారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో సర్క్యూట్ బెంచ్ లేకపోవడంతో రాష్ట్రంలోని ఉద్యోగులు, అఖిల భారత సర్వీసు అధికారులు తమ సర్వీసు పరమైన అంశాల్లో న్యాయం కోసం ఢిల్లీలోని ప్రిన్సిపల్ బెంచ్‌ను,లేని పక్షంలో హైదరాబాద్‌లోని క్యాట్‌ను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇప్పుడు రాష్ట్రంలోనే సర్క్యూట్ బెంచ్ అందులోకి వస్తుండడంతో ఇకపై వారంతా ఆ బెంచ్‌ను ఆశ్రయించేందుకు అవకాశం ఏర్పడింది.ఈ బెంచి ప్రారంభం పూర్తయి కార్యకలపాలు అందుబాటులోకి వచ్చాయి. క్యాట్ ఛైర్మన్ జస్టిస్ రంజిత్ వంసతరావు మోరే, క్యాట్ సభ్యులు షాలినీ మిశ్రా వర్చువల్‌గా ఈ బెంచి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ క్యాట్ హెచ్ఓడీ, జ్యుడీషియల్ మెంబర్ డాక్టర్ లతా బి పాట్నే, అడ్మినిస్ట్రేటివ్ సభ్యులు వీఎస్‌కే కౌముది, రిజిస్ట్రార్ నవీన్‌కుమార్ తదితరులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయినట్లు ఈ బెంచ్ ఇన్‌ఛార్జి డాక్టర్ లతా బి. పాట్నే తెలిపారు. ప్రతి నెల 3వ వారం 5 రోజులపాటు విజయవాడలోని క్యాట్ సర్క్యూట్ బెంచ్ అందుబాటులో ఉంటుందని విజయవాడ బెంచ్ అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాటైందని అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో క్యాట్ బెంచ్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ స్థలం కేటాయించిందని అక్కడ నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఆటోనగర్ స్టాలిన్ కార్పొరేట్ ఐదో అంతస్తులో ఈ బెంచ్ కార్యకలాపాలు కొనసాగుతాయని రిజిస్ట్రార్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యి పై కొరడా.. ఆత్రేయపురంలో ఫుడ్ కంట్రోల్ అధికారులు దాడులు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఆత్రేయపురం కేంద్రంగా అడ్డు అదుపు లేకుండా సాగుతున్న కల్తీ నెయ్యి వినియోగంపై ఫుడ్ కంట్రోల్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్‌లు రొక్కయ్య సుబ్బారావు ప్రసాద్ శ్రీకాంత్ చౌదరి లు ఏకకాలంలో నిర్వహించిన ఈ దాడుల్లో ఎటువంటి బ్రాండ్లు లేని 150 కేజీలు కల్తీ నెయ్యి, ముడి సరుకులు సీజ్ చేశారు. కల్తీ నెయ్యి వినియోగించి అమ్మకాలు సాగిస్తున్న పూతరేకుల దుకాణాలపై దాడులు నిర్వహించి ఇరువురిపై కేసులు నమోదు చేశారు. అయితే ఫుడ్ కంట్రోల్ అధికారులు నిరక్ష్య వైఖరితోనే ఆత్రేయపురం కేంద్రంగా కల్తీ నెయ్యితో తయారుచేసిన పూతరేకుల అమ్మకాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలి పశువుల వ్యర్థాలతో తయారు చేసిన నెయ్యిని వినియోగించి పూతరేకులు తయారీ జరుగు తుందని ఫిర్యాదులు అందిన ఫుడ్ కంట్రోల్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిడదవోలు కేంద్రంగా వాహనాల్లో కల్తీ నెయ్యి డబ్బాలను తరలిస్తున్న ఫుడ్ కంట్రోల్ అధికారులు పట్టించు కోకపోవడం ఈ అనుమానాలు తావిస్తుంది. కొందరు బడా వ్యాపారులు ఫుడ్‌కంట్రోల్ అధికారులను మచ్చిక చేసుకొని ఈ కల్తీనెయ్యి దందా సాగిస్తున్నారని దీంతో ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోయిందని పలువురు వాపో తున్నారు. పూతరేకులు అమ్మకాల్లో ఆత్రేయ పురం బ్రాండ్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెం దింది. ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్ కు మచ్చ తెచ్చేలా పూతరేకులు తయారీలో కల్తీ నెయ్యి వినియోగిస్తున్న అక్రమార్కులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఫుడ్ కంట్రోల్ అధికారులు అడపాదడపా దాడులతో సరిపెట్టకుండా నిరంతరం ఆత్రేయ పురం సరఫరా అవుతున్న కల్తీ నెయ్యి సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దేవాలయాలకు టిటిడి పాలన ఆదర్శం

## దర్శన నిర్వహణ వ్యవస్థ పటిష్టం

### ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌ఫోలో టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి




**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందు సనా తనధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అనేక కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం చేపడుతోందని, దేశంలోని అన్ని దేవాలయాలకు తిరుమల ఆలయం నిర్వహణ ఆదర్శమని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మినీ సచివాలయంగా కొనసాగుతున్న టిటిడిలో 66 శాఖలు ద్వారా భక్తులకు విశేష సేవలందిస్తున్నట్లు చెప్పారు. సరాసరి రోజుకు 70వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుపతిలో జరుగుతున్న ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌ఫో (ఐటిసిఎక్స్)సదస్సులో రెండవరోజు మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి పాల్గొన్నారు. ఆలయాల నిర్వహణ, భక్తులకు దర్శనం చేయిస్తున్న తీరు, వసతి కల్పన భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, టిటిడి ఉద్యోగులు సిబ్బంది సేవలు ,వివిధ సంస్థలు,ట్రస్టులు నిర్వహణగురించి స్పష్టంగా వివరించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఏడాదికి సగటున 2.50కోట్లమంది భక్తులు దర్శించుకోవడం జరుగుతుందన్నారు. వస్తున్న భక్తులకు నిరంతరం అన్నప్రసాదాలు, పారిశుధ్యసౌకర్యాలు అందిస్తున్న తీరును వివరించారు. తిరుమలలో భక్తులు వేచివుండేందుకు వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లలో 63కంపార్టుమెంట్లు ఉన్నాయన్నారు. భక్తులకు దర్శనసమయం సుమారుగా 12గంటలు పడుతుందన్నారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, రోజువారీ వచ్చే భక్తుల సంఖ్య ఆధారంగా దర్శన ప్రణాళికలు మారుతాయన్నారు. 60వేలమంది యాత్రికులకు వసతికల్పించేందుకు 7,600 గదులు, 5 పిఎసిలు ఉన్నాయన్నారు. ప్రతి రోజూ 3.50లక్షలు లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నామని అదనపు ఇఓ తెలిపారు. తిరుమలకు వస్తున్న భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి,అన్నప్రసాదాలు, పారిశుద్యసేవలు అందించడమేగాక వివిధ ధార్మిక సామాజిక సంక్షేమ కార్యకలాపాలు కూడా టిటిడి నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తృతంగా తీసుకెళ్ళేందుకు అన్నమాచార్య, దాస్యసాహిత్యం, ఆళ్వార్‌దివ్యప్రబంధం, హిందే ధర్మప్రచార ,ఇతర ప్రాజెక్టులు ద్వారా ముందుకు తీసుకెళుతున్నామని చౌదరి చెప్పారు. ముఖ్యంగా స్వామివారి నిత్యకైంకర్యాలు, ఆర్జితసేవలు, పూజాకార్యక్రమలు ప్రపంచంలోని భక్తులకు తెలిసేందుకు వీలుగా తెలుగు,తమిళం, కన్నడం, హిందీ,భాషలలో ఎస్వీబిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య,విద్యరంగాల్లో విశేష సేవలందించడం జరుగుతోందన్నారు. గోసంరక్షణ, రాబోయే మూడు సంవత్సరాల్లో మరింతగా డిజిటలైజేషన్‌ను వినియోగించి పారదర్శక సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, వేదిక్‌వర్సిటీ ఉపకులపతి శ్రీరామసదాశివమూర్తి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామరఘునాథ్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఐటిసిఎక్స్ టెంపుల్‌కన్వెన్షన్ వ్యవస్థాపకుడు గిరీష్ వాసుదేవ్ కులకర్ణి, ఛైర్మన్‌ప్రసాద్‌లాడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రోపాధ్యాయ సంఘం పూర్వాధ్యక్షుడు నీరుకొండ నరసింహారావు మృతి

**విజయవాడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు) పూర్వా ధ్యక్షుడు, పెన్షనర్సు సంఘ నాయకులు నీరుకొండ నరసింహారావు మృతి చెందారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని తన స్వగృహంలో మంగళవారం ఉదయం మృతిచెందారు. ఎస్టియు నేతగా ఉపాధ్యాయులను ఏకత్రాటిపై నడిపి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషిచేసారు. అనేకంశాలపై ఆయన ప్రభుత్వంపై న్యాయపోరాటాలు చేసి విజయం సాధించారు. కీలకంగా ప్రతి కేసును ఆయన న్యాయస్థానాల్లో స్వయంగా వాదించే వారు. ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో ఆయన ప్రభుత్వంతో పలు అంశాలపై సంప్రదింపులు జరిపారు. నందిగామలో ఎస్టియు భవనం రావడానికి ఆయన కృషి ఎంతో ఉంది. రిటైర్ అయిన అనంతరం ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సమయంలో కూడా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉద్యమం కోసం పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడారు.ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. వీరు లేని లోటు ఉపాధ్యాయ ఉద్యమానికి రిటైర్డ్ ఉద్యోగులకు తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.269/EE(R&B)/NDL/2024-25 తేది: 13.02.2025
నంద్యాల జిల్లాలో 1 రోడ్డు పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : రూ.14.55 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు జారీ కొరకు చివరి తేది: 25.02.2025 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, నంద్యాల.
DIPR.NO. 15350/CL/ADVT/1/1/2022-23 తేది: 18.02.2025

వార్త

అజ్ఞానం అహంకారానికి దారితీస్తుంది. అహంకారం తీవ్ర అజ్ఞానానికి దారితీస్తుంది. అజ్ఞానంఎప్పుడూ మార్పుకు భయపడుతూ ఉంటుంది.

-వి.జాన్సన్

# సంక్షేమమా! సంక్షోభమా?

లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడంఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పని లేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ,ప్రభుత్వంకానీ ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద,బలహీన,బడుగువర్గాల అభివృద్ధికి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వివిధ పథకాలపై వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయకతప్పదు.అందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణకు అప్పులు, లేక పన్నులు తప్ప మరో మార్గం లేదనేది అందరికీ తెలిసిందే. అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రంలో కానీ అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుండి డబ్బు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. ఒక విధానం ఉండాలి. ఎన్ని పన్నులువేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టంఅంత ఉండకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల తీరు ఉండాలంటారు.కానీ ప్రస్తుత పరిస్థితులు అలా లేవు. ఇష్టానుసారంగా పన్నులు వేస్తున్నారు. పన్నులు వేసే కొద్దీ ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. జిఎస్టీ అన్నా మరే రూపంలో వస్తువులపై పన్నులు వేసినా చివరకు కావడి ఎన్ని వంకలు తిరిగినా ఇంటికి చేరాలన్నట్లు పన్నుల భారమంతా ప్రజలు మోయాల్సిందే. దేశంలో పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయికి పెరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. అపరిమితఆదాయం ఉన్న నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత లేకపోవచ్చుకానీ సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మరొకపక్క ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పులబాట పట్టడం తప్పడంలేదు. ఓట్లకోసం, అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. ప్రజలు కోరినవేకాదు అభ్యర్థించనివి కూడా ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరం అవుతాయో ఆలోచించడం లేదు. గతవారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఉచితాలపై విచారణ సందర్భంగా పలు వ్యాఖ్యలు చేసింది. అందురూ ఆలోచించాల్సిన సమయమిది. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల కసరత్తులు చేస్తున్నారు. నిత్యం ఆదాయం పెంచుకునే అన్వేషణ జరుగుతున్నది. యేడాదియేడాదికి మద్యం ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల వరకు పరిశీలించినా ఎక్సైజ్ ఆదాయం ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. ఒక్కవిషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న ఆదాయం అంతిమంగా సమాజంపై చూపుతున్న దుష్ప్రభావం పరిశీలిస్తే ఆందోళన కలుగుతుంది. మద్యంమత్తులో సొంత తల్లిని చంపేవారు కొందరు అయితే భార్యను హతమార్చేవారు ఇంకొందరు. రకరకాల నేరాలకు మద్యం కారణమవుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలను తీసుకుంటే యేడాదికి దాదాపు ఇరవై వేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. యాభై వేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులు అవుతున్నారు.వారుకుటుంబానికి భారమై జీవచ్ఛవంలా కాలం గడుపుతున్నారు. చట్టాలు ఎన్ని తెచ్చినా మరెంత మందిని అధికారులను నియమించినా ఇది ఆగడంలేదు. ఇవేకాదు హత్యలు,కిడ్నాపులు లాంటివి జరుగుతున్నాయి. పట్టపగలు నడిరోడ్డులో హత్యలకు వెనుకాడడం లేదు. ఇటు ప్రమాదాల్లో కానీ అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధిక శాతం మద్యం మత్తులో ఉండి చేసినవారే ఉన్నారనేది అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క ఎన్నోలక్షల కుటుంబాలు మద్యానికి బానిసై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తుంటే ఎన్నో లక్షల కుటుంబాలు చితికిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచిపోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. మద్య నిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోతున్నది. మద్యం ఆదాయం పైనే ఆశలు పెట్టుకుంటున్నారు. మరొకపక్క నాటుసారా కూడా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. సారా పొయ్యి లు కుగ్రామాల్లోనే కాదు మండల కేంద్రాలకు కూడా విస్తరిస్తున్నాయి. మద్యానికి బానిసలై అనారోగ్యం పాలైన కుటుంబాలకు కుటుంబాలే రోడ్లమీద పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యం రక్కసిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆయననే ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నామని చెప్పుకుంటూ వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా నిర్వహించుకుంటున్న పాలక పెద్దలు ఆయన అభిష్టానికి వ్యతిరేకంగా మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. అంతేకాదు ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంవైపు నెట్టడం ఏమాత్రం న్యాయం కాదు.

మానవ నాగరికతను చాలా వరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే.



ఎమర్సన్

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.



అబ్రహాంలింకన్

# ప్రజావాక్కు



## మహాకుంభమేళాలో మరిన్ని మృతులు

ఫిబ్రవరి 15 శనివారం ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో మహా కుంభమేళాకుఏర్పాటుకు చేయబడిన ప్రత్యేకరైళ్ళలో వేలమంది భక్తులు పుణ్యస్నానాల కోసం పడిగాపులు పడుతూండగా ముందుగా నిర్ణయించిన ప్లాట్ ఫాం కాకుండా మరొక దానికి వస్తుందనే ప్రకటన వినగానే ఆతృత, కంగారు, భయంఒక్కసారిగా ఆవహించి ఓవర్ బ్రిడ్జ్ మీదకు రాగానే ఒక్కసారిగా తోపులాటకు గురిఅవగా అందులో చివరిసారి సమాచారం అందేసరికి 18 మంది చనిపోగా మరెంతో మందికి తీవ్రగాయాలయ్యాయని వార్తలొచ్చాయి. తొక్కిసలాటకు మరొక కారణం ఏంచెబుతున్నారంటే రెండు రైళ్ళ పేర్లు ఒకేలా అనిపించడంతో దీనిలో తామెక్కవలసిన రైలేదో తెలియరాలేదు.ఒకదాని పేరు ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ మరొక దాని పేరు ప్రయాగ్ రాజ్ స్పెషల్. మహా కుంభమేళాఏమోగాని తొక్కిసలాటలలో, రోడ్డు ప్రయాణాలలో చాలామంది మృతి చెందారు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## వేతనాలు వెంటనే చెల్లించాలి

ఉపాధిహామీ కూలీలవేతనాలు చెల్లింపులో జాప్యం చోటు చేసుకుంటుంది. ఇది ఒకరకంగా కూలీలసంఖ్య తగ్గడానికి కారణం అవుతోంది. చట్టంప్రకారం పని చేసిన 15 రోజులలో వేతనాలు అందాలని నిర్దిష్టంగా పేర్కొన్న అందుకు తగిన అడుగులు పడ్డ దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇప్పటికే ఆరు వారాల కూలీలు బాకీపడి ఉన్నది. కాబట్టి తొందరగా స్పందించి వేతనాలు విడుదలచేయాలి. వేతనాలు అందితేనే కూలీల సంఖ్య పెరిగి పని దినాలు పెరిగే అవకాశం ఉందని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

## మార్పులు జరగడం సహజం

పది సంవత్సరాలు అంతకుపై బడి అధికారంలో ఉన్న ప్రభుత్వాలపై సహజంగా ఏర్పడే వ్యతిరేకత ఈ సమయంలో ప్రభుత్వంలో ఉన్నవారు చేసే అవినీతి పనులు, తప్పులు, అపరిష్కృత సమస్యలు వంటివి ప్రతిపక్షాలు అధికారంలోకి రావడానికి కారణం అవుతాయి. ఇటీవల ఢిల్లీ,అంతకుముందు కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలలో జరిగింది అదే. అయితేఇలా జరగడం కొత్తకాదు. ఎనిమిదో అద్భుతమూ కాదు.భవిష్యత్తులోనుఇలానే జరుగుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## మంత్రుల విశ్వసనీయత ప్రశ్నార్థకం?

రాష్ట్ర ప్రభుత్వ పలుశాఖల్లో టెండర్లు, అనుమతులు, బిల్లుల చెల్లింపు, అధికారుల బదలీలు వంటివి మంత్రులకు తెలియకుండానే జరిగిపోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఆపైన దిద్దుబాట్లు, రద్దులు, విచారణకు ఆదేశిస్తున్నారు. ముఖ్యమంత్రి మంత్రులను శాఖలపై పట్టుపెంచుకోమని ప్రతి సందర్భంలోనూ చెప్పటం మీడియా ద్వారా చూస్తున్నాం! తాజాగా మంత్రుల అనుచరులు నియోజకవర్గాల్లో దందాలు చేస్తున్న వార్తలు వస్తున్నాయి! ఇప్పటికే చాలామంది కూటమి ఎమ్మెల్యేలు అవినీతి కార్యకలాపాలతో కార్యకర్తలకు అందుబాటులో లేకుండాపోయారు.పరిస్థితి చక్కదిద్దకుంటే ముఖ్యమంత్రి ఎంత కష్టపడినా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## పరీక్షాపే చర్చ

నిరుపేద విద్యార్థులకి బలవర్థక ఆహారం, ఆర్థిక సాయం, పుస్తకాలు, పెన్నులు,యూనిఫారం ఇలావారికి అవసరమైన వాటినన్నిటిని అందించటం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను గమనించడం, క్రమశిక్షణ అలవర్చటం వంటి పనులని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకి విద్యాధికారులకి అప్పగించాలి. ఈ మధ్య కొందరు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు మారుమూల గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు. అలానే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను ధనవంతులు కలెక్టర్లు, మంత్రులు దత్తత తీసుకొని వారికి విద్యాదానం చేయాలని ప్రభుత్వం సంకల్పించాలి. ఇవన్నీ చేస్తేనే విద్యారంగానికి విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పెరుగుతున్న శబ్దకాలుష్యం

గ్రామాల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. కరెంట్ కోతలు విధిస్తున్నారు.లోవోల్టేజి సమస్య. అపరిశుభ్రమైన మురికి కాలువలు. మైకులు, డిజెల ద్వారా శబ్ద కాలుష్యం అధికం. దోమల బెడద. రెసిడెన్షియల్ ఏరియాలో అక్రమంగా వెల్డింగ్ షాపులు, కారంమిల్లులు నిర్వహిస్తున్నారు.ఆటో, ట్రాక్టరు డ్రైవర్లు టేప్‌రికార్డర్‌లో అధిక శబ్దంతో పాటలు పెడుతున్నారు. పొద్దున్నే వీధి వ్యాపారస్తులు గట్టిగా కేకలు వేస్తూ నిద్రాభంగం కలిగిస్తున్నారు. శబ్దకాలుష్యాన్ని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇది ఒక్కరితో ముగిసిపోయేది కాదు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్య, ఉద్యోగాల్లో అసమానతలు తొలగించలేరా?

**రాష్ట్ర పరిధిలోని చట్టాలకు లోబడి అన్ని రంగాల్లో సమన్యాయం చేసుకోవాలని, ప్రభుత్వ పాలనలో ప్రతినిధు లుగా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీఎస్టీ నాయ కులు ఉన్నప్పుడే ఆయా కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సామాన్యయం జరుగుతుందనే వాస్తవాన్ని నేటి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు గ్రహించి ఇకనైనా పరి వర్తన చెంది సామాజిక పోరాటాలని రాజ్యాధికార పోరాటం దిశగామళ్లించి యుద్ధ ప్రాతిపదికన ఆధిపత్య కులాలకబంధ హస్తాల్లో బందీఅయిపోయిన రాజ్యాన్ని ఉలిక్కిపడేలా సామా జిక రాజకీయ పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరత ఉన్నదనే అంశాన్ని అణగారిన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మేధావులు విద్యావంతులైన నాయకులు, ప్రజలు గ్రహించాల్సిన సత్యం.**

పుల్లెంల గణేష్

భారతదేశ సామాజిక వ్యవస్థలో కులానికి ఉన్న ప్రాధాన్యత ఏంటో జగమెరిగిన సత్యం. నేడు ఆధునిక భారతంలో కూడా ప్రభుత్వ విధి విధానాలను ప్రభుత్వ పథకాలను అమలు చేయాలంటే ప్రతి అంశంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కులం ప్రభావం ఉంటుంది. ఐతే కులంతో ఆనాటి నుండి నేటివరకు అత్యధికంగా లబ్ధి పొందుతున్నది 10శాతం ఉన్న అగ్రకులాలే. ఎందుకనగా స్వాతంత్రానంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో మెజార్టీ నాయకులు అగ్రకులాల నాయకులే. ఐతే కులం మూలంగా అత్యధికంగా వెనుకబాటుకి గురవుతున్నది మాత్రం మెజారిటీగా ఉన్న అణగారిన వర్గాలేనని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాలని క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. అయితే అగ్రవర్ణాలమని చెప్పుకుంటూ స్వాతంత్రం ముందు స్వాతంత్రం తర్వాత కూడా భారతదేశ పాలన వ్యవస్థలో చక్రం తిప్పుతున్నది మాత్రం 10శాతం ఉన్న అగ్రవర్ణాలైతే 90శాతం పైగా ఉన్న బిసి, ఎస్సీఎస్టీలు ఆనాటి నుండి నేటి వరకు పాలితులుగానే ఉంటున్నారు అనేది చరిత్ర నిరూపిస్తున్నది. కులంలోని తారతమ్యాల కారణంగా ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా అన్ని కులాలకి సమ పంపిణీ కావడం లేదని ఎస్సికులాల్లో కూడా చైతన్యవంతులైన కొన్ని సమూహాలు మాత్రమే విద్య, ఉద్యోగ పరంగా లబ్ధిపొందడం, అదే ఎస్సీకులాల్లో అనేక చిన్న చిన్న కులాలు విద్యా, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబాటుకు గురవడం అనేది ఒక విధంగా అసమానతలకి దారితీస్తున్నది. ఎస్సీ కులాల రిజర్వేషన్ ఫలాలు సమ పంపిణీ కావాలనే అంశంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడు దశాబ్దాలుగా అనేక మంది నాయకులు ఎస్సీ వర్గీకరణ కావాలని సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తున్నారు. ఇక ఆనాటి సామాజిక పోరాటాల మూలంగా సామాజికన్యాయం అమలుకై చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయడం జరిగింది. అప్పుడు ఎస్సీల్లో 59 కులాలు ఉన్నట్టుగా గుర్తించి నాలుగు భాగాలుగా విభజించి ఏ గ్రూపు కులాలకి 1శాతం, బి గ్రూప్ కులాలకి 7 శాతం, సి గ్రూప్ కులాలకి 6శాతం, డిగ్రూప్ కులాలకు 1 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. అయితే కొద్ది కాలానికి ఆ వర్గీకరణ అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో సమ పంపిణీ కావడం లేదని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఇక ఆనాటి నుండి నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణకై అనేక సామాజిక పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.అందులో భాగంగా గత సంవత్సరం ఆగస్టు1న సుప్రీంకోర్టు ధర్మసనం ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ కేంద్ర పార్లమెంట్ చట్టంతో సంబంధం లేకుండా ఆయా రాష్ట్రాలే వర్గీకరణ చేసుకోవచ్చని వెసులుబాటు ఇస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. వర్గీకరణ అమలుకై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో భాగంగా తాజాగా ఫిబ్రవరి 4న అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణ అమలుకై చట్టబద్ధత చేస్తామని హామీ ఇస్తూ,రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఐన షామిమ్ అక్తర్ ఇచ్చిన రిపోర్ట్‌లోని క్రిమిలేయర్ అంశాన్ని మినహాయిస్తూ, మిగతా అంశాలు అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. అయితే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తామంటున్న ఎస్సీ వర్గీకరణలో భాగంగా 59 కులాలను గుర్తించి మూడు విభాగాలుగా విభజించారు. వాటిలో



గ్రూప్1 కేటగిరిలో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15కులాలని చేర్చి 3.288శాతం జనాభాకి 1 శాతం రిజర్వేషన్ కేటాయిస్తామని, గ్రూప్.2 కేటగిరిలో మధ్యస్థంగా లబ్ధిపొందిన కులాలుగా 18 సమూహాలని ప్రధానంగా ఎస్సీఇతర ఉపకులాలని చేర్చి 62.48 శాతం జనాభాకి 9శాతం రిజర్వేషన్లని కేటాయిస్తామని, గ్రూప్3 కేటగిరీలో మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలుగా 26 సమూహలని ప్రధానంగా ఇతర ఉపకులాలని చేర్చి33.963శాతం జనాభాకి 5శాతం రిజర్వేషన్లని 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కేటాయిస్తామని తీర్మానం చేయడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం అనే మాస్టర్ 'కీ'తో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని సందేశాన్ని ఇచ్చాడు. కాబట్టి ఇకనైనా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై ఎందరో నాయకులు పోరాటం చేసినప్పటికీ ఆ ఒక్క సమస్యని జీవితకాల సమస్య కాదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న తరుణంలో ఇక ఇన్నాళ్లుగా వర్గీకరణ కోసం పోరాడిన నాయకులందరూ కూడా రాజ్యాధికార పోరాటంపైదృష్టి పెట్టి తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవడమే ముందున్న అంతిమ లక్ష్యం అని భావించాలి. ఎందుకంటే అణగారిన వర్గాలకి తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు రాజ్యాధికారం లేకపోవడం మూలంగా రాజకీయ, సంపద, భూభాగ, వ్యాపారం ఇలా అనేకరంగాల్లో సమాన వాటా దక్కక తీవ్రంగా నష్టపోయినట్టుగా అనేక గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అగ్రకులాలు ఎస్సీ,ఎస్టీలపై చేసిన అనేక దాడుల సంఘటనల్లో ఒకరికొకరు అన్నదమ్ముల వలె కలిసి పోరాడి హక్కులకై, న్యాయం కోసం ఉద్యమించారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడమే జీవితకాల లక్ష్యంగా ఆయా నాయకులు భావించకుండా, ఒకనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బహుజన రాజ్య స్థాపనకై రాజకీయ రణరంగాన్ని సృష్టించిన దళిత, బహుజన నాయకులు నేడు అంతేస్థాయిలో బహుజన రాజ్యాధికార భూకంపనలు సృష్టించాల్సిన అత్యవసరత ఉన్నదనే సత్యాన్ని అణగారిన వర్గాల నాయకులు గ్రహించాలి. ఎస్సీ వర్గీకరణతో రాష్ట్రస్థాయిలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా ఉద్యోగాల్లో అవకాశాన్ని దక్కించుకోగలం కానీ కేంద్ర స్థాయి ఉద్యోగాల్లో సమాన వాటాకి రాష్ట్రస్థాయి చట్టాలు సరిపోవు కాబట్టి అంతిమంగా పార్లమెంటులో జనాభా దామాషాప్రకారం ఆయా కులాల ప్రతినిధులు ఉంటేనే అన్ని సామాజిక వర్గాల వారికి అన్ని రంగాల్లో పంపిణీ జరుగుతుంది. కనీసం రాష్ట్ర పరిధిలోని చట్టాలకు లోబడి అన్ని రంగాల్లో సమన్యాయం చేసుకోవాలని, ప్రభుత్వ పాలనలో ప్రతినిధులుగా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీఎస్టీ నాయకులు ఉన్నప్పుడే ఆయా కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సామాన్యయం జరుగుతుందనే వాస్తవాన్ని నేటి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు గ్రహించి ఇకనైనా పరివర్తన చెంది సామాజిక పోరాటాలని రాజ్యాధికార పోరాటం దిశగామళ్లించి యుద్ధ ప్రాతిపదికన ఆధిపత్య కులాలకబంధ హస్తాల్లో బందీఅయిపోయిన రాజ్యాన్ని ఉలిక్కిపడేలా సామాజిక రాజకీయ పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరత ఉన్నదనే అంశాన్ని అణగారిన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మేధావులు విద్యావంతులైన నాయకులు, ప్రజలు గ్రహించాల్సిన సత్యం. ●

# ఉచిత పథకాలతో సామాన్యుడిపై భారం

తిరుమలశెట్టి సాంబశివరావు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మధ్య మాటల సందర్భంలో క్షీణించిన రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల్లో, తాము ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను తక్షణమే అమలు చేయటం కష్టమని వెల్లడించారు. మంచిదే, అయితే ఈ మహిళా ఉచిత బస్సు ప్రయాణం బదులు వైసీపీ ప్రభుత్వం పెంచిన చార్జీలని గత తెలుగుదేశ ప్రభుత్వ స్థాయికో, నష్టం వచ్చినా ప్రభుత్వమే భరిస్తూఇంకా సాధ్యమైన మేర తగ్గిస్తే ప్రయాణీకులందరికీ లాభమేగాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్‌ఇక్కట్లు, వాహన ప్రమాద మరణాలు, జల,వాయు కాలుష్యాలు తగ్గి, పర్యావరణానికిమేలు చేస్తుంది. విదేశీ, చమురు దిగుమతుల భారమూతగ్గుతుంది. కనుక ఈ దిశగా ప్రభుత్వం పునరాలోచన చేయాలి. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అని వూరించిన కర్ణాటక ప్రభుత్వం కూడా పెరిగిన ఉచిత భారాన్ని చార్జీలను పెంచి ప్రజలపై మోపబోతుందనే వార్తలు వచ్చాయి. అసలు రాజకీయపార్టీలు ప్రకటించే జనాకర్షక పథకాల భారాన్నిమోసేది అధికార పార్టీలనేతలో, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసే విపక్షపార్టీ నేతలోకాదు, తామేనని తెలుసు గనుక మెజార్టీ ప్రజలు తరచూ సుపరిపాలన వైపే మొగ్గుతుంటారు. సూపర్ సిక్స్‌విజన్ 2047వంటి పథకాల కంటే స్వచ్ఛమైన పరిపాలన కోసం మన రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీని గెలిపించారు. ఒకప్పుడు పశ్చిమ బెంగాల్‌లో జ్యోతి బసు, త్రిపురలో మాణిక్ సర్కార్, ఒరిస్సాలో నవీన్ పట్నాయక్ లాంటి వారు దక్షత, నిజాయితీ గల నేతలనే నమ్మికతో ప్రజలు 20సంవత్సరాలు పైగా ఏకధాటిగావారిని గెలిపించారు. రాష్ట్రంలో కూడా రౌడీయిజాన్ని, అవినీతిని నియంత్రించిన క్రమశిక్షణ గల నేతలుగా భావించి యన్టీఆర్, చంద్రబాబును ఎన్నోసార్లు గెలిపించారు. అయితే విద్యుత్ చార్జీల పెంపు, బషీర్ బాగ్ కాల్పుల ఘటనతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు ఏకమైన ఫలితంగా 2004 ఎన్నికల్లో కొద్ది తేడాతో టీడీపీ ప్రభుత్వం ఓడిపోయింది. ఇక ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని గొప్పగాచెప్పుకున్నా, ప్రతిపక్షాల అనైక్యత, ముఖ్యంగా ప్రజారాజ్యం, టీఆర్ఎస్ భారీగా చీల్చటంతో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రెండోసారి అతికష్టమ్మీద గట్టెక్కింది. ఇక అనుచిత ఉచిత పథకాలకు సానుకూలంగా లేని బిజెపి కూడా గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో దేశభక్తి, పౌరులంతా ఒక్కటే,నిజాయితీ వంటి నినాదాలతోనే విజయం సాధించింది కదా. ఐనా నేటి మన నాయకులు ప్రజల ధనమే అనే ధీమాతో, మంచి అనిపించుకోవడానికి పోటీపడి ఎన్నికల వేళ హామీలు ఇస్తున్నారు. ఇకనైనా అప్పుల ఊబిలో వున్న రాష్ట్రప్రభుత్వం కూడా ఉచితాల మాయ నుండి బైటపడి తక్షణ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి. నేడు ప్రజలు చౌక రుణాల సౌకర్యం వంటి వాటితో భారీగా పెరిగిన వాహన వినియోగం, ట్రాఫిక్ వంటి సమస్యలతో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర విభజన వేళ రెండు ప్రభుత్వాలు పోటీపడి పెంచిన జీతభత్యాల ఫలితంగా ఖజానాపై వ్యయం భారీగా పెరిగి లక్షలాది ఖాళీలను భర్తీ చేయకపోవటంతో తగినంత మంది సిబ్బందిలేరని అధికారులూ, ఉద్యోగులూ గతంలో వలే తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవటంతో పురపాలన గాడితప్పింది. కార్లు, కాన్వాయిల్లో తిరిగే ప్రజాప్రతినిధులకు ఈ సమస్యలపై సరైన అవగాహన లేకపోవచ్చు. కనుక ఇకనైనా వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలి.మన ప్రతిపక్షాలు కూడా ప్రతి ప్రభుత్వనిర్ణయాన్ని రాద్ధాంతం చేసే అలవాటు మానుకోవాలి. పెన్షన్, రేషన్ కార్డులు వంటి వాటిలో అక్రమాలపై విచారణ జరిపించాలని ప్రభుత్వం భావిస్తుంటే పేదలపై పిడుగు అంటూ కొందరు అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు కావాలని డిమాండ్ చేస్తున్నందునే తెల్లరేషన్ కార్డులు తీసుకోటం, ఫలితంగా రేషన్ బియ్యం పక్కదారి పట్టటం చూస్తున్నాం. అయితే పాశ్చాత్య జల్సా సంస్కృతి పెరగటం, అధిక పన్నుల భారం మోస్తున్నాం గనుక కొంత వరకైనా గిట్టుబాటు చేయాలని మరి కొందరు సంపాదనా పరులు కూడా సంక్షేమ పథకాలు పొందుతున్నారు. మన వంతుగా సొంత లాభం కొంత మానుకుంటేనే సమాజం చైనా, జపాన్ వంటి దేశాలవలే త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది. మన పిల్లల్ని కష్టపడి, కష్టపెట్టి చదివిస్తే అప్పుడు తెలుసుకోకపోయినా పెరిగి ప్రయోజకులై తమ పెద్దల గురించి గొప్పగా చెప్పుకుంటారు మరి అక్రమాలతో వందల కోట్లు సంతానానికి పంచినా వారి గురించి గొప్పగా చెప్పుకోరు, చెప్పుకోలేరు. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా తాము ఆదర్శంగా ఉంటూ ఉచిత పథకాల దుష్ఫలితాలను వివరిస్తే ప్రజలు తప్పక అర్థంచేసుకుంటారు. ఐతే అవసర మైన సంక్షేమ పథకాలనుమాత్రం నిజమైన పేదలకే వర్తింప జేస్తూ, ఇలా ఆదాచేసిన ప్రజా ధనంతో గతప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ బిల్లులు, బస్సుచార్జీల భారం తగ్గిస్తే ఎటువంటి రాయితీ పథకాలు ఆశించనీ, స్థిరమైన ఆదాయం లేని సామాన్య, అన్నివర్గాల ప్రజలు హర్షిస్తారు. ●

# స్థానిక సమస్యల పరిష్కారమే పంచాయతీరాజ్ లక్ష్యం!

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలనకాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రంరాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్‌గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదురంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్)గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈకమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19, 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితాశయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా 'బల్వంతరాయ్ మెహతా కమిటీ' సిఫార్సులు దేశంలో అమలు పరచబడి,ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు.స్వాతంత్ర్యం తరువాత మెహతా భారత దేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాడు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా



భారతదేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.1952, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతిపదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదికను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించింది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీ రాజ్ సంస్థ ఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానాన్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం"నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి. మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ ప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయిలో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరిపాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి.పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం గ్రాంట్లు మం జూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీసూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యసాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తనవంతు కృషిచేస్తూనే ఉన్నాయి. ●

# ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా..

# అమెరికా-రష్యా తొలివిడత చర్చలు షురూ!

## సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని ప్యాలెస్‌లో సమావేశాలు



**రియాద్, ఫిబ్రవరి 18:** అమెరికా-రష్యా దేశాలు యేళ్లతర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధ ముగింపుకోసం అధికారికంగా చర్చలు మొదలు పెట్టాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్ లోని దిర్యియా ప్యాలెస్ వీటికి వేదికైంది. అమెరికా-రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధానికి ఎలా ముగింపు పలకాలన్న అంశం వీరి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చింది. అమెరికా పశ్చిమాసియా దూత స్టీవ్ విట్‌కాఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మరోపక్క రష్యా తరఫున క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ కూడా హాజరయ్యారు. సౌదీ అరేబియా మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్, జాతీయ భద్రతా సలహాదారు ముసాద్ బిన్ మహమ్మద్ అల్ అబియన్ ఈ చర్చల్లో భాగం కావడం విశేషం. 2022 జెనీవాలో మీటింగ్ తర్వాత ఉభయ దేశాల దౌత్యవేత్తలు భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ సమావేశంపై అమెరికా స్పందిస్తూ.. ఇది చర్చల ప్రారంభం కాదని.. యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికని పేర్కొన్నారు. ఇక మాస్కో ప్రతినిధి మాట్లాడుతూ తాము అమెరికాతో సంబంధాలను సాధారణంగా చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**అమెరికన్ జాతీయుడికి స్వేచ్ఛ..**

మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నాడనే ఆరోపణలపై ఈనెల 7న రష్యాలోని వ్నుకోవ్ విమానాశ్రయంలో అరెస్టయిన కలోబ్ బేయర్స్ అనే 28 యేళ్ల యువకుడినివదిలిపెట్టారు. ఈవిషయాన్ని రష్యా మీడియా సంస్థలు వెల్లడించాయి. కలోబ్ ఇస్తాంబుల్ నుంచి తన ప్రేయసితో ప్రయాణిస్తుండగా కస్టడీలోకితీసుకొన్నారు. అతడిపై నేరం రుజువైతే 10 యేళ్ల జైలు శిక్ష పడేది. మాస్కో-వాషింగ్టన్ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే చర్యల్లో భాగంగా అతడిని విడుదలచేసినట్లు తెలుస్తోంది.

**జెలెన్‌స్కీతో చర్చలకు పుతిన్ ఓకే: క్రెమ్లిన్**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపేందుకు పుతిన్ ఓకేచెప్పారు. అవసరం అనుకుంటే వీరి మధ్య చర్చలు ఉంటాయని క్రెమ్లిన్ వెల్లడించింది. అదే సమయంలో అధ్యక్షుడిగా జెలెన్‌స్కీ చట్టబద్ధతను ప్రశ్నించింది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు మంగవారం సౌదీ అరేబియా వేదికగా కీలక సంప్రదింపులు మొదలైన సంగతి తెలిసిందే. అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో తాజా స్పందన వచ్చింది.

2022 నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. తాను అధికారంలోకి వస్తే ఆ యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు చెప్పిన డొనాల్డ్ ట్రంప్.. అధికారాన్ని చేపట్టిన వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే అమెరికా-రష్యాలు యేళ్ల తర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అధికారికంగా చర్చలు మొదలుపెట్టాయి.



# మహాకుంభ్‌మేళాలో 55 కోట్లమంది పుణ్యస్నానం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 18:** ప్రయాగరాజ్‌లో భారీ ఎత్తున కొనసాగుతున్న కుంభమేళాకు ఊహించని రీతిలోభక్తులు వస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్లమందికిపైగా భక్తులుత్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపి ప్రభుత్వం ఒకప్రకటన చేసింది. మానవ చరిత్రలో ఏమతపరమైన సాంస్కృతిక సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని వెల్లడించింది. దేశ విదేశాలనుంచి భారీగా సామాన్యులు ప్రముఖులు తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. గతనెల 13న ప్రారంభం అయిన ఈ ఆధ్యాత్మిక వేడుక ఈనెల 26వ తేదీవరకూ కొనసాగుతున్నది. భారత్‌లోని 110 కోట్లమంది సనాతనుల్లో సుమారు సగంమంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. 26 నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటుతుందని అంచనావేసింది. తొలుతకుంభమేళాకు 45కోట్లమందిమాత్రమే వస్తారనిఅంచనా వేస్తే ఊహించనిరీతిలోభక్తులు పోటెత్తారు. 14వ తేదీకే 50 కోట్లమార్కును అధిగమించి తాజాగా 55 కోట్లమార్కును చేరుకుంది. 29న మౌని అమావాస్యరోజే సుమారు 8కోట్లమంది ప్రయాగ్ రాజ్‌కు రాగా మకర సంక్రాంతి రోజున 3.5 కోట్లమంది జనవరి 30న రెండుకోట్లమందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపి సర్కారు తెలిపింది.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాడు కుటుంబ సమేతంగా కుంభమేళాలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ కూడా కుటుంబసమేతంగా త్రివేణి సంగమంలో స్నానం చేసారు. మహాకుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత ఆధ్యాత్మిక వేడుక అని వెంకయ్య పేర్కొన్నారు.సనాతన సంప్రదాయం వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా సౌభాగ్యంగా ఉండాలని గంగా మాతను ప్రార్థించానని వెంకయ్యనాయుడు తెలిపారు.



# గ్వాటెమాలాలో లోయలో పడిన బస్సు

## 51 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు

**గ్వాటెమాలా సిటీ, ఫిబ్రవరి 18:** లాటిన్ అమెరికా దేశం గ్వాటెమాలాలో రాజధాని నగరంలో జరిగిన బస్సుప్రమాదంలో 51 మంది చనిపోయారు. ఇటీవలికాలంలో గ్వాటెమాలా సిటీలో అత్యంత భారీ స్థాయిలోజరిగిన ప్రమాదంగా అధికారులు చెపుతున్నారు. బస్సు ఘాట్‌లోని రైయిలింగ్‌ను ఢీకొని అక్కడినుంచి అత్యంత లోతుగా ఉన్న లోయలో పడిపోయింది. 70 మందికిపైగా ప్రయాణిస్తున్న ఈబస్సులో కిందికి ఒక్కసారిగా పడిపోవడంతో 51 మంది చనిపోయారు. వలంటీర్ ఫైర్‌ఫైటర్స్ గ్రూప్‌నకు చెందిన విక్టర్ గోమెజ్‌మాట్లాడుతూ ఇప్పటి వరకూ శవాగారానికి 51 మృతదేహాలు తెచ్చినట్లుచెప్పారు. మరో పదిమంది తీవ్రంగా గాయపడిన వారిని బస్సునుంచి వెలికి తీస్తున్నట్లు తెలిపారు. గ్వాటెమాలా అధ్యక్షుడు బెర్నార్డో అరెవాలో ఈప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. బస్సు ఘాట్‌రోడ్డులో వెళుతుండగానే మెటల్ రెయిలింగ్‌ను ఢీకొని సుమారు 20 మీటర్ల లోతున్న లోయలోకి పడిపోయిందని మురుగునీరు కలుషిత నీటినదిలోపడిపోయిందని అగ్నిమాపకశాఖ అధికారి కార్లోస్ హెర్నాండెజ్ అన్నారు. బురదనీటినుంచి మృతదేహాలను వెలికితీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. స్థానిక మీడియా వివరాలప్రకారం బస్సు గ్వాటెమాలా నగరానికి వెళుతోంది. సాన్ ఆగస్టిన్ అకాసాగ్వాస్టాన్‌నుంచి బయలుదేరి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్వాటెమాలా నగరానికి వస్తున్నట్లు సమాచార మంత్రి మిగ్వేల్ ఎంజెల్ దియాజ్ అన్నారు. 30 ఏళ్ల సర్వీసు ఉన్న ఈ బస్సుకు లైసెన్స్ ఉందని అధికారులు తెలిపారు.దక్షిణ,మధ్య అమెరికా దేశాల్లో రోడ్డు ప్రమాదాలు ఇటీవలికాలంలో పెరిగిపోయాయి. 2018 జనవరిలో పెరూ దేశంలో రాజధాని లిమా వద్ద ఒక బస్సు పడిపోయిన ప్రమాదంలో 52 మంది చనిపోయారు.

# గుజరాత్‌లో పట్టునిరూపించుకున్న బిజెపి



## స్థానిక ఎన్నికల్లోను కాషాయం హవా

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 18:** గుజరాత్ రాజకీయ ముఖచిత్రంపై భారతీయ జనతాపార్టీ తన పట్టు పెంచుకుంది. మొత్తం 66 మున్సిపాలిటీలు, మరో రెండు ఉప ఎన్నికల్లో తన సత్తాను చాటింది. బిజెపి మున్సిపాలిటీ ఎన్నికల్లో తన ఆధిపత్యం చాటింది. మొత్తం 1315 స్థానాల్లో బిజెపి గెలిస్తే కాంగ్రెస్ 252 స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగింది. స్వతంత్ర అభ్యర్థులు 126 స్థానాల్లో గెలిస్తే ఆప్ అభ్యర్థులు, ఇతరులు 13స్థానాలు నాలుగు స్థానాల్లో గెలిచారు. తాలూకా పంచాయతీ పోల్స్‌లో కూడా బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. 55స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ 17 సీట్లకే పరిమితం అయింది. స్వతంత్రులు మరో ఆరుస్థానాలు గెలిచారు. ఇదే తీరు జునాగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కొనసాగింది. బిజెపి 44 స్థానాల్లోను, కాంగ్రెస్ 11 స్థానాల్లోను గెలిచింది. ఈనెల 16వ తేదీనుంచి ప్రారంభం అయిన ఈ ఎన్నికల్లో వోటర్లు 57శాతం పాల్గొన్నారు. చోర్వాద్ మున్సిపాలిటీలో 76శాతం రికార్డు అయింది. మొత్తం 1844 మున్సిపల్ స్థానాల్లో 167 పోటీలేకుండానే గెలిచాయి. 4374 మంది అభ్యర్థులు మిగిలిన 1677 స్థానాల్లో పోటీచేసారు.

పోటీలేని స్థానాల్లోకూడా బిజెపి డామినేట్ చేసింది. 162 సీట్లలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ఒకటి, ఇతర పార్టీలకు నాలుగు స్థానాలు వెళ్లాయి. బిజెపి వల్సాద్, పార్డి, ధరమ్‌పూర్ మున్సిపాలిటీలను గెలుచుకుంది. అయితే రెబెల్స్‌నుంచి ఎక్కువ చిక్కులు ఎదుర్కొంది. నలుగురు స్వతంత్రులు ధరమ్‌పూర్‌లో గెలవడమే ఇందుకు కారణం. వల్సాద్‌లో బిజెపి 37 స్థానాల్లో 34 గెలిచింది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్కస్థానమే గెలిచింది. జునాగఢ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపి 60 స్థానాల్లో 40 గెలుచుకుంది. కాంగ్రెస్ 11 స్థానాలు, ఒకస్థానం స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. 2004నుంచి జునాగఢ్‌లో బిజెపి పట్టుతో ఉంది. 2009లో ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్ గెలిచింది.

దేవ్‌గఢ్ బారియా నగర్ పాలికా ఎన్నికల్లో హింస ప్రజ్వరిల్లింది. కాపాడి ప్రాంతంలో హాహాకారాలే వినిపించాయి. గుర్తుతెలీని వ్యక్తులు రాళ్లురువ్వారు. రెండుగ్రూపుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. అధికారులు ఎక్కడికక్కడ భారీ సంఖ్యలో సిబ్బందిని మొహరించడంతో ఎలాంటి ప్రాణహాని జరగలేదు.

# స్వేచ్ఛ ఉందని ఏదయినా మాట్లాడేస్తారా?

## యూట్యూబర్ రణ్‌వీర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వాక్ స్వాతంత్ర్యం ఉంది కదాని ఏదైనా మాట్లాడేస్తారా అని యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. సామాజిక కట్టుబాట్లను గాలికొదిలేసి నోటికొచ్చింది మాట్లాడతారా అని మండిపడింది. ఇండియాస్ గాట్ లాటెంట్ ఈవెంట్‌లో పాల్గొన్న ఒక వ్యక్తిని తల్లితండ్రుల గురించి శృంగారంపై ప్రశ్నించిన తరువాత దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లోకేసులు నమోదయ్యాయి. బెదిరింపులు కూడా ఎదుర్కొంటున్నట్లు చెపుతూ ఆతడు సుప్రీంలో పిటిషన్ వేసాడు. దీనితో మంగళవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు అరెస్టునుంచి ఆతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు వేసింది.

యూట్యూబ్‌షోలో అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు ఆతడి మెదడులో పేరుకుపోయిన మలినాన్ని బయటపెట్టాయి. ఇవి ఆతడి వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. మేం ఎందుకు రక్షించాలి. వాక్‌స్వాతంత్ర్యం పేరుతో సామాజిక నిబంధనలకు విరుద్ధంగా నోటికొచినచంది మాట్లాడటానికి ఎవరికీ అనుమతిలేదన్నారు. సామాజిక విలువలంటే ఏమిటో ఉన్న పరిమితులేంటో సమాజానికి ఉన్న విలువలు మీకేమైనా తెలుసా వాటిని గౌరవించడం నేర్చుకోండి అని మండిపడింది. మీరు వాడిన పదాలు ఎంతోమంది మహిళలు, బాలికలు, తల్లితండ్రులనే కాదు సమాజం సైతం సిగ్గుపడేలాచేస్తాయి. నువ్వు నీ అనుచరులు ఆ స్థాయి దుర్మార్గానికి దిగజారారు. ఇది అసభ్యత కాకపోతే మరేంటీ మీపై నమోదయిన ఎఫ్ఐఆర్‌లను మేం ఎందుకు కొట్టేయాలి ఎందుకు ఎఫ్ఐఆర్‌లను క్లబ్‌చేయాలి అని ప్రశ్నించారు.

పాపులారిటీకోసం ఇలాంటి పదాలు వాడి బెదిరింపులవరకూ తెచ్చుకున్నారు. రణ్‌వీర్‌పై ఎఫ్ఐఆర్ నమోదయినా ఆతడిని అరెస్టు చేయకూడదని అన్నారు. పిటిషనర్ తన పాస్‌పోర్టును ఠాణె పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. కోర్టు ఆమోదంలేకుండా ఆతడు దేశం విడిచి వెళ్లకూడదన్నారు. అల్హాబాదియా కానీ ఆతడి స్నేహితులు కానీ తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ ఏ ప్రదర్శన చేయకూడదన్నారు. ఎఫ్ఐఆర్‌లు నమోదయిన మహారాష్ట్ర, అస్సాం పోలీసులకు అల్హాబాదియా సహకరించాలని ఆదేశించింది.



# రన్‌వేపై తిరగబడిన విమానం

## 18 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురు పరిస్థితి విషమం

**టొరంటో, ఫిబ్రవరి 18:** కెనడాలో అనూహ్యరీతిన చోటుచేసుకున్న విమాన ప్రమాదం ప్రయాణీకులను భయానికి గురిచేసింది. టొరంటో పియర్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పిందనే చెప్పాలి. విమానం ల్యాండ్ అయినతర్వాత రన్‌వేపై అదుపు తప్పి బోల్తాపడింది. దీనితో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిపరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో 80 మంది ప్రయాణీకులున్నారు. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది రక్షణ చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను దగ్గరలోని దవాఖానకు తరలించారు. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం అమెరికాలోని మిన్నెపోలీస్‌నుంచి టొరంటోకు వచ్చింది. పియర్సన్ ఎయిర్‌పోర్టులో రన్‌వేపై దిగిన విమానం అదుపు తప్పి బోల్తాపడిందని అధికారులు చెప్పారు.

# కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా!

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్‌యూనస్ ఒఉగ్రవాది అంటూ ఆదేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలుచేసారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఒక బహిరంగ కార్యక్రమంలో హసీనా జూమ్‌కాల్‌ద్వారా కనిపించారు. ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తాను బంగ్లాకు తిరిగివస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞచేసారు. అవామి లీగ్ పార్టీ నాయకులు ఒపిగ్గా ఐక్యంగా ఉండాలి. నా దేశానికి తిరిగి వస్తా, పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయంచేస్తా. జులై ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పులకారణంగా చనిపోలేదు. ఇపుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు అవామి లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమెప్రశ్నించారు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దుచేసి దేశాన్ని నాశనంచేస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులపై దాడులుచేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనమన్నారు. ప్రణాళికతోనే నాతండ్రి నివాసాన్ని నాశనం చేసారని, మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా అల్లర్లు ఆగలేదని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ప్రజల భద్రత ప్రమాదంలో ఉందని,ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఆమె అన్నారు.

ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లోఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతో పాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు సలహాదారులు సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టువారంట్ జారీచేసింది. మరోవైపు యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్‌హంట్‌ను ప్రారంభించింది. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్‌చేస్తున్నట్లు బంగ్లాదేశ్ హోంమంత్రి తెలిపారు. హసీనా ప్రభుత్వంలో పనిచేసిన 41 మంది పోలీస్ అధికారులను ముందురోజే బంగ్లాప్రభుత్వం అరెస్టుచేసింది. విద్యార్థుల ఆందోళన సమయంలో వారిని అణిచివేశారంటూ 1059 మంది పోలీస్ అధికారులను సిబ్బందిని ఉద్యోగాలనుంచి తొలగించింది.

# వికీపీడియా పేరు మార్చుకుంటే రూ. 8,600 కోట్లిస్తా!

## ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ విరాళం ఆఫర్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 18:** వికీపీడియా ఆన్‌లైన్ వేదికగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు విస్తృత సమాచారాన్ని ఉచితంగా అందిస్తోంది. అయితే ఈ ఎన్‌సైక్లోపీడియాను ఓపెన్ చేయగానే విరాళాలకు సంబంధించిన సందేశం దర్శనమిస్తుంది. దీనిపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు వ్యంగ్యంగా కామెంట్లు చేశారు. తాను ఆ సంస్థకు బిలియన్ డాలర్లు ఇవ్వడానికి సిద్ధమేనని అన్నారు. కానీ దానికి ఓ షరతు పెట్టారు. తాజాగా మరోసారి మస్క్ ఆ ఆఫర్‌పై ప్రకటన చేశారు. సోషల్ మీడియా యాజమాన్యం దాని పేరును (రాయటానికి వీలులేని ఓ అసభ్యకర పేరుగా) మారిస్తే.. వారికి బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 8,600 కోట్లు) ఇస్తానని అన్నారు.

'వినియోగదారుల నుంచి నిధుల సేకరించాల్సిన అవసరం వికీమీడియా ఫౌండేషన్‌కు ఏముందని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? వికీ నిర్వహణకు అంత డబ్బు అవసరం లేదు. మరి దేనికోసం ఆ సొమ్ము అడుగుతున్నారు..?' అని మస్క్‌ప్రశ్నించారు. ప్రపంచ కుబేరుడు ఈ ఆఫర్ ప్రకటించిన విషయమై ఓ యూజర్ స్పందిస్తూ ఆ ఆఫర్ ఇంకా ఉనికిలో ఉందా? అని మస్క్‌ను ప్రశ్నించారు. దీనికి మస్క్ బదులిస్తూ 'అవును ఆ ఆఫర్ ఇంకా ఉంది. కావాలంటే ముందు పేరు మార్చాలి' అంటూ మస్క్ జవాబిచ్చారు.

# షిండే వర్గం ఎమ్మెల్యేల భద్రత కుదింపుపై రేగుతున్న అసమ్మతి

## మహాయుతిలో కమ్ముకుంటున్న నిరసన



**ముంబయి, ఫిబ్రవరి 18:** మహారాష్ట్రలో మహాయుతి రాజకీయాలు గందరగోళంగా మారాయి. సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ నేతృత్వంలోని హోం శాఖ 20 మంది అధికార ఎమ్మెల్యేల వైకేటగిరీ భద్రతను కుదించేందుకు సిద్ధం కావడంతో షిండేవర్గం కారాలు మిరియాలు నూరుతోంది. డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండేకు చెందిన శివసేన 20 మంది ఎమ్మెల్యేల వైకేటగిరీ సెక్యూరిటీని ఉపసంహరించింది. బిజెపి అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలకు కూడా భద్రతను తగ్గించనున్నారు. అయితే శిండేవర్గంతోపోలిస్తే ఆసంఖ్య చాలా తక్కువ అని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా ప్రభుత్వం ఈచర్య తీసుకుంటున్నట్లు సమాచారం. గతంలో మహావికాస్ అఘాడి కూటమినుంచి అధికారపార్టీలోచేరిన ఎమ్మెల్యేలకు ఈ వైకేటగిరీ భద్రతను కల్పించారు. తాజాగా ఈభద్రతను తొలగించేందుకు సిద్ధం అయ్యారని ఆరోపిస్తున్నారు. 3నెలల కిందటే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సిఎం అభ్యర్థి ఎంపికలో విభేదాలు నెలకొన్నప్పటికీ వాటన్నింటికీ చెక్ పెడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రుల నియామకంలోనూ అధికార కూటమిలో విభేదాలు తలెత్తాయి. రాయ్‌గఢ్, నాసిక్‌లకు ఇన్‌ఛార్జిల నియామకంపై శిండేసేన అభ్యంతరం తెలపడంతో వాటికిబ్రేక్‌పడింది. ఈ పరిణామాలవేళ శిండే నేతృత్వంలోని ఎమ్మెల్యేలకు భద్రతను కుదించాలని నిర్ణయించడం ఇపుడు విమర్శలకు తావిస్తోంది.

# కేన్సర్ చికిత్సకు ఐదారునెలల్లో టీకా

## కేంద్రమంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్



**ఛత్రపతి శంభాజీనగర్, ఫిబ్రవరి 18:** మహిళల్ని తీవ్రంగా ప్రభావితంచేస్తున్న క్యాన్సర్లను ఎదుర్కొనేందుకు ఐదారునెలల్లో టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్ర వైద్యఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్‌జాదవ్ వెల్లడించారు. ఈ టీకా వేసుకునేందుకు తొమ్మిదినుంచి 16 ఏళ్లలోపు వయసు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని స్పష్టంచేసారు. ఈ టీకాపై పరిశోధనలు దాదాపు పూర్తికావచ్చాయని ట్రయల్స్ కొనసాగుతున్నాయన్నారు. మంగళవారం ఆయన ఛత్రపతి శంభాజీనగర్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలో కేన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది, ఈ సమస్య పరిష్కరించేందుకు కేంద్రం చర్యలుచేపట్టిందన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తారని, ఈవ్యాధిని ముందుగా గుర్తించేందుకు డేకేర్ కేన్సర్ కేంద్రాలు కూడా ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. ఈ టీకా రొమ్ము నోటి గర్భాశయ కేన్సర్లను నియంత్రిస్తుందని మంత్రి జాదవ్ తెలిపారు. ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాలున్నాయని ప్రజలు ఈసౌకర్యాలను పొందవచ్చున్నారు.



ప్రయాగరాజ్ మహాకుంభమేళాలో గంగానదిలో స్నానాలు చేస్తున్న రఘురామ,బిటెక్ రవి తదితరులు

# పులివెందులకు బై ఎలక్షన్లు వస్తే ఇన్‌చార్జీగా వెళ్తా: రఘురామ

**విజయవాడ.ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందులకు ఉప ఎన్నిక వస్తే బాగుంటుందని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ మేరకు ఒక వీడియో ట్రెండవుతుందది.ఆ ఎన్నికలకు తానే ఇన్‌చార్జీగా వెళ్తానని రఘురామ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ మహాకుంభమేళా లో శాసనమండలి మాజీ సభ్యుడు, పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సంప్రదాయ బద్ధంగా స్నానాన్ని ఆచరించారు. అనంతరం, గంగాదేవికి పూజలు చేసి, హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పులివెందులకు బై ఎలక్షన్ రావాలని బీటెక్ రవితో అన్నారు.

అందుకు స్పందించిన బీటెక్ రవి బై ఎలక్షన్ వస్తే ఇన్‌ఛార్జ్‌గా మీరే ఉంటారని రఘురామ కృష్ణరాజుతో అన్నారు. నేనే వస్తా అని రఘు రామకృష్ణరాజు బీటెక్ రవితో చెప్పాడు. ఇప్పుడు ఈ చర్చ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



శ్రీకాళహస్తిలో పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్, కమిషనర్ రామచంద్రమోహన్ తదితరులు

# శివరాత్రి ఏర్పాట్లు భేష్: వినయ్‌చంద్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు ఈ నెల 21నుంచి మార్చి 6వ రకు నిర్వహించనున్నారు.ఈ ఏడాది శివరాత్రి బ్ర హ్మోత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించుటకు శాసనసభ్యుడు బొజ్జల వెం కట సుధీర్‌రెడ్డి పరుగులు తీస్తున్నారు. గత 20 రోజులుగా మంత్రులు ఉన్నతాధికారులు సమీ క్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్ దేవా దాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దేవా దాయశాఖ ఆర్‌జెసి ఆజాద్ ఆలయ ఇఓ డి. బాపిరెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి, విద్యా సాగ ర్‌రెడ్డి,ఎఇఇ కిషోర్‌లు వెంటరాగా అడు గడుగునా క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆలయం లోని క్యూలైన్లను పరిశీలించారు.దక్షిణ గోపురం నుంచి ప్రవేశించే వివిఐపిల క్యూలైన్లను పరిశీ లించారు.అలాగే నాల్గవ గేటు,మూడవ గేటు అటు ఇటు ఏర్పాటు చేస్తున్న పార్కింగ్‌కు బిటి రోడ్లును అలాగే రామమందిరం నుంచి నాల్గవ గేటు వరకు వెడల్పు చేసిన సిమెంటు రోడ్లును ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

**షెడ్డులు అద్భుతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చేపట్టిన ఏర్పాట్లును పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినయ్‌చంద్,దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సాంస్కృతిక కార్యక్రమాల షెడ్డును అలాగే భవిష్యత్తులు ఏర్పాటు చేయనున్న వివిధ కౌంటర్లకు సంబంధించిన షెడ్డులను చూసి ఇఓ బాపిరెడ్డి చొరవను, అలాగే ఇంజనీరింగ్‌శాఖ ప్లానింగ్‌ను అభినందించారు.అలాగే రాజగోపురంలో చేపట్టిన సుందరీకరణను పరిశీలించారు.2017లో రాజ గోపురం నిర్మాణం పూర్తి అయితే సుందరీకరణ ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాజగోపురం చుట్టు అందాల హరి విల్లుగా పచ్చిక బయళ్ళు, రక రకాల పూల చెట్లు భక్తులను ఆకర్షించే విదంగా తీర్చిదిద్దిన వైనాన్ని చూసిన అధికారులు ఇంజనీరింగ్ సేవలను అభినందించారు. తరువాత వాహనాల మండపం ఎదురుగా నిలబెట్టిన స్వామి వారి రథాన్ని తేరు వీధిని పరిశీలించారు అక్కడ నుంచి బిక్షాల గాలి గోపురం నుంచి ప్రవేశించి రంగుల గోపురం వద్ద నుంచి ఉన్న క్యూలైన్లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రాజగోపురం పక్కనే ఓ ప్రైవేటు వ్యక్తి బోర్డును చూసి మధ్యలో ఆయనకు ఎలా స్థలం వచ్చిందని ప్రశ్నించారు. అలాగే సన్నిధి వీదిలోని ఓ లాడ్జికి సంబంధించి ఇఓ బాపిరెడ్డిని వివరాలు అడిగారు. శివరాత్రి సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఇఓకు సూచించారు.నాలుగు గోపురాలను పరిశీలించిన ఉన్నతాధికారులకు గతంలో ప్రవేశం బిక్షాల గాలిగోపురం నుంచే ఉండేవని వివరించారు. కాలక్రమేణ మారిందని వివరించారు.

శ్రీకాళహస్తి అప్రదక్షిణ దివ్యక్షేత్రం కాబట్టి బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించాలని స్థానిక ఆచారం చెబుతుందని ఉన్నతాధికారులకు వివరించారు.


# అక్రమ మైనింగ్‌తో కోట్లాది రూపాయలు లూటీ

## ఇప్పటికీ తేల్చని మైనింగ్, రెవెన్యూ అధికారులు

## తెరపైకి వచ్చిన వాస్తవ పట్టాదారులు

## దోపిడి చేసిన కోట్లాది రూపాయలు రివకరీ చేయడం ఎలా!

**చిత్తూరు, శ్రీరంగరాజపురం, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:** శ్రీరంగరాజపురం పద్మాపురం గ్రామ లెక్క దాఖలులో జరుగుతున్న మైనింగ్ పనులు అక్ర మం అని మంగళవారం మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్ధారించారు. అయితే ఇప్పటికే ఈ మైనింగ్ నుండి సుమారు 8 కోట్ల రూపాయల వరకు క్వారీ రాళ్ళను అక్రమార్కులు దర్జాగా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలిసి దోపిడి చేసుకెళ్ళిపోయారు. పద్మాపురం గ్రామ లెక్కదాఖలులో మైనింగ్ అక్రమంగా జరుగుతుందని 'ప్రభాతవార్త' గత ఆరు నెలలుగా ప్రచురిస్తూ వస్తోంది. అయితే ఈ వ్యవహారంపై ఇటు మైనింగ్ అధికారులు, అటు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో వాస్తవ భూమి హక్కుదారులైన వ్యక్తులు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు సర్వే నిర్వహించడానికి మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం రంగంలోకి దిగారు. ఈ మేరకు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప, తహసిల్దారు లోకనాథపిళ్ళై, ఎస్ఐ సుమన్‌లతో పాటు మైనింగ్ సర్వేయర్లు మంగళవారం క్షేత్ర స్థాయికి చేరుకుని సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పిల్లిగుండ్లపల్లి గ్రామంకు చెందిన గుణశేఖర్‌నాయుడు భార్య మోహనమ్మకి పట్టా వుండటంతో కొలిచి ఆమె భూమిని చూపారు. మోహనమ్మ పట్టా భూమిలో



అక్రమ మైనింగ్‌ను పరిశీలించి సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు


కొద్ది భాగం మైనింగ్ ఇప్పటికే చేసి పూర్తి చేసినట్లు తెలింది. మరోవైపు భానుప్రతాప్ ఈ క్వారీకి సంబంధించి గత ఏడాది నవంబర్ 26వ తేదీ లీజు తెచ్చుకున్నాడు. అయితే ఇప్పటికీ వర్క్ అర్డర్ తీసుకోలేదు. భానుప్రతాప్‌కు ఇచ్చిన లీజులో ఈ భూమి వుండటంతో ఇకపై ఇతను క్వారీ చేసే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటి వరకు అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా గత ఏడాది జూన్ నెల నుండి ఈ క్వారీలో మైనింగ్ చేసి కోట్లాది రూపాయల విలువైన గ్రానైట్ రాళ్ళను అనధికారికంగా తీసుకెళ్ళిపో యారు.

ఈ క్రమంలో అనధికారికంగా గ్రానైట్ రాళ్ళను తీసుకెళ్ళి కోట్లాది రూపాయలు అర్జించిన వారిపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయంపై ప్రస్తుతం శ్రీరంగరాజపురం మండలంలో చర్చ జరుగుతుంది.

# భక్తులకు సుదర్శనమే లక్ష్యంగా ఏర్పాట్లు

**ప్రభాతవార్త -శ్రీకాళహస్తి**

'శివభక్తులకు శివరాత్రి పర్వదినాన సుదర్శనం-సత్వర దర్శనం లక్ష్యంగా ఏర్పాట్లు' చేపట్టామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇలా తెలిపారు.



ఇఓ డి.బాపిరాజు

**ప్ర.వా: ఈ యేడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల బడ్జెట్ ఎంత?**

ఇఓ: బడ్జెట్ ఎంత అయినా భక్తులు మెచ్చేరీతిలో ఉత్సవాలు నిర్వహణకే ప్రాధాన్యత ఇచ్చాము

**ప్ర.వా: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మీరు తొలిసారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మీ స్పందన ఏమిటి?**

ఇఓ: ఇది తనకు శ్రీజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు వాయులింగేశ్వరుడు ఇచ్చిన మహాదవకాశం. దక్షిణకైలాసంలో తొలిసారి ఉత్సవాల్ని నిర్వహిం చటం తనకు భోళాశంకరుడు అదించారు.ఇంత కన్నా నాకు సంతృప్తి ఏముంటుంది? ఇది నా పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాను.నేను బాధ్యతలు చేపట్టి 2 నెలలు మాత్రమే.నేను ఏదో చేస్తాను అనే కన్నా నేను ఏమి చేసానో మీరు గుర్తించి ప్రజలకు తెలియజేయాలి.

**ప్ర.వా: ఈ యేడాది ఉత్సవాల్లో ప్రత్యేకతలేమిటి?**

ఇఓ: ఒకటేమిటి? ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్ని కొత్త దనాలే, స్థానిక శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి చొరవతో ఆలయంలో అద్భుతమైన అలంకరణలు, బంగారు సొబగులు ఇక ఉత్సవాలకు పది రోజుల పాటు స్వామి అమ్మవార్ల వాహనాలు బంగారుమయం. స్వామిఅమ్మవార్లకు ఏడువారాల నగల అలంకారాలతో కనువిందు.

**ప్ర.వా: దర్శనాలకు తీసుకున్న నిర్ణయాలేమిటి?**

ఇఓ: ఏ నిర్ణయం తాను స్వతహాగా తీసుకోలేదు. అన్ని రాష్ట్ర మంత్రులు స్థానిక నాయకులు, ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి నిర్ణయాలు తీసుకున్నాము.

**ప్ర.వా: దర్శనాలకు సంబందించి నిర్ణయాలేమిటి?**

ఇఓ: దర్శనాలకు సంబంధించి సిబ్బంది గతాను భవాల్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మంత్రులు సూచనల మేరకు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం, సత్వర దర్శనం కోసం మహాశివరాత్రి పర్వదినాన 'మహాలఘుదర్శనం' ఏర్పాటు చేశాము. దీనిపై కొన్ని సూచనలు వచ్చాయి. అయితే తప్పక స్వామి విగ్రహం కనబడుతుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది సామా న్య భక్తు లకు,ఉచిత దర్శనం కోరుకునే వారికి ప్రాధాన్యత ఇచ్చాం. రెండు క్యూలైన్లను ఏర్పాటు చేసాం.

**ప్ర.వా: లింగోధ్భవ దర్శనానికి ప్రతి ఏడాది గందరగోళం కదా?**

ఇఓ: అందుకే ఈ ఏడాది ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. మూడు క్యూలైన్లలో కూడా భక్తుల్ని అనుమ తిస్తాం. కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ప్ర.వా: భద్రత విషయంలో తీసుకున్న చర్యలేమిటి?**

ఇఓ: ఈ ఏడాది ప్రతి భక్తుడు ఓ నిఘా నేత్రంగా ఉంటారు. ప్రత్యేక భద్రత ఎందుకు? అయితే భద్రతకు సంబంధించి సాక్షాత్తు రాష్ట్ర హోం శాఖ మంత్రే పోలీసు ఉన్నతాధికారులు స్థానిక అధికా రులకు ప్రత్యేక సూచనలిచ్చారు.

**ప్ర.వా: ఎంత మంది భక్తులు వస్తారనుకుంటున్నారు? సదుపాయాలేమిటి?**

ఇఓ: గత ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉంటారని అంచనా. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెండున్నర లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నావం.

**ప్ర.వా: భక్తులకు బస,వసతుల మాటేమిటి?**

ఇఓ: భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస సదుపాయాలు కల్పిస్తున్నాము. లోబావిలో టిటిడి నిర్మించిన డార్మెంటరీల్లో రాజగోపురం పక్కన రెండు పెద్ద షెడ్లులలో బస కల్పిస్తున్నాము. అక్కడ బస చేసే వారికి ఉచిత బస్సులు, అల్పాహారం అందిస్తాం.

**ప్ర.వా: అలంకారాల మాటేమిటి?**

ఇఓ: ఈ ఏడాది అలంకారాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో కన్నా భిన్నంగా విద్యుత్ దీపాలంకారాలు ఏర్పాటు చేశాం.ఈ ఏడాది శాశ్వత విద్యుత్ దీకరణను చేపట్టాం. ఈ ఏడాది భరద్వాజ తీర్థం, సన్నిధివీధి, నాలుగుమాడావీధుల్లో కూడా విద్యుత్ దీపాలంకరణ చేపట్టాం.

**ప్ర.వా: ఉత్సవాల్లో ప్రత్యేకత ఏమిటి?**

ఇఓ: సమయపాలన. ప్రతి ఒక్కరురాత్రి ఉత్సవం తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం

**ప్ర.వా: క్యూలైన్లలో ఏర్పాట్లు ఏమిటి?**

ఇఓ: ఒక నెల రోజుల నుంచి తమ ఇంజనీరింగ్ సిబ్బంది స్థానికనాయకులు కమిషనర్ సూచనల మేరకు ఏర్పాట్లు చేపట్టామన్నారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే విజయం సాధిస్తాం.

**ప్ర.వా: తీసుకున్న నిర్ణయాల్లో సహచరుల స్పందన ఏమిటి?**

ఇ.ఓ: తన సిబ్బందితోనూ స్థానిక ప్రజాప్రతినిధితో తరచూ చర్చలు జరుపుతూ ఏర్పాట్లు చేపట్టా ము.ఎప్పటి కప్పుడు ఆలయంలోని సమాచారాన్ని తెలుసుకొనుటకు వాకి టాకిలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే భక్తులకు ఎలాం టి ఇబ్బంది కల్గకుండా ఆలయంలో అడుగడుగునా సిసి కెమెరాల్ని ఏర్పాటు చేశాం. వచ్చిన భక్తులు మళ్లీ మళ్లీ వచ్చే విధంగా ఏర్పాట్లు చేశాం.

**ప్ర.వా: క్యూలైన్ల ఏర్పాటు ఎలా ఉంటుంది?**

ఇ.ఓ: ఆలయానికి వచ్చే స్థానిక,స్థానికేతర భక్తులకు సుదర్శనం కల్గించేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. రాబోవు రోజుల్లో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేప థ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే క్యూలైన్లు ఎంత గానో ఉపయోగపడతాయి. వృద్ధులు వికలాం గులు, బిడ్డల తల్లులకు మాత్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

**ప్ర.వా: ప్రసాదాల మాటేమిటి?:-**

ఇఓ: దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలతో పాటు దేవస్థానం విక్రయించే ప్రసాదాలు విరివిగా లభించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. రెండున్నరలక్షల మంది భక్తులకు సరిపడా లడ్డూ,వడ,పులిహోర ప్రసాదాల తయారికి నిర్ణయించామన్నారు. క్యూలైన్లలో పసిబిడ్డలకు పాలను సరఫరా చేస్తామన్నారు. అలాగే ఎక్కడా భక్తులు మంచినీటికి ఇబ్బంది పడకుండా మంచినీళ్ళ బాటిల్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రసాదాల విక్రయాలకు అదనంగా నాలుగు గోపురాల వద్ద నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసాము. మొక్కులు మొక్కుకున్న వారికి దక్షిణ గోపురం వద్ద గల స్తుపథ మండపం ఎంతో ఉపయోగపడుతోంది.

**ప్ర.వా: పార్కింగ్ మాటేమిటి?**

ఇఓ: పార్కింగ్‌కు ఇబ్బంది లేదు. సన్నిధివీధిలో రోడ్లన్ని వెడల్పు చేసాము. సన్నిధివీధిలోనే మూడు చోటన్ల పార్కింగ్ ఏర్పాటు చేసాము. ఉన్నతంలో వచ్చే వాహనాలను పార్కింగ్‌కు జలవినాయకుని సమీపంలోని పార్కింగ్ కేంద్రాల వద్ద, జ్ఞాన ప్రసూనాంబ అతిధి గృహం పక్కన,టూరిస్టుబస్టాండు వద్ద లోబావిలో అవకాశం కల్పించాం.

**ప్ర.వా: భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారా?**

ఇఓ: వచ్చే నిరుపేద భక్తులకు అన్నదానంలో అవ కాశం కల్పించుటకు 13రోజుల పాటు రెండువేల మందికిపైగా భోజన సదుపాయం కల్పిస్తున్నాం. ఇక శివరాత్రి జనజాగరణ రోజు పది వేల మందికి భోజన వసతి కల్పించనున్నాము.

**ప్ర.వా: పారిశుద్ధ్యంకు ఏం చర్యలు తీసుకున్నారు?**

ఇఓ: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చర్యలు తీసు కున్నాము. ఇప్పటికే పట్టణంలో నాలుగుమాడా వీధుల పరిశుభ్రతకు స్వీపర్లును నియమిం చుకున్నామని అంతేకాక శివరాత్రికి మరి కొందరిని ప్రత్యేకంగా నియమించాం. అలాగే మున్సిపల్ అధికారులతో సమన్వయంతో పనులు చేపడు తున్నాము. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తు లకు ప్రత్యేక స్నానఘట్టాలు,మరుగుదొడ్లు ఏర్పా టు చేసాము. ఇక భక్తులు వచ్చి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలి.

# నదుల అనుసంధానంతో సంపదసృష్టి

## సమర్ధ నీటి వినియోగంతో రాష్ట్రం సస్యశ్యామలం: అఖిల భారత ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం, నీటి వనరుల సమర్థ సద్వినియోగంతో రాష్ట్రంలో సిరిసంపదలు సృష్టిం చవచ్చనే ప్రగాఢ విశ్వాసంతో ముందుకు వెళు తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. రాజస్థాన్లోని ఉదయపూర్‌లో అఖిల భారత స్థాయి లో జరుగుతున్న 2వ రాష్ట్రాల ఇరిగేషన్ మం త్రుల మొదటి రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రఖ్యాత ఇంజనీర్ కేఎల్ రావు ఏనాడో చెప్పిన నదుల అనుసంధాన ప్రక్రియకు ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుల సమర్థ నాయకత్వంలో మా రాష్ట్రంలో శ్రీకారం చుట్టామన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు కోట్ల ఎకరాలు భూవిస్తీర్ణం ఉండగా అందులో రెండు కోట్ల ఎక రాలు వ్యవసాయ యోగ్యంగా ఉందని చెప్పారు. రెండు కోట్ల ఎకరాల విస్తీర్ణంలో కోటి ఎకరాలకు ఇంకా నీటి వసతి కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించి రాష్ట్రాన్ని కరవురహిత ప్రాంతంగా చేయాలనే గమ్యంగా పెట్టుకున్నట్లు. రామానాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ జల చిత్రాన్ని ఆయన వీడియో రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు.అందులో ఆంధ్రప్రదేశ్‌లోని నీటి వనరులు, చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులు, జరుగుతున్న పనులు స్పష్టంగా వివరించారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా జల సంరక్షణ





రాష్ట్రాల జలవనరులశాఖా మంత్రుల సమావేశంలో మంత్రి డాక్టర్ నిమ్మలకు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

అంశాలపై రాష్ట్రంలో చేపట్టబోయే పనులను కూడా ఈసందర్భంగా ప్రస్తావించారు. దేశంలోనే మొదటి సారిగా 2017లో ఎపి వారీమ్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టి, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వాటర్ మేనేజ్మెంట్ చేసి సమర్థ నీటి వినియోగాన్ని చంద్రబాబు తీసుకొచ్చారని తెలిపారు. ఈ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా గతంలో కంటే ఈ ఏడాది రిజర్వాయర్లలో అదనంగా 53శాతం, నీటి నిల్వ చేయగలిగామని వివరించారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా అమలులోకి తీసుకొచ్చిన వాటర్ పాలసీ ద్వారా భూగర్భ జలాలు పెంపొందించడం, డ్రిప్, పైప్డ్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు.గోదావరి నదిపై నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టు అత్యంత విశిష్టమైనదిగా మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ సామర్ధంతో అనగా 50 లక్షల క్యూసెక్కుల వరద డిశ్చార్జి సామర్థంతో 1128 మీటర్ల పొడవైన స్పిల్ వే నిర్మించినట్టు మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మా ణం పూర్తైతే కృష్ణ, గోదావరి డెల్టాల స్థిరీకరణ జరుగుతుందని, సుస్థిర వ్యవసాయం సాధ్య పడుతుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా రాష్ట్ర దశ,దిశ మారగలదన్నారు. రాష్ట్రంలోని సాగు, తాగు, పారిశ్రామిక అవసారాల కోసం మరో 85 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నా యన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిం చడంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉండడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశమే కారణ మని చెప్పారు. భూగర్భ జలాల్ని కొలిచేందుకు 1810 జియో మీటర్లు ఏర్పాటు చేశామని, దేశంలోనే తొలిసారిగా బోర్ వెల్స్‌కు కూడా జియో ట్యాగ్ చేసి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జల సంరక్షణకు సంబందించి, నీటి పొదుపు, వృధాను అరికట్టడం వంటి చర్య లకు సంబందించి తీసుకుంటున్న చర్యలను గణాంకాలతో సహా వివరించారు. ఏపీలో ఉన్న ఐదు ప్రధాన నదులు, 35 మైనర్ నదులు నుంచి జలాలని గరిష్టంగా వినియోగించి రాయలసీమ లాంటి కరవ ప్రాంతాలకు నీటిని తరలించేలా కార్యాచరణ చేపడుతున్నట్టు వెల్లడించారు. రాష్ట్రం లోని జలవనరులు అభివృద్ధికి నీటి సంరక్షణకు, పొదుపు చర్యలకు ప్రాజెక్టుల నిర్మాణం త్వరి తగతిన సాగేందుకు ప్రధాని మోధీ, కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ అందిస్తున్న సహాకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చొరవకు, ఇస్తున్న ప్రోత్సాహకానికి రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు, రాష్ట్రానికి సంబంధించన మరి కొన్ని ప్రతిపాదిత నీటిపారుదల ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో ఆర్ధిక సహాకారంతో పాటు, అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని వేదికపైనున్న కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను, ఉన్నతాధి కారులను కోరారు.

# కిడ్నాప్‌కేసులో వంశీ బెయిల్ పిటిషన్ నేటికివాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** వంశీని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై వంశీ తరఫు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వంశీకి ఎస్సీ, ఎస్టీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇంకా రాబట్టాల్సి ఉందని, 10 రోజుల కస్టడీకి కావాలని కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ మూడు పిటిషన్లపై తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక కిడ్నాప్ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తనకు ఆరోగ్య కారణాలరీత్యా బ్యారక్‌లో బెడ్ ఏర్పాటు చేయాలని, ఇంటినుంచి ఆహారం తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ కోర్టు విచారణ జరిపింది. ఈ రెండు పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది.

# అదృశ్యమైన యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ శవమై తేలాడు

## హంద్రీనీవా కాలువలో కనిపించిన మృతదేహం, ఒంటిపై గాయాలను బట్టి హత్యగా నిర్ధారించిన పోలీసులు, ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని విచారణ, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలింపు

**గుంతకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అనుమానాస్పదంగా అదృశ్యమైన యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ భోగాల తిరుమలరెడ్డి (45) మంగళవారం మధ్యాహ్నం హంద్రీనీవా కాలువలో శవమై తేలాడు. సోమవారం జరిగిన ఘటనా స్థలానికి కిలోమీటర్ దూరంలో మృతదేహం కనిపించింది. గుర్తించిన పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని ఒంటిపై వున్న గాయాలను బట్టి హత్యగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య కామే శ్వరి ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు చెమటోడ్చుతున్న నాయకులు

## పోటీ ఇద్దరి మధ్యే.. కూటమి నేతలను భయపెడుతున్న గత అనుభవాలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల్లో పట్టు సాధించి అఖండ విజయం సాధించి ప్రజలలో ప్రభుత్వం పై సానుకూల దృక్పథం ఉందని చాటాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి నాయకులు ముఖ్యంగా టీడీపీ నాయకుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి తీవ్రంగా కష్టపడు తున్నారు. అధికార పార్టీ కదా హడావుడి ఉం టుంది అని కొందరు సామాన్య వ్యక్తులు అను కుంటున్నా హడావిడి వెనుక భయం తొంగి చూస్తున్న సంగతి ఎలక్షన్ గురించి తెలిసిన వారికి తేటతెల్లం అవుతుంది.గత ఎలక్షన్ లో కూడా ఒక కార్పొరేట్ సంస్థకు చెందిన అధినేత తన అను చరుల ద్వారా అధిక సంఖ్యలో కొత్త ఓటర్లను చేర్పించి వారిలో ఆశలు రేకెత్తించిన ఆయన విజ్ఞులైన ఓటర్ మహాశయా నిజాయితీగా సరైన అభ్యర్థిని ఎన్నుకోండి అని ప్రకటించి ఊరుకు





న్నారు.అయితే ఓటర్లలో అధిక శాతం ఉన్న నిరుద్యోగ యువత సదరు అభ్యర్థి నుండి ఏదో ఆశించి చివరకు ఏమీ లభించని కారణంగా కేవలం ఆయన పై కోపంతో అత్యధిక శాతం ఓటింగ్ జరిపి ఆయనను ఓడించారు.ఈ దఫా కూడా అధికార పార్టీ తరఫున పోటీ చేస్తూ అదే పొరపాటు చేసి అత్యధిక ఓటర్లను నమోదు చేయించి టెన్షన్ పడుతున్నట్లు కనపడుతుంది.పైకి మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ గెలుపు తమదే అని కూటమి నేతలు బీరాలు పలుకుతున్నా. లోలోన ఆందోళన చెందుతూ అన్ని రకాల ప్రయ త్నాలు సాగిస్తున్నారు.

అయితే ముందు ఎన్నికల్లో అనుభవాల దృష్ట్యా అధికార పార్టీ అభ్యర్థి ఎంత ప్రయత్నించిన వారు ప్రత్యర్థులు ఎంతమంది ఉన్న బలమైన అభ్యర్థి మాత్రం పి డి ఎఫ్ బల పరిచిన యూ.టి.ఎఫ్ అభ్యర్థి డి. వి .రాఘవులు అనే విషయం మరువరాదు. వారికి నిర్దిష్టమైన ఓట్ బ్యాంకు కలిగివుండటం ఎవరికి నెరవని ప్రలోభాలకు తలొగ్గని సైన్యం వారి సొంతం. దానికి తోడు ప్రభుత్వం వల్ల మొట్టమొదటి తీవ్రంగా నష్టపోయిన అత్యధిక ఓటర్లు వాలంటీర్లు రూపంలో పొంచి ఉన్న ప్రమాదం. వీరు విజ్ఞతతో తమ వ్యతిరేక ఓటు చీలిపోకుండా తమ కసిని కోపాన్ని ప్రదర్శించేందుకు మరో బలమైన అభ్యర్థికి సహకరించి ప్రభుత్వానికి తమ సత్తా చాటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం కోసం ఎదురుచూడటం. అసంతృప్తి తో లోలోపల రగిలి పోతున్న సచివాలయ సిబ్బంది మరో వైపు.నిరుద్యోగ భృతి.. డిఎస్సీ ప్రకటించక పోవడం..ఇక పోతే రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ 42 శాతం పైగా ఓట్ బ్యాంక్ తో బలంగా ఉన్న వై.సి.పి ఎలాగూ కూటమి అభ్యర్థి ఓటమికి శాయశక్తులా ప్రయత్నించి .. కూటమి ఓటమికి తమ మద్దతు యిచ్చి సహకరి స్తుంది. కర్ణుడు చావుకు శతకోటి కారణాలు అన్న చందాన ఇన్ని రకాల కారణాలతో కూటమి అభ్యర్థి విజయం నల్లేరు పై నడక కాబోదు.ఏది ఏమైనా పోటీ మాత్రం నువ్వా.. నేనా.. అనే విధంగా కూ టమి అభ్యర్థి రాజశేఖరం మరియు డి.వి. రాఘ వులు మధ్యే ఉంటుంది అనడంలో సందే హం లేదు. కూటమి నేతలు నిరుద్యోగ యువత సమస్యలపై దృష్టి సారించి తమ నేతతో వారికి భరోసా కల్పించి రాజశేఖరం విజయానికి బాటలు వేస్తారో..చాప కింద నీరులా యుటిఎఫ్ నేతల అభ్యర్థి రాఘవుల విజయానికి కృషి చేస్తున్న వారి పన్నాగం ఫలిస్తుందో వేచి చూడాల్సిందే.

# ధర్మవరంలో నివురు కప్పిన నిప్పులా విభేదాలు

## టిడిపి, బిజెపి క్యాడర్ మధ్య అగాధం

మంత్రి మంచోడేగాని ఓ పిఎ చెప్పిందే వేదం

ముదిగుబ్బ మండలంలో బిజెపి, టిడిపి మధ్య పెరిగిన గొడవలు

ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్ల నియామకాలు ఎక్కడికక్కడే




**అనంతపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తరపున టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వంలో ఏకైక మంత్రిగా ఉన్న సత్య కుమార్ యాదవ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి, బిజెపి వర్గీల మధ్య నిరుగప్పిన నిప్పులా పరిస్థితులున్నాయి. ముఖ్య నేతలు వేదికలపై నవ్వుతూ మాట్లాడుకుంటున్నప్పటికీ అంతర్గతంగా నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరి ప్రయత్నాలు వాళ్ళు చేస్తున్నారని అభిప్రాయం ఉంది. కొందరు స్థానిక బిజెపి నాయకుల చర్యల వల్ల తమ పనులు జరగడం లేదని తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉన్నారు.. మంత్రి సత్య కుమార్ యాదవ్ బాగా రిసీవ్ చేసుకుంటాడని, సామాన్యులను కూడా చక్కగా మాట్లాడిస్తాడని అభిప్రాయం ఉంది.. అయితే కీలక మంత్రిగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పర్యటించేందుకు , రాజధాని లో ఉండేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని,, స్థానికంగా తక్కువ సమయం కేటాయిస్తున్నందున స్థానికులు తమ బాధలు చెప్పుకునేందుకు సరిగా అవకాశం ఉండడం లేదని అభిప్రాయం ఉంది. మంత్రి స్థానికంగా ఎక్కువగా లేకపోవడం వల్ల ఆయా మండలాల్లో కొందరు నాయకులు పైన, ధర్మవరంలో కొందరు పర్సనల్ అసిస్టెంట్ ల పైన ఆధారపడుతున్నారని, ఈ పరిస్థితుల్లో ధర్మవరంలో ఉంటున్న ఒక పిఏ తనదైన చక్రం తిప్పుతున్నాడని , ఆ పిఏ చెబితేనే అధికారులు పనులు చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన తమ పనులు జరగడంలేదని తెలుగు తమ్ముళ్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలియ వచ్చింది.. ధర్మవరంలో బిజెపిని బలోపేతం చేసేందుకు వైసిపి క్యాడర్ను కూడా లాక్కునేందుకు ఆ పిఎ ప్రయత్నం చేస్తున్నాడని అది టిడిపి వారికి నచ్చడం లేదని వాదించే మంత్రి వర్గీయులు కూడా ఉన్నారు.. ధర్మవరం పట్టణంలో మాత్రం ఒక మంత్రి పిఏ తీరు పై స్థానిక టిడిపి నేతలు గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం మున్సిపాలిటీ, ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు ఉన్నాయి. మిగతా మండలాల్లో టిడిపి, బిజెపి వర్గీల మధ్య అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి.. అయితే ముదిగుబ్బ మండలంలో పట్టు కోసం టిడిపి, బిజెపి వర్గీయులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించిపోయాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుంది ఇప్పటివరకు ఆ మండలంలో ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు నియామకం అస్తవస్యంగా ఉంది.. ఉపాధి హామీ పథకం కింద పనులు జరగడం లేదు అన్న విమర్శలు ఉన్నాయి. ముదిగుబ్బ మండలంలో 32 ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులు ఉన్నాయి.. అందులో 9 బిజెపి వర్గీయులకు ఇవ్వాలని అడుగుతున్నట్లు తెలిసింది.. దీనికి టిడిపి మద్దతు దారులు ఒప్పుకోవడం లేదు.. మండలంలో 54 చౌక ధాన్యపు డిపోలు ఉన్నాయి.. వీటి కోసం కూడా గొడవలు ఉన్నాయి.. చౌక ధాన్యపు డిపో నడపడం కూడా ఇక్కడ కష్టంగా ఉంది.. టిడిపి, బిజెపి వర్గీల మధ్య ఉన్న ఆధిపత్య పోరు తో మండల అధికారులు ఇక్కట్ల గురవుతున్నారు.. ఎన్నికలకు ముందు వైసీపీలో ఉన్న ముదిగుబ్బ మండల అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ బిజెపి అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ ఖరారు అయిన తర్వాత బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. సహజంగానే మండల అధ్యక్షుడిగా ఉన్న తన పరిచయాలు, మంత్రి అండదండలతో తనవారికి ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు ఇప్పించాలని ఆదినారాయణ యాదవ్ తదితరులు పట్టుబడుతున్నం తో ఆ మండలంలో తెలుగు తమ్ముళ్లు జీర్ణించుకోలేకపో తున్నారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న రెండు వర్గాల్లో ఒక వర్గం వారిని , వైసీపీలో అసంతృప్తి వర్గీయులను తన వైపు తిప్పుకునేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ మద్దతుదారులు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆరోపణ లేకపోలేదు.. ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా పరిటాల శ్రీరామ్ ఉన్నారు. పలు సందర్భాల్లో తమ ఇబ్బందులను పరిటాల శ్రీరామ్ దృష్టి తీసుకెళ్లినా స్పందించడం లేదని, కూటమి నాయకులు మధ్య గొడవలు వస్తే పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయితాడని అభిప్రాయంతో శ్రీరామ్ ఉన్నట్లు తెలియ వచ్చింది. ఏదేమైనా ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతు దారుల మధ్య అసంతృత్తులు నిప్పులా ఉన్నాయి..



మంగళవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రికను అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ దేవస్థానం అర్చకులు

## వేములవాడ మహాశివరాత్రి ఉత్సవాలకు రండి

### ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని సిఎం రేవంత్‌రెడ్డిని వేములవాడ దేవస్థానం అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు వారు మంగళవారం జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆయనకు మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికను అందచేశారు. సీఎంను కలిసిన వారిలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ అధికారులు ఉన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజేరాజేశ్వరిస్వామి వారికి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు ఈ నెల 25 నుంచి 27 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను అధికారులు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతకు బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతకు బిజెపి బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ శాసనసభ పక్ష కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ కులం గురించి బరితెగించి మాట్లాడుతున్నారని విమర్శించారు. దమ్ము, ధైర్యం ఉంటే కేంద్ర మంత్రులు గా కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకురావాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ని తిట్టడమే కేంద్ర మంత్రుల పనిగా మారిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నాడని మా ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధంగా కావాల్సి న సీట్లు ఉన్నాయని కూలదని ధీమా వ్యక్తంచేశారు.ఐదేళ్ల పాటు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నారని జోస్యంచెప్పారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ చరిత్రను వక్రీకరించేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఫిరోజ్ జహింగీర్ ఘాండీ(గాంధీ) 1912 సెప్టెంబరు12 అప్పటి బాంబే ప్రెసిడెన్సీలో జొరాష్ట్రియన్ మతానికి (రతన్ టాటా కుటుంబం పాటించే మతం) చెందిన పార్సీ కుటుంబంలో జన్మించాడని తెలిపారు. తండ్రి 'ఫరీదుయన్ జహింగీర్ ఘాండీ' తల్లి 'రతిమయి కమిషరట్ ఘాండీ' జొరాష్ట్రియన్ మతస్తులు పూర్వపు పర్షియా (ఇరాన్) నుంచి భారత దేశానికి వలస వచ్చారు.భారతదేశంలో జైన, బౌద్ధ క్రైస్తవ పేర్లు హిందువుల పేర్లకు ఎలా దగ్గరగా ఉంటాయో అలాగే పార్సీ ల పేర్లు కూడా ముస్లిం పేర్లకు దగ్గరగా ఉంటాయని అన్నారు.ఫిరోజ్ జహంగీర్ ఘాంఢీ ని మహాత్మ గాంధీ దత్తత తీసుకోలేదు. భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అనుచరుడిగా ఆయన మీద అభిమానంతో ఫిరోజ్ ఘండి ఫిరోజ్ గాంధీ అని పేరు మార్చుకున్నాడని చరిత్రను వివరించారు.1942 మార్చి 26 ఫిరోజ్ గాంధీ ఇందిరా ప్రియదర్శిని ల వివాహం హిందూ సాంప్రదాయం ప్రకారం జరిగిందని గతం నెమరేసుకొన్నారు. అప్పటినుండి ఇందిరా గాంధీ బ్రాహ్మణుడైన నెహ్రూ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్నారని ఆయన తెలిపారు.. వారి పేరు చివరన గాంధీని జోడించుకొని బ్రాహ్మణులు గానే ఉన్నారు.1960 సెప్టెంబర్ 8 న ఫిరోజ్ గాంధీ గారి అంత్యక్రియలు పార్సీ సాంప్రదాయం ప్రకారం అలహాబాద్ లో జరిగాయని అన్నారు.

# బిసి జనాభాను తగ్గించి చూపుతున్న ప్రభుత్వం

## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: బిజెపి ఎంపి ఈటల

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** బిసి కులగణన తప్పుల తడకగా రానుందని బిసి జనాభాను తగ్గించి చూపించారని ఇది కాంగ్రెస్ చేసిన కుట్రలో భాగమేనని మల్కాజ్‌గిరి ఎంపీ బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బిజెపి ఉపాధ్యాయుల ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో మంగళవవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బిసి కులగణన నిజాయితిగా చేయాలనే ఉద్దేశ్యం లేదని విమర్శించారు. 2011లో రాష్ట్ర జనాభా 3కోట్ల 60లక్షలు ఉండగా 2025కు కూడా అదే జనాభాను చూపించారని కోటి జనాభాను తగ్గించి చూపిస్తున్నారని నిజాయితిగా మీరు కులగణనను చేసి ఉంటే మళ్లీ రెండవ సారి ఎందుకు చేయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.బిసి జనాభాను 46శాతం చూపిస్తూ కాంగ్రెస్ మోసం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు.

బిసి కులగణనను ఆ పార్టీ స్వాగతిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలు తమ పరిస్థితులను బట్టి కులగణనను చేసుకోవచ్చని తేల్చి చెప్పిందని తమిళనాడులో బిసి కులగణనను శాస్త్రీయ బద్ధంగా చేసి అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బిసిలను మోసం చేస్తూ డ్రామా కంపెనీల తయారైందని విమర్శించారు.

47 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలనలో బిసిలను సీఎంగా, ప్రధానమంత్రిగా చేయలేకపోయిందని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు కూడా ప్రజా వ్యతిరేకమైన పార్టీలని బీఆర్ఎస్ అమలు చేసిన విధానాలను కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 12 నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సి న 5డిఏలు ఇవ్వలేదని, పిఆర్‌సి అమలు చేయలేకపోయిందని చివరకు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాచుకొన్న సొమ్మును కూడా ఇచ్చే స్థితిలో లేదని పేర్కొన్నారు.

## అటవీ, రెవెన్యూ శాఖల సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు

### మారిటైమ్ బోర్డుకు భూ కేటాయింపుపై స్పష్టత నిచ్చిన సమావేశం

### అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపునకు ఆదేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయపరమైన వివాదాలకు తావు లేకుండా ప్రభుత్వ శాఖల మధ్య నెలకొన్న భూసమస్యలకు ముగింపు పలికేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (భూపరిపాలన, సర్వే సెటిల్ మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, విపత్తుల నిర్వహణ), ఆంధ్రప్రదేశ్ మానవవనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్ పి సిసోడియా అన్నారు. అటవీ, రెవిన్యూ శాఖల మధ్య నెలకొన్న భూవివాదాల పరిష్కారం ధ్యేయంగా మంగళవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవిన్యూ, సర్వే సెటిల్ మెంట్, అటవీ, మారిటైమ్ బోర్డు, ఎపిఐఐసి ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమావేశాన్ని భూపరిపాలన విభాగపు చీఫ్ కమీషనర్ జయలక్ష్మి సమన్వయ పరిచారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వాస్తవ సరిస్థితులను అధ్యయనం చేసినప్పుడే సరిహద్దు వివాదాలకు ముగింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఇబ్బంది కలిగిస్తున్న భూవివాదాలకు సత్వరమే పరిష్కారం చూపవలసి ఉందని, మంచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం రాజాపురం గ్రామం మూలపేటలో 408.67 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎపి మారిటైమ్ బోర్డుకు బదలాయించే అంశాన్ని ఉన్నత స్థాయి సమావేశం చర్చించింది. సర్వే నెంబర్ 299, 304, 305లలోని ఈ భూమిలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనకు కమిటీ సమ్మతి తెలిపింది. ఈ భూమికి సంబంధించి అటవీ, రెవిన్యూ శాఖ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించే దిశగా సిసిఎల్ఎ వ్యవహరించాలని సిసోడియా స్పష్టం చేసారు. మారిటైమ్ బోర్డు కోరుతున్న భూమిలో అటవీ భూమి కూడా ఉన్నందున ఆ శాఖకు ప్రత్యామ్నాయంగా ఎక్కడ భూమి చూపాలన్న దానిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నెల్లూరు రూరల్ మండలం అమనచర్ల గ్రామం లోని సర్వే నెంబర్ 303/1 లోని 502.12 ఎకరాల భూమి విషయంలో ఎపిఐఐసి, అటవీ శాఖ మధ్య యాజమాన్య హక్కుల విషయంలో వివాదం నెలకొంది. సుదీర్ఘ చర్చ అనంతరం ఈ అంశం న్యాయ పరమైన వివాదాలతో అను సంధానం అయి ఉన్నందున ఈ అంశంపై మరింత స్పష్టత అవసరమని సమావేశం అభిప్రాయపడింది. మరింత సమాచారం, న్యాయ సలహా మేరకే తగిన చర్యలు తీసుకోవాలని సిసోడియా, జయలక్ష్మి స్పష్టం చేసారు.

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి, శకునాల గ్రామాల పరిధిలోని 365.66 ఎకరాల విషయంలో నెలకొన్న సరిహద్దు వివాదంపై కూడా సమావేశం లోతుగా చర్చించింది. గని రిజర్వ్ పారెస్ట్ కు, అక్కడ నిర్మాణం కావాలసిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు భూములకు మధ్య సరిహద్దు రేఖ పరంగా అస్పష్టత నెలకొంది. ఈ అంశంపై సిసోడియా స్పష్టత నిస్తూ రెవిన్యూ, అటవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రీసర్వే నిర్వహించాలని అదేశించారు. రికార్డులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని, సర్వే సమయంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ స్థితి గతులను పరిశీలించి సిసిఎల్ఎకు నివేదిక సమర్పించాలని స్పష్టం చేసారు.

ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (వైల్డ్ లైఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అజయ్ కుమార్ నాయక్, సర్వే సెటిల్ మెంట్ అదనపు సంచాలకులు గోవిందరావు, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్, నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

### మైనింగ్ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను అందించాలని తెలంగాణ మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటల పాటు, స్లాట్ బుకింగ్ సదుపాయం కల్పించాలని, ఇసుక అక్రమ రవాణా కట్టడి చేయాలని కలెక్టర్లకు,అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు.అతి త్వరలో తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను అందించనున్నారు. కాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో పడింది.

# అప్పుల కెసిఆర్ పాలన ఎలా గొప్పది?

## ఆంధ్రా కాంట్రాక్టర్లుకు దోచిపెట్టారు: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కెసిఆర్ పదేళ్ళ అప్పుల పాలన గొప్పపాలన ఎలా అవుతుం దని ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు మంత్రి జూపల్లి కృష్ణారావు సందేహం వ్యక్తం చేశారు. మంగళవారం సిఎల్‌పిలో మాట్లాడుతూ మంత్రి జూపల్లి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర మాత్రమే ఉందా? వందల మంది ప్రాణాల త్యాగం లేదా? అని ప్రశ్నించారు. రాజకీయంగా దెబ్బతింటాం అని తెలిసి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. తెలంగాణ ఏర్పాటులో ఎవరి పాత్ర వాళ్లకు ఉందని అన్నారు. కేసీఆర్ మళ్ళీ రావాలని కొందరు కోరుకుంటున్నారని, ఎందుకు అప్పులు చేయడానికా అని నిష్ఠూరాలు పలికారు. 10యేళ్ల తర్వాత కూడా నిరుద్యోగ సమస్య ఎందుకు ఉందని దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రం 8 లక్షల కోట్ల అప్పుఎలా అయ్యిందని ఆయన ప్రశ్నించారు.నెలకు రూ.65000కోట్లు ఈఎంఐలు కడుతున్నామని తెలిపారు. ఇదేనా గొప్ప పాలనా? కేసీఆర్ మళ్ళీ వస్తే రూ.20 వేల కోట్ల అప్పులు చేసి పెడతారని విమర్శించారు. కేసీఆర్ శాసన సభకి రావడంలేదు, కన్న తల్లి తండ్రులను చంపి, జడ్జి ముందు తల్లితండ్రులు లేని అనాధని అన్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నా డని మంత్రి జూపల్లి విమర్శించారు. కేటీఆర్‌కి సిగ్గం డాలి బకాయి పెట్టింది ఎవరు? అని నిలదీశారు. మీరు చేసిన అప్పులు కట్టడానికి అప్పుతేవాల్సి వస్తుందని అన్నారు. ప్రజలు తెలివైన వాళ్ళు, అమాయకులు కాదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## పర్యాటక శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి జూపల్లికి సంఘం నాయకుల వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** పర్యాటక శాఖలో ఉద్యోగులు సమస్యలు పరిష్కరిచాలని తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యో గుల సంఘం నాయకులు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు మంగళవారం ఉద్యోగులు సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ,జీతాల పెంపు తదితర సమస్యల గురించి మంత్రితో చర్చించామని, ఇందుకు ఆయన సానులకూంగా స్పందించినట్లు తెలిపారు. జీత భత్యాల పెంపునకు తన వంతు కృషి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వర్గీకరణతో మాలలకు తీరని అన్యాయం

### మాల సంఘాల జెఎసి ఛైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఈ వర్గీకరణను మాలలు అంగీకరించరని మాల సంఘాల జెఎసి ప్రకటించింది. 2011 జనాభా లెక్కల ఉపకులాల వారీగా వర్గీకరణ జరగలేదని, తప్పుడు లెక్కలతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కమిటీ మాలలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని జెఎసి ఆరోపించింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం మంగళవారం పిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత 2014 నుంచి 2024 వరకు ఎస్సీలలో విద్యా, ఉద్యోగాలు, ఎస్సీ కార్పోరేషన్ రుణాలు, ధళిత బంధు, భూమి, సబ్సీడీలు, రాజకీయ పదవుల్లో ఎవరు ఎక్కువగా పొందారో లెక్కలు తీస్తే ఎవరూ అభివృద్ధి చెందారో తెలుస్తు ందన్నారు. రాష్ట్రంలో మాలల కంటే మాదిగలే ఎక్కువగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని చెప్పారు. పిసిసి అధ్యక్షుడిని కలిసిన వారిలో జెఎసి కో-ఛైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, గోపాజు రమేష్, చెరకు రాంచందర్, బేర బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను అవమానించినందుకే హత్య చేశా

## తాతను చంపిన కేసులో ముగిసిన మనవడు కీర్తితేజ పోలీస్ కస్టడీ

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నగరంలో సంచలనం రేకెత్తించిన వృద్ధుడు హత్య కేసులో ఆయన మనవడే ముద్దాయి అని పంజగుట్ట పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి నిందితుడిని కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని మరిన్ని విషయాలను రాబట్టి కస్టడీ ముగియడంతో మళ్లీ రిమాండ్‌కు తరలించారు. వివరాల ప్రకారం.. పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల తాతను హత్య చేసిన మనవడు నిందితుడైన కీర్తితేజను పోలీసులు కస్టడీలోకి తీసుకుని మూడురోజులపాటు విచారించారు. మొదటిరోజు పోలీసుల ప్రశ్నలకు మౌనంగా ఉన్న కీర్తితేజ తర్వాత నోరు విప్పాడు. తనను అవమానించినందుకే తాతను చంపినట్లు పోలీసుల విచారణలో నిందితుడు కీర్తితేజ తెలిపాడు.


హత్యకు వాడిన బట్టలు, కత్తి తగల బెట్టేందుకు కీర్తి ప్రయత్నం దగ్గర నుంచి పూర్తి వివరాలను పోలీసులు సేకరించారు. కస్టడీలో కీర్తితేజ చెప్పిన విషయాలు ప్రకారం.. హత్యకు దారితీసిన పరిస్థితులను వివరించినట్లు సమా చారం. తనను యూ బెగ్గర్ అంటూ ప్రతిరోజూ తాత అవమానించేవాడు. ఏరోజూ నన్ను సొంత మనిషిగా చూడలేదు. కుటుంబసభ్యుడిగా కూడా చూడలేదు. అందరికంటే హీనంగా చూస్తూ దారుణంగా వ్యవహరించేవాడు. ప్రతీరోజూ నన్ను బెగ్గర్ అంటూ పిలిచేవాడు. ఆఫీసుకు వెళ్తే అక్కడ కూడా అవమానించేవాడు. తాత అలా తిట్టడం వల్ల ఆఫీస్ స్టాఫ్ కూడా చిన్నచూపు చూసే వారు. ఆస్తి పంపకాలు, పదవుల కేటాయింపుల్లోనూ తక్కువ చేశాడు. చివరకు డైరెక్టర్ పదవి కూడా రెండో కుమార్తె కొడుకుకు ఇచ్చాడు. అప్పటి నుంచి తనకు, తాతకు మధ్య గొడవలు పెరిగాయి. అందుకే తాతను చంపేయాలని నిర్ణయించుకున్నా.

ఇన్‌స్టామార్ట్ నుంచి కత్తి కొనుగోలు చేశా. హత్య జరిగిన రోజు నాకు, తాతకు మధ్య పెద్దఎత్తున గొడవ జరిగింది. ఆస్తిలో వాటా కావాలని అడిగితే ఇవ్వను అన్నాడు. కోపంతో కత్తితో కసితీరా పొడిచా. హత్య చేసిన తర్వాత బిఎస్‌మక్తా ఎల్లమ్మగూడ పక్కనే ఖాళీ స్థలంలో కత్తి, రక్తంతో ఉన్న నా బట్టలను తగులబెట్టాను అని వివరించినట్లు సమాచారం. మంటల్లో సగం కాలిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



## మెదడు, కాలేయం ట్యూమర్ శస్త్ర చికిత్సల ప్రత్యేక విభాగం ప్రారంభించిన బాలకృష్ణ

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్స్ 25 యేళ్ల పూర్తిచేసుకొని రజతోత్సవాలు జరుపుకొంటున్న సమయంలో కేన్సర్ రోగులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి వీలుగా అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొని రావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే 4వ జనరేషన్ డావిన్సి రొబోటిక్ శస్త్రచికిత్స వ్యవస్థతోపాటు పిల్లల కోసం కొత్తవార్డు, పీడియాట్రిక్ ఐసియును కూడా ఇటీవల ఏర్పాటు చేసింది. దీనికి కొనసా గింపుగా మంగళవారం మెదడు, కాలేయంలో ఏర్పడే ట్యూమర్లకు సంబంధించిన అత్యాధునిక శస్త్రచికిత్స పరికరం ఇంటెగ్రా అల్ట్రాసోనిక్ డైసెక్టర్‌ను అందు బాటులోకి తీసుకొచ్చింది. రూ. 90 లక్షల ఖరీదుతో కూడిన ఈ అత్యాధునిక వ్యవస్థను సంస్కృతి శిఖర్ ట్రస్టు వారు పూర్తిస్థాయిలో అందించిన ఆర్థిక సహా యంతో హాస్పిటల్ ఏర్పాటు చేసింది. ఈ అత్యాధునిక సర్జికల్ వ్యవస్థ అయిన ఇంటెగ్రా అల్ట్రాసోనిక్ డైసెక్టర్‌ను మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా సంస్కృతి శిఖర్ ట్రస్టు ప్రతినిధులైన తోరల్ దేశాయి, మేనేజింగ్ ట్రస్టీ - జిన్నీ, ఛైర్‌పర్సన్ - నిషా షా, కోశాధికారి సమక్షంలో ప్రారంభించారు. బాలకృష్ణ మాట్లాడుతూ స్థాపించిన నాటి నుండి రోగులకు అవసరమైన అత్యాధునిక వైద్యసదుపాయాలు అందిం చడంలో ముందంజలో ఉందని వివరిస్తూ ఎంతో సున్నిత భాగాలకు సంబం ధించిన గడ్డలను తొలగించడానికి ఎంతగానో ఉపయోగపడే ఇంటెగ్రా అల్ట్రాసోనిక్ డైసెక్టర్‌ను రోగుల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని కారణంగా కాలేయం, మెదడుకు సంబంధించిన ట్యూమర్లను మరింత కచ్చితత్వంతో శస్త్ర చికిత్స ద్వారా తొలగించడానికి వీలువుతుందని చెప్పారు.



ఆమనగల్లులో నిర్వహించిన రైతు నిరసన దీక్ష సభలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్

# రైతులను మోసగిస్తున్న రేవంత్ సర్కారు

## బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను పూర్తిగా మోసం చేస్తున్నాడని బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. యేడాదిన్నర కాలంలో రైతు ప్రయోజనాల కోసం ఎటువంటి కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్ట లేదని, కేసీఆర్ అమలు చేసిన పథకాలను కూడా సక్రమంగా అమలు చేయలేపోతున్నారని ఆయన విమర్శించారు. ఆమనగల్లులో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు నిరసన దీక్షలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారును దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి పాలన పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఏ ఒక్క వర్గ ప్రజలు కూడా సంతోషంగా ఉండటం లేదని విమర్శించారు. రైతులు, ఆటోరిక్షా కార్మికులు, విద్యార్థులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆవేదనకు లోనై బలిదానాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడికి ఇవ్వవలసిన రైతుభరోసా డబ్బులు సకాలంలో సక్రమంగా అమలు చేయలేకపోతుండడం రేవత్‌రెడ్డి వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుభరోసా డబ్బులు సక్రమంగా వేయకపోవడంతో రాష్ట్రంలో ప్రతిరైతుకు ఎకరానికి రూ. 17,500 రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో వ్యవసాయరంగాన్ని స్వర్ణ యుగంగా మార్చి రైతును రాజుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. నాడు ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సహంతో ధాన్యం దిగుబడులలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ద్వితీయ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. కానీ నేడు రేవంత్‌రెడ్డి 90 శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయడని విమర్శించారు. 14 నెలల కాలంలో 35సార్లు ఢిల్లీకి తిరిగిన రేవంత్‌రెడ్డి గల్లీని కూడా అభివృద్ధి చేయలేకపోయా రన్నారు. ఢిల్లీ ప్రయాణాలతో ప్రజాధనం దుర్వినియోగం తప్ప రేవంత్‌రెడ్డి సాధించిందేమి లేదని ఆరోపించారు. స్వప్రయోజనాల కోసమే రేవంత్‌రెడ్డి ఫోర్తుసిటీ తెరపైకి తీసుకువచ్చారని, సీఎం కుటుంబసభ్యులు రియల్‌ఎస్టేట్ దందాతో రైతుల నుండి భూములు లాక్కుంటున్నారన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, అన్నదాతలు, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు రానున్న స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

# 'హరి హర వీరమల్లు'లో ఆకట్టుకుంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న "హరి హర వీరమల్లు" చిత్రంతో హీరోయిన్‌గా నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె ఫస్ట్ టైమ్ పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో ఈ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ బ్యూటిఫుల్ మేకోవర్ తో ఆకట్టుకుంటోంది. పాటలో లిరిక్స్ లాగే ఆడియెన్స్ మనసు కొల్లగొట్టేలా నిధి కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో పాట రిలీజ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ స్టిల్...నిధి అగర్వాల్ హరి హర వీరమల్లుకు వర్క్ చేసిన ఫస్ట్‌డే షూటింగ్ నుంచి తీసినది కావడం విశేషం. పవర్ స్టార్ తో వర్క్ చేయడం తన కెరీర్‌లో మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్ అని, ఈ సినిమాతో తాను పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు మరింతగా చేరువవుతానని నమ్మకంతో ఉంది నిధి అగర్వాల్. మార్చి 28న



రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ నెల 24న ఈ పాట రిలీజ్ చేయబోతున్నారు. హరి హర వీరమల్లు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'తకిట తధిమి తందాన' టీజర్ రిలీజ్

రెండు తెలుగు రాష్ట్రాలు, ఒవర్సీస్‌లో ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల. తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ చేతుల మీదుగా "ఫస్ట్ లుక్ పోస్టర్" ఆవిష్కారం జరుపుకున్న వినూత్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "తకిట తధిమి తందాన" చిత్రం తాజాగా భాజపా అగ్రనేత కేంద్రమంత్రి బండి



సంజయ్ చేతుల మీదుగా టీజర్ విడుదల జరుపుకుంది. యూత్‌తోపాటు, ఫ్యామిలీ ఆడియన్స్ ను అమితంగా ఆకట్టుకునేలా టీజర్ ఉందని ప్రశంసించిన బండి సంజయ్, "తకిట తధిమి తందాన" ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. "మర్డర్" ఫేమ్ ఘన ఆదిత్య కొత్తమ్మాయి ప్రియ జంటగా.. యువ ప్రతిభాశాలి రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మ్యాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది. ఈ చిత్రానికి పి.ఆర్.ఓ: ధీరజ్‌అప్పాజీ, సంగీతం: నరేన్ రెడ్డి, ఎడిటర్: హరి శంకర్, సినిమాటోగ్రఫీ: పి.ఎన్.అంజన్, లిరిక్స్: శ్రేష్ట, కోరైటర్: దిలీప్ అరుకొండ.




# 'మజాకా' రావులమ్మ సాంగ్ లైవ్ షూటింగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు. షూటింగ్‌ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్‌ని లైవ్‌లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్.



ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత దూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్ గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలా దూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం. ఫెబ్రవరి 26న పెద్ద హిట్ కొడుతున్నామనే నమ్మకం వుంది. మీ అందరి సపోర్ట్ కావాలిఖిఅన్నారు. హీరోయిన్ రీతువర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత దూరం ప్రయాణం చేసిన వచ్చిన మీడియాకి థాంక్ యూ. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. మా డైరెక్టర్, ప్రొడ్యూసర్, రైటర్, టీం అంతా చాలా సపోర్ట్‌చేశారు. సందీప్ లక్కీ కో స్టార్. సాంగ్స్‌ని ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. మజాకాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాను. థాంక్ యూ అన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, మజాకాలో ఇది సెకండ్ మాస్ సాంగ్. మూడు రోజుల క్రితం భారీ సెట్‌లో ఓ సాంగ్ చిత్రీకరించాం. సందీప్ కిషన్, రీతూ వర్మ ఇరగదీశారు. దాదాపు డెబ్బైమంది డ్యాన్సర్స్‌తో భారీ సెట్స్‌లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో సాంగ్ అద్భుతంగా షూట్ చేశాం. ఇప్పుడు కంప్లీట్ అవుట్ డోర్‌లో చేస్తున్న రావులమ్మ ఇంకో మాస్ సాంగ్. ఫుల్ ఫోక్ సాంగ్. థియేటర్స్‌లో దద్దరిల్లిపోతుంది. ఈసారి మళ్ళీ సీట్లు లేస్తాయి. ఇది ఫిక్స్. సినిమా రీరికార్డింగ్ చూసేశాను. ఎక్స్‌లెంట్‌గా వుంది. సందీప్ కిషన్ ఫ్యాన్స్ రెడీ అయిపోండి. మామూలుగా వుండదు అన్నారు.నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, ఇది ఫస్ట్ టైం ఎవర్ లైవ్ షూట్. సినిమా కోసం అందరూ కష్టపడ్డారు. గత 25 రోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డారు. ఎంతో ఉత్సాహంతో మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియాకి ధన్యవాదాలు. మా సినిమాకి మీ సపోర్ట్ చాలా అవసరం.

సినీ ప్రపంచంలో తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత రూత్ ప్రభు, తన అందం, అభినయం, స్టైల్‌తో ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తూనే ఉంటారు. సినిమాల్లో నటనలో తనదైన మార్క్ చూపించిన సమంత, ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఒక స్టైల్ ఐకాన్‌గా మారిపోయారు. ఇటీవల ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోషూట్ స్టిల్స్ మరోసారి అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైట్ అండ్ బ్లూ కలర్ డ్రెస్‌లో ఆమె స్టన్నింగ్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఫోటోల్లో సమంత ఒక వైట్ స్లీవ్‌లెస్ టాప్, బ్లూ షేడ్స్‌తో మిక్స్ అయిన ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కనిపిస్తోంది. ఆమె స్టైల్‌ను మరింత హైలైట్ చేస్తూ ఉన్న ఈ డ్రెస్, సింప్లిసిటీకి,

# 'సమంత' మ్యాజికల్ లుక్..



క్లాసీ లుక్‌కి ఒక మంచి ఉదాహరణ. హై ఫ్యాషన్ అవుట్‌ఫిట్‌లో కూడా సమంత తన నేచురల్ బ్యూటీని కాపాడుకోవడం విశేషం. మెసీ హెయిర్, మృదువైన మేకప్, సోఫ్ట్ టోన్ లిప్ కలర్ ఆమె లుక్‌కు మరింత అందం తెచ్చాయి. ఈ ఫోటోషూట్‌లో సమంత ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్‌కు ప్రత్యేక ఆకర్షణ ఉంది. స్టిల్‌లో కనిపించే ఆమె నడక, గౌనులో ఉండే స్వభావిక మోషన్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. ఆమె క్యాప్షన్‌లో సెలీనా గోమెజ్ సాంగ్ లిరిక్స్‌ను జత చేయడం అభిమానుల్లో మరో ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. ఫ్యాన్స్ ఈ ఫోటోలను చూసి "క్లాసీ అండ్ ఎలిగెంట్" అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొంతమంది ఆమె గ్లామర్ వేరే లెవల్‌కి వెళ్లిపోయిందని అంటుంటే, మరికొందరు సమంత ఎప్పుడూ ట్రెండ్స్‌ను ముందే ఫాలో అవుతుందని ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం సమంత తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే దిశగా ప్రయాణం కొనసాగిస్తూనే, కొన్ని ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్స్‌ను అంగీకరించినట్లు టాక్. మరోవైపు, ఓ వెబ్ సిరీస్‌తో బిజీగా ఉన్నారు. టాలీవుడ్‌లోనూ ఆమె తిరిగి సినిమాల్లో కనిపించే అవకాశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. కానీ ఎలాంటి సినిమా ఎనౌన్స్‌మెంట్స్ లేకున్నా, సమంత తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌తో మాత్రం ట్రెండింగ్‌లోనే కొనసాగుతోంది.

# టాలీవుడ్‌లో ప్రీతి ముకుంద హవా..

ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్‌ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్‌లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆ తర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది. 'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుంద మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతిముకుంద మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది.ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్‌లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు



సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈఅమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతోకుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది.

# గజిని దర్శకుడి దశ తిరిగినట్టే

పదమూడు సంవత్సరాల క్రితం 2012లో వచ్చిన గజిని సూర్య కెరీర్‌ని గొప్ప మలుపు తిప్పడమే కాక దర్శకుడు ఏఆర్ మురుగదాస్ పేరు జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. అమీర్ ఖాన్ వెంటపడి మరీ ఆయనతోనే రీమేక్ చేసి వంద కోట్ల గ్రాసర్ సాధించాడంటే చిన్న విషయం కాదు. ఆ తర్వాత తుపాకీ, కత్తి మాత్రమే మురుగదాస్ స్థాయిలో కంటెంట్ ఉన్న సినిమాలు. సర్కార్ నుంచి పూర్తి ట్రాక్ తప్పేశారు. స్పైడర్ దారుణంగా నిరాశపరచగా దర్బార్ రజనీకాంత్ రేంజులో ఆడలేకపోయింది. అయినా సరే కండల వీరుడు సల్మాన్ ఖాన్ కథను నమ్మి సికందర్ ఛాన్స్ ఇచ్చాడు.



రంజాన్ విడుదల లక్ష్యంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇదింకా థియేటర్లకు రాకుండా మురుగదాస్ శివ కార్తికేయన్ కలయికలో రూపొందుతున్న మదరాసి టీజర్ వచ్చేసింది. విజువల్స్ చూస్తే తుపాకీ నాటి వింటేజ్ నెస్ కనిపిస్తోంది. యాక్షన్ బ్లాక్స్, టెర్రరిజం మాఫియా బ్యాక్ డ్రాప్ వగైరాలతో మరోసారి స్క్రీన్ ప్లే మేజిక్ చేసేలా కనిపిస్తున్నాడు. ఎప్పటిలాగే అనిరుధ్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాంచి ఎలివేషన్ ఇచ్చింది. నిజానికిది అమరన్ కన్నా ముందు కమిటైన సినిమా. మొదలుపెట్టాక సల్మాన్ నుంచి పిలుపు రావడంతో దాస్ అటువైపు వెళ్లారు. ఇప్పుడు మదరాసి మీద ఫోకస్ పెడుతున్నారు. చూస్తుంటే సీనియర్ దర్శకుడి మాములు స్పీడ్‌గా లేదు. ఇవి కనక హిట్ అయితే మురుగదాస్ పూర్తి ఫామ్‌లోకి వచ్చేసినట్టే. తిరిగి స్టార్ హీరోలతో కాంబోలు కుదురుతాయి. కొన్నేళ్లుగా టయర్ 1 స్టార్ హీరోలు ఈయన్ని దూరంగా ఉంచుతున్నారు. పుష్ప టైంలోనే అల్లు అర్జున్ కలయికలో ఒక భారీ చిత్రం తీయాలని జ్ఞానవేల్ రాజా అనుకు న్నారు కానీ సాధ్యపడలేదు. తర్వాత తమిళ తెలుగు హీరోలను మురుగదాస్ కలిసినా లాభం లేక పోయింది. ఇప్పుడు సరైన టైం వచ్చింది. సికందర్, మదరాసి కనక వర్కౌట్ అయితే డిమాండ్ అమాంతం పెరుగుతుంది. కథలకు లోటు లేకుండా బోలెడు సిద్ధం చేసి పెట్టుకున్న దాస్ ఈ రెండు సినిమాల మీద మీద బోలెడు నమ్మకంతో ఉన్నారు.

# సూట్‌లో అదిరిపోయిన 'రుహాని'

అందాల ముద్దుగుమ్మ రుహాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. మొదటి సినిమాతోనే మంచి హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ, తర్వాత పలు సినిమాలు చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. దీంతో ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో అమాంతం క్రేజ్ పెరిగిందని చెప్పవచ్చు. చిలసౌ సినిమాతో తెలుగు వెండి తెరకు పరిచయమైన బ్యూటీ రుహానీ. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. ఒక్క సినిమాతో ఏ హీరోయిన్ సంపాదించుకోని క్రేజ్ ఈ ముద్దుగుమ్మ సంపాదించుకుంది.ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు, అందానికి తెలుగు అభిమానులు ఫిదా అయిపోయారనే చెప్పాలి. చిలసౌ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన బ్యూటీ రుహానీ. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. ఒక్క సినిమాతో ఏ హీరోయిన్ సంపాదించుకోని క్రేజ్ ఈ ముద్దుగుమ్మ సంపాదించుకుంది.ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు, అందానికి తెలుగు అభిమానులు ఫిదా అయిపోయారనే చెప్పాలి. ఈ సినిమా తర్వాత రుహానీ పలు సినిమాల్లో నటించినప్పటికీ అంత క్రేజ్ రాలేదు. దీని తర్వాత హిట్, సైంధవ్, అపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు వం టి పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత రుహానీ పలు సినిమాల్లో నటించినప్పటికీ అంత క్రేజ్ రాలేదు. దీని తర్వాత హిట్, సైంధవ్, అపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు వంటి పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక గతంతో పోలీస్తే ఈ అమ్మ డుకు ఇప్పుడు అంతగా అవకాశాలు ఏం రావడం లేదనే చెప్పాలి. దీంతో సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ, సూట్‌లో యూత్‌ను ఆకట్టుకుంటుంది. హెయిర్ లీవ్ చేసి, విత్ అవుట్ ఇన్నర్‌లో సూట్ ధరించి తన అందంతో మాయచేసింది. ఇందులో ఈ రుహానీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ, సూట్‌లో యూత్‌ను ఆకట్టుకుంటుంది. హెయిర్ లీవ్ చేసి, విత్ అవుట్ ఇన్నర్‌లో సూట్ ధరించి తన అందంతో మాయచేసింది. ఇందులో ఈ



రుహానీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఇక తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# ఎస్వీసీ 59వ చిత్రానికి ఆడిషన్స్ షురూ

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో మరో క్రేజీ మూవీలో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభా వంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ చిత్రమిది. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ సినిమా నుంచి ఆడిషన్స్ అనౌన్స్ మెంట్ చేశారు. 2565 ఏళ్ల వయసున్న మేల్, 2560 ఏళ్ల వయసు గల ఫీమేల్ ఆర్టిస్టులు, నటనలో ఆసక్తి గల 514ఏళ్ల బాయ్స్, 512ఏళ్ల గర్ల్స్ ఈ ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చు. కాకినాడ హోటల్ శ్రీవత్సలో ఈనెల 15, రాజమండ్రి హోటల్ సూర్యలో ఈనెల 17న, భీమవరం హోటల్ గ్రాండ్ లీల కృష్ణలో ఈనెల 19న ఈ ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఔత్సాహిక నటీనటులకు ఇదొకగొప్ప అవకాశంగా చెప్పవచ్చు.



# జ్ఞానం పెంచే బొమ్మల రూపకర్త..

**ఒకప్పుడు బొమ్మలంటే చెక్కవే తోపుడుబండి, గుర్రం, గిలక్కాయలంటూ ఎన్ని ఉండేవో! పిల్లలు ఆడినా, నోట్లో పెట్టుకున్నా భయమే ఉండేది కాదు. మరి ఇప్పుడో? అంతా ప్లాస్టిక్ మయం. పొరపాటున నోట్లో పెట్టుకుంటే ఏ రసాయనాలు శరీరంలోకి చేరతాయో తెలీదు. చిన్నారులను ఆ అపాయం నుంచి శాపాదించాలనుకున్నారు. కోకికమ్మారంగన్ దానికోసం ఆమె స్థాపించిన సంస్థ వెనక తను దాటిన సవాళ్లు ఎన్నో!**



ఒకవైపు భర్త చనిపోయారు. నెలంతా కష్టపడినా చేతికొచ్చేది రూ.రెండొందలే. దానికితోడు అప్పులు. మరోవైపు చదువుకుంటున్న పిల్లలు. అలాంటి పరిస్థితుల్లో వ్యాపారాలోచన చేశారు. కోకిల అదీ 50 ఏళ్ల వయసులో ఈమెది తమిళనాడులోని వాలాజీపేట అయిదుగురు తోబుట్టువుల్లో ఒకరు అయినా బ్యాచిలర్స్ పూర్తిచేసి టెలికాం ఆఫీసర్‌గా ప్రభుత్వోద్యోగం. సంపాదించారు. భర్తదేమో పెస్టిసైడ్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం, అపార్ట్‌మెంట్లకి పెస్ట్ కంట్రోల్ సేవలు అందించేవాడు. ముగ్గురబ్బాయిలు జీవితం సాఫీగానే సాగేది. ఇంతలో ఆమె భర్తకు ఊపిరితిత్తుల క్యాన్సర్ అని తేలింది. అప్పులు చేసి, ఏళ్లపాటు చికిత్స చేయించినా ఆయన దక్కలేదు. పైగా చేతిలో చిల్లిగవ్వ మిగల్లేదు. ఆఫీసు నుంచీ లోను తీసుకునేసరికి కోతలు పోనూ జీతం రూ.200 చేతికి వచ్చేది ఇల్లు గడవడమే కష్టమయ్యేది. దీంతో పిల్లల భవిష్యత్తు కోసం పరిచయం లేకపోయినా భర్త వ్యాపారాన్ని తిరిగి ప్రారంభించారు. నేర్చుకుంటూ ఆర్డర్లు. తెచ్చుకున్నారు. నెమ్మదిగా ఆర్థిక వెసులుబాటు దొరికింది. సమస్యల్లా. చెక్క పెట్టెల్లో పురుగుమందుల పంపిణీ, ఆపార్ట్ మెంట్లలో చీడపీడలను పోగొట్టే సమయంలో వాడే రసాయనాలు ఆరోగ్యంపై ప్రభావం చూపడం గమనించారామె తన భర్త క్యాన్సర్ ఇవే కారణమని తెలిశాక కేవలం



చెక్క పెట్టెల తయారీపైనే దృష్టి పెట్టారు. చెప్పనంత సులువేమీ కాలేదు. నా ప్రయాణం ఉదయం ఏడింటికి ఇంట్లోంచి వెలితే రాత్రి 10 దాటేది. ఉదయం వర్క్‌షాప్‌ని చూసుకుని అట్నుంచి ఉద్యోగానికి వెళ్లేదాన్ని వీలైతే లంచ్‌లోనూ. చూసొచ్చేదాన్ని. ఆఫీసు ముగిశాక మళ్లీ వ్యాపార పనులే పిల్లల చదువు పూర్తయ్యేంతవరకూ ఏళ్లపాటు నా దినచర్య ఇదే అంటారు కోకి. తరువత ఆమె రిటైరయ్యారు. పిల్లలూ పెళ్ళిళ్లు చేసుకుని స్థిరపడ్డారు. మనవలు మనవరాళ్లూ వచ్చారు ఓసారి వారికోసం బొమ్మలు కొవడానికి మార్కెట్‌కి వెళితే ఆన్నీ ప్లాస్టిక్ బొమ్మలే తక్కువ నాణ్యతగల ప్లాస్టిక్ చిన్నారుల్లో ఆనారోగ్యాలకు దారితీయగలదు. ఆ ఆలోచన కలిగాక ఆమె మనసు చెక్క బొమ్మలవైపు మళ్లింది. దీంతో 2020లో 'ఉడ్ బీ టాయ్స్' ప్రారుభించారు కేవలం అడుకునేలానే కాదు నేర్చుకునేలా బొమ్మలు తీసుకొచ్చారు. వీటికి సోషల్‌మీడియాలో త్వరగానే ప్రకారం లభించింది. దాంతో మూడేళ్లలో 110 రకాల బొమ్మలను అందుబాటులోకి తెచ్చాడు. వ్యాపారమూ రూ.3.5 లకు చేరుతుంది. నీళ్ల బొమ్మలు, దేశవ్యాప్తంగా కాదు, విదేశాలకి ఎగుమతి అవుతున్నాయి. ఇక విశ్రాంతి తీసుకోవచ్చుగా అంటారంతా. కానీ నా కొత్త ప్రయాణం మొదలైందిప్పుడే అని చెబుతా. మా బొమ్మలకు స్ఫూర్తి నా మనవళ్లూ మనవరాళ్లే. వాళ్ల అవసరాలనుబట్టి బొమ్మలు రూపొందిస్తున్నాం. రసాయనాలు వాడని మొక్కలనేబొమ్మల తయారీకి వాడుతున్నాం. రంగులూ అంతే. నెలకు దాదాపు 30వేల బొమ్మలు రూపొందిస్తాం.ఎన్నో పరీక్షల తరవాతే మార్కెట్‌లోకి పంపుతాం. మా కుటుంబంలో జరిగిన హాని ఎవరికీ జరగొద్దనే నా తాపత్రయం. అందుకే ఎంతో ప్రేమతో వీటిని తీర్చిదిద్దుతున్నా. ఇందుకు నా కుటుంబమంతా అండగా ఉంది. అంటోన్న 63 ఏళ్ల కోకిల ప్రయాణ స్ఫూర్తిదాయకమేగా మరి. □

# బ్రిటిష్ ప్రభుత్వ అవార్డు !



**ఆటిజంతో బాధపడుతోన్న పిల్లల్ని పెంచి పెద్ద చేయడం ఓ సవాలు! అలాంటి బిడ్డను కన్నతల్లిగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులనూ, ఆ చిన్నారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే నైపుణ్యాలనూ తోటి అమ్మలతో పంచుకోవాలను కున్నారు. ఇందుకోసం తన వైద్యవృత్తిని సైతం వదిలిపెట్టి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఎన్ఆర్ఐ డాక్టర్ ఉప్పులూరి అనురాధ. ఈ సేవలకే 2025 గాను ప్రతిష్టాత్మక బ్రిటిష్ సిటీజన్ అవార్డుని అందుకున్నారామె.**

అనురాధ స్వస్థలం నూజివీడు... యూకేలోని బర్మింగ్‌హోమ్‌లో స్థిరపడ్డారు. వృత్తిరీత్యా దంతవైద్యురాలు. బాబు పుట్టాడని సంతోషపడేలోగా తనకి ఆటిజం అని తెలిసి ఎంతో తల్లడిల్లిపోయారు. ఆ చిన్నారి భవిష్యత్తుని ఊహించుకుని కొన్నాళ్లు బెంగపడ్డారు. కానీ, దిగులుపడుతూ కూర్చోవడం పరిష్కారం కాదని అర్థమయ్యాక... ఏం చేయాలో వెతకడం మొదలు పెట్టారు. కొడుకు సంరక్షణ కోసం డెంటల్ డాక్టర్‌గా తన కెరియర్‌ని సైతం సులువుగా వదిలేసుకున్నారు. ఆ క్రమంలోనే అటిజం లక్షణాలు, ఆ చిన్నారులతో ఎదురయ్యే ఇబ్బందులు, వారికి వచ్చే అనారోగ్యాలు, తల్లిగా తాను ఇవ్వాల్సిన మందులు వంటివి ఎన్నో విషయాలను అర్థం. చేసుకున్నారు. వీటిని తనలాంటి తల్లులకు చెప్పి వారి ఆందోళనల్ని తగ్గించాలనుకున్నారు. వారికి మానసిక తోడ్పాటుని అందించడం మొదలు పెట్టారు. దీనికోసం కృషి చేసే స్వచ్ఛంద సంస్థలకు అండగా నిలవాలనుకున్నారు. ఇందుకోసం నిధుల సేకరణ చేపట్టారు. ఇలా ఇప్పటివరకూ 30వేల పౌండ్లకు పైగా వచ్చిన మొత్తాన్ని స్థానికంగా ఉన్న ఉఫ్‌కల్మ్ స్పెషల్ నీడ్స్ స్కూల్, అటీజం వెస్ట్ మిడ్ల్యాండ్స్, నేషనల్ ఆటిస్టిక్ సొసైటీతోపాటు దేశవ్యాప్తంగా ప్రత్యేక అవసరాల పిల్లల కోసం పనిచేస్తున్న మరికొన్ని లాభాపేక్షలేని సంస్థలకు విరాళంగా ఇచ్చారు.అంతేకాదు, అదనపు అవసరాలు ఉన్న పిల్లలను పెంచడంలో ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొనే తల్లులందరితో కలిపి 'బ్రిడ్జింగ్ ట్రెయిన్స్' అనే సంస్థను స్థాపిం చింది. ప్రతి బిడ్డ భవిష్యత్తునీ అందంగా మలిచేందుకు అవసర మైన తోడ్పాటుని ఒకరికొకరు అందించుకోవాలనే లక్ష్యంతో దీన్ని చేస్తారు. దీనిద్వారా ఆటిజం పిల్లలూ ఇతరులతో ఇమడగలిగేలా వారి మధ్య అంతరాలను తగ్గించేలా సాయపడతారు. ఈ ఆసక్తులను



గుర్తించి అందులో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. సంగీతం, నృత్యం, చేతివృత్తులు... వంటి నైపుణ్య ఆధారిత పనులను నేర్పించి వారి భవిష్యత్తుకు భద్రత కల్పిస్తున్నారు. అంతేకాదు. ఇలాంటి చిన్నారుల వల్ల ఆయా కుటుంబాలు పడే మానసిక వేదనను తగ్గించడానికి అవసరమైన వెల్నెస్ సెషన్లు ఉన్నాయి. ఈ సేవలకు గుర్తింపుగా యూకేలోని జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నుంచి లైఫ్టోమ్ అచీవ్‌మెంట్ అవార్డుతోపాటు మరెన్నో ప్రముఖ సంస్థల గౌరవ పురస్కారాలు అందుకున్నారు. తాజాగా బ్రిటిష్ సిటిజన్ అవార్డుని అందుకున్నారు. ఏటా బ్రిటిష్ ప్రభుత్వం పీపుల్స్ అవార్డ్స్ భాగంగా దీన్ని అందిస్తోంది. □

# కౌమార 'దశ' సూత్రాలు

**కౌమరదశలోకి అడుగు పెట్టేటప్పుడు అమ్మాయిల్లోనే కాదు, అమ్మల్లోనూ ఆందోళన సందడి చేసింది. వాళ్లకి ఎంతవరకూ చెప్పాలి? ఏది చెప్పకూడదు? ఇలా ఎన్నో సందేహాలు ఆపోహలు, పిల్లలకూ మంచి యవ్వనంలోకి అడుగు పెడుతున్న ఈ దశ ఎంతో కీలకం ఇప్పుడు ఏర్పరచుకునే అలవాట్లు, జీవనశైలి మాత్రమే వాళ్ల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది. అందుకు అమ్మలకు నిపుణులు చెప్పే సూత్రాలు ఇవే.**



**భావోద్వేగాలపరంగా...** భావోద్వేగాల పరిణతి వచ్చేది టీనేజ్‌లోనే. ప్రతిదీ నేర్చుకునేదీ ఇప్పుడే. ఇలాంటప్పుడు విమర్శిస్తూ కఠినంగా వ్యవహరిస్తే కుటుంబంతోనూ, తోటి పిల్లలతోనూ వాళ్ళ ఎమోషనల్‌గా దూరమవుతారు. దాంతో తమ సమస్యలను చెప్పడానికీ ముందుకురారు. కాబట్టి, తప్పు సరిచేసేముందు వాళ్ల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులుగా మనదే. ఈ సమయంలో కుటుంబం, టీచర్లు వాళ్లను మరింతగా అర్థంచేసుకోవాల్సి ఉంటుంది.

**అపోహలు తొలగిస్తేనే..** రుతుక్రమం.. శరీరకంగా, మానసికంగా అమ్మాయిల్లో చాలా మార్పులే తెస్తుంది. కాబట్టి, వాటి గురించి పీరియడ్స్ మొదలవ్వకముందే పాపకు అర్థమయ్యేలా లాజికల్‌గా, మనసు నొప్పించకుండా చెప్పాలి. అప్పుడే మనసులో ఉన్న భయాలూ, అపోహలూ తొలగిపోయి, తనలో వస్తోన్న మార్పులను అర్థం చేసుకుంటుంది.

**శుభ్రతా ముఖ్యమే...** ఇక పీరియడ్స్ మొదలయ్యాక మరో కొత్త సవాలు.. పరిశుభ్రత. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండాలంటే.. ప్రతి 4-6 గంటలకొకసారి ప్యాడ్ మార్చుకునేలా చూడాలి. మెన్‌స్టువల్ కప్స్ వంటివి వాడుతుంటే వాటిని శుభ్రపరచడం, స్టెరిలైజ్ చేయడం వంటివి నేర్పించాలి. క్రమం తప్పకుండా స్నానం, దుస్తులు, లోదుస్తులు వంటివి మార్చుకోవడం అలవాటు చేయాలి.

**ఎదుగుదలకు తగినట్లుగా....** ఎదిగే వయసులో అమ్మాయిలకు పోషకాహారం తప్పనిసరి. ఎంత బిజీగా ఉన్నా సరే.. మంచి ఆహారం అందించడం మాత్రం మర్చిపోవద్దు. అధిక ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ లో ఫ్యాట్, లో కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారం ఇవ్వాలి. దీని గురించి ఒక రోజు ముందుగానే ప్రణాళిక వేసుకుంటే వాటి తయారీ సులువవుతుంది.

**నీళ్లు తాగుతున్నారా? ...** ఆహారం ఒక్కటే కాదు, సరైన మోతాదులో నీళ్లు తీసుకోవడం కూడా ముఖ్యమే. చదువుల్లో పడి స్కూల్లో నీళ్లు తాగడం మర్చిపోతుంటారు. కాబట్టి, పాప రోజుకి కనీసం 12 గ్లాసుల నీళ్లు తాగేలా చూసుకోవాలి. చక్కెరలేని పండ్లరసాలూ మంచి ఎంపికే.కాఫీ, టీ,కార్పొరేడ్ డ్రింక్‌లు, కృత్రిమ తీపి కలిగిన పానీయాలకూ దూరంగా ఉంచాలి.

**హార్మోనుల్లో మార్పులు...** టీనేజ్ అమ్మాయిల్ని ఇబ్బంది పెట్టే మరో సమస్య మొటిమలు ఇవే వారిలో ఆత్మన్యూనతకు జరిపిస్తాయి. కాబట్టి, ఇందుకు కారణం హార్మోనుల్లో మార్పులే అని పిల్లలకు అర్థమయ్యేలా చెబుతూనే వాటి గురించి జాగ్రత్తలు చెప్పాలి. వాటిని గిల్లడం, వత్తడం లాంటివి చేయనీయకూడదు పీహెచ్ సమతుల్యత ఉన్న ఫేస్‌లను రోజుకి రెండుసార్లు వాడమనాలి. అయిల్ ఫేస్ క్రీములకు దూరంగా ఉంచాలి. అండర్ ఆర్మ్స్, ప్రైవేట్ బాగాల్లోని అవాంచిత రోమాలు చెమటకు, ఇన్ఫెక్షన్లకూ దారితీయొచ్చు కాబట్టి, షేవింగ్, వ్యాక్సింగ్ వంటి పద్ధతులను పిల్లలకు వివరించాలి బ్రెస్ట్ ఎదుగుదల, బ్రా వేసుకోవడం లాంటి విషయాలు వాళ్లకు పూర్తిగా కొత్త వాళ్లలో వచ్చే ఈ మార్పులన్నింటి గురించి సిగ్గుపడకుండా, సౌకర్యంగా మనతో మాట్లాడగలిగేలా చేసుకోవాలి.

**వ్యాయామంతో ....** సిగ్గు, బిడియం.. ఏదైతేనేం టీనేజ్ అమ్మాయిలను ఆటలకు దూరం చేస్తున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి.కాబట్టి, ఆ ఫీలింగ్స్‌ను పోగొట్టి వాళ్లు బయటకు వచ్చేలా ప్రోత్సహించాలి. స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, వాకింగ్, రన్నింగ్.. ఇలా ఏదో ఒకదాన్లో భాగమయ్యేలా చూడాలి. వ్యాయామం అలవాటు చేయడం వల్ల భవిష్యత్తులో పిల్లలకు జీవనశైలి వ్యాధులు రాకుండా ఉంటాయి.

**ప్రశాంతంగా...** ఓవైపు శరీరంలో మార్పులు, మరోవైపు చదువు.. ఇవన్నీ పిల్లల్లో ఒత్తిడి కలిగిస్తాయి. అందుకే, రోజుకి ఒక గంటైనా వాళ్లు ప్రశాంతంగా కూర్చొనేలా సమయమివ్వాలి. ఇది వాళ్ల గురించి వాళ్లు ఆలోచించుకునేందుకు సాయపడుతుంది. డ్రాయింగ్, పెయింటింగ్, కథల పుస్తకాలు, క్రియేటివ్ క్రాఫ్ట్‌వర్క్ వంటివి చేసేలానూ ప్రోత్సహించాలి. అప్పుడే మానసికంగా బ్యాలెన్స్‌డ్‌గాఉండగలుగుతారు.

**గాఢ నిద్ర ఉంటే...** రాత్రిపూట కనీసం 7 గంటలపాటు గాఢనిద్ర ఉండేలా చేసుకోవాలి. నిద్రించేటప్పుడు తాజా, పరిశుభ్రమైన దుస్తులు వేసుకునేలా చూడాలి. పడుకునే ముందు కాఫీ, టీలు వంటివి ఇవ్వకూడదు. పరీక్షల సమయంలో రాత్రంతా మేలుకుని చదవకుండా ముందు నుంచే సన్నద్ధమయ్యేలా చూడాలి. ఇవన్నీ నిద్ర నాణ్యతను పెంచేవి.

**అదీ చెప్పాలి. ...** ఇవేకాదు, టీనేజ్ పిల్లలకు వారి పరిధిమేరకు సెక్స్ ఎడ్యుకేషన్ గురించి అవగాహన కల్పించడమే ముఖ్యమే. గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ లాంటి వాటి గురించీ తెలియజేయాలి. అప్పుడే వాళ్లుచైల్డ్ అబ్యూజింగ్ లాంటివి ఎదుర్కోకుండా ఉంటారు. ఇలాంటి విషయాల గురించి ధైర్యంగా మనతో మాట్లాడతారు. □

# మెనోపాజ్‌లో పొట్టా ?

ఆఫీసులో గంటలకొద్దీ కూర్చునేవారిలో, పిల్లలు పుట్టాక పొట్ట కనిపించడం మామూలే మెనోపాజ్లోనూ ఇది వేధిస్తుంది. తగ్గించుకోవాలా... అయితే వీటిని ప్రయత్నించండి. హార్మోనుల్లో అసమతుల్యత, ఒత్తిడి, ఆందోళన, కొన్ని రకాల విటమిన్లు సరిగా అందకపోవడం ఇలా మెనోపాజ్ పొట్ట పెరగడానికి బోలెడు కారణాలు, ఈ సమయంలో సమతుల ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి, పండ్లు, కూరగాయలు, ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు, అవిసెలు, ఓట్స్ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. వీటిల్లోని ఫైబర్ మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే, ప్రాసెస్ట్ వుడ్,



చక్కెరలు, శీతలపానీయాలకు దూరంగా ఉండాలి. తగినంత నీటిని తీసుకోవాలి. ఒంట్లో నీటిశాతం తగ్గినా కడుపు ఉబ్బినట్లుగా తయారవుతుందట. అందుకే దీనిపైనా దృష్టి పెట్టాలి. నిజానికి మెనోపాజ్ లక్షణాలు మొదలవుతున్నప్పట్నుంచే ఆహారపరంగా ఈ జాగ్రత్తలు తీసుకుంటే మేలు ఈ సమయంలో వ్యాయామానికి తప్పక ప్రాధాన్యమివ్వాలి. ప్లాంక్, గుంజీలు తీయడం, సూర్యనమస్కారాలు వంటివి సాయపడతాయి. అయితే నిపుణుల సాయం తీసుకోవడం మేలు. గైనకాలజిస్ట్ని కలిశారా? మెనోపాజ్లో చాలామందికి ఫైబ్రాయిడ్స్ ఏర్పడతాయి. ఇవి పొట్టలాగే కనిపిస్తాయట. అందుకే చెక్ చేయించుకోవడం మేలు. చివరగా ఒత్తిడిపైనా దృష్టి పెట్టాలి. ఇది తగ్గితే పొట్ట కూడా చాలావరకూ తగ్గుతుందని మెచ్యూరిటస్ జర్నల్లో ప్రచురితమైన అధ్యయనం చెబుతోంది. ఒత్తిడి పెరిగినప్పుడు కార్టిసాల్ అనే హార్మోను ఎక్కువగా విడుదలవుతుంది. ఇది పొట్ట దగ్గర కొవ్వు పేరుకునేలా చేస్తుంది. అంతేకాదు. ఇన్సులిన్ శోషించుకోవడంలో అడ్డుపడి బరువు పెరగడానికి దారితీస్తుంది. అందుకే దీన్ని పట్టించుకోవాలి. వీటిని గమనించుకుని... తగిన జాగ్రత్తలు తీసుకుంటే పొట్ట సమస్యగా మారదు. ప్రయత్నిస్తారా మరి ? □

# పెదాలకు ఏం కావాలి?

**స్కిన్‌కేర్ రొటీన్‌లో లిప్‌బామ్‌దీ ప్రధాన స్థానమే తగ్గట్టుగా మార్కెట్లో బోలెడు ప్రత్యామ్నాయాలు మరి మన పెదాలకు అనువైనదే వాడుతున్నానా? తెలుసుకుందాం.**



మిగతా చర్మంతో పోలిస్తే పెదాలు ఉంటాయి.అందుకే వాటికి మరింత తేమ కావాలి. లిప్‌బామ్ కొనేముందు తగినంత మాయిశ్చరైజర్ అందిస్తుంది అన్నది చూసుకోవాలి. షియా, కోకో బటర్, సెరమైడ్స్, హైలురోనిక్ యాసిడ్ వంటివి తేమను అందించడమే కాదు.. మాయిశ్చర్‌నీ లాక్ చేయగలవు. ఎండ నుంచి చర్మానికి ఎంత హానో తెలిసిందేగా.. అందుకే లిప్‌బామ్‌లో ఎస్‌పీఎఫ్ ఉండటమూ తప్పనిసరే. నాన్‌కమడోజె నిక్‌వీ.. బావ్యాక్స్, కలబంద ఉన్నవీ తీసుకుంటే పగలడం, పొడిబారడం వంటివాటికి మంచి పరిష్కారం.

**ఇవి వద్దు..** పొడిబారినప్పుడో తెలిసో తెలియకో పెదాలను తడుపుతూ ఉంటాం. అంటే నోట్లోకి పోయే అవకాశాలే ఎక్కువ. అందుకే పారాజెన్స్, థలేట్స్ లేనివి ఎంచుకోవాలి. ఇవి హార్మోన్లపై ప్రభావం చూపడమే కాదు. దద్దుర్లకీ కారణమవుతాయి. ఫ్లేవర్లున్నవీ వద్దు. అలర్జీలకు కారణమవుతాయి. కర్పూరం, మెంథాల్, ఫెనాల్, ఆల్కహాల్ ఆధారిత బామ్‌లు దీర్ఘకాలంలో పెదాలు మరింత పొడిబారేలా చేస్తాయి. కాబట్టి, ఇవి లేకుండా చూసుకోండి. ముఖానికి మాయిశ్చరైజర్‌లాగే పెదాలకు లిప్‌బామ్ తప్పనిసరి. ఎండలో ఉంటే రెండుమూడు గంటలకోసారి ఎస్‌పిఎఫ్ ఉన్నవాటిని తరచూ రాయాలి. □

# కుంభమేళాలో రియా !



కోట్లాది మంది భక్తులు తరలి వచ్చే మహా కుంభమేళాలో ప్రత్యేక ఆకర్షణగా ఆకర్షణగా నిలుసునతన్నాయి. అక్కడి స్వాగత ద్వారాలు. వీటి ఇంటీరియర్, ఎక్స్‌టీరియల్‌లను





రూపొందించడంలో పర్భణీకి చెందిన విద్యార్థిని రియా మిశ్రాది ప్రత్యేక పాత్ర. ఆమె స్థానిక సింహగఢ్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థిని. అహ్మదాబాద్‌లోని స్టూడియో శరాన్ష్ సంస్థలో ఇంటర్న్‌షిప్ చేస్తుండగా ఈ అవకాశం దక్కిందట. 30,360 చదరపుటడుగుల స్థలంలో అనుస్థాన కాంప్లెక్స్ 3,77,43 చదరపుటడుగుల్లో ఏర్పాటు చేసిన క్యాంపుల ముందు భాగం, ఎలివేషన్లను ఇస్తూ చేసిన డిజైన్‌లలో భాగమయ్యారు. రియాకు గుర్తింపు తెతచ్చిన ప్రాజెక్టుల్లో దత్త మయూర్ ద్వార్ ఒకటి. ఆమెకు చిన్నప్పటి నుంచే చిత్రకళ అంటే ఆసిక్తి. ప్రతిదీ ప్రత్యేకంగా కనిపించాలని కోరుకునేది. ఆమె తండ్రి వికాస్ మహారాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలో డిప్యూటీ మేనేజర్, తల్లి షర్మిలి ఇంగ్లీష్ టీచర్..కూతురిలోని ప్రతిభనుర గుర్తించి ప్రోత్సహించారు. పర్భణీ బాల విద్యామందిర్ హైస్కూల్లో చదివింది. ప్లస్‌టూ పూర్తిచేశాక.. సింహగఢ్ ఆర్కిటెక్చర్ కాలేజీలో చేరింది. ఆసక్తే.. అవకాశాల్నీ తెచ్చిపెడుతుందని సంతోషం వ్యక్తం చేస్తోన్న రియాకు ఆల్ ది బెస్ట్ . □

# బలిని శపించిన విష్ణువు

బలి చక్రవర్తి శిశువుగా ఉన్నప్పుడు ఆయనను ఊయలలో వేసే ఉత్సవానికి విష్ణుమూర్తికి ఆహ్వానం. అందలేదు. అందుకాయన కోపించి ఈ బాలుడు పెద్దయ్యాక తన వద్దకు యాచన కోసం వచ్చిన బ్రాహ్మణులను సంతృప్తి పరచకపోతే కీడు వాటిల్లుతుంది అని శపించాడు. తాను చక్రవర్తి అయ్యాక కూడా విష్ణు శాపాన్ని మర్చిపోలేదు బలి. ఒకరోజు పొట్టిగా ఉన్న బ్రాహ్మణుడు వచ్చి మీ రాజ్యంలో పశుపక్ష్యాదులకు ఆవాసముంది కానీ ఈ దీన బ్రాహ్మణుడు తలదాచుకోవడానికి గుడిసె కూడా లేదయ్యా., ఏ అరుగు మీదనైనా పడుకుందామంటే నీళ్ల జల్లి పొమ్మంటున్నారు. మీ రాజ్యంలో ఆలయాలు కిటకిటలాడుతాయి. అక్కడా కుదరదు. కనుక మూడడుగుల నేల ఇస్తే.. స్థిరంగా ఉంటాను అన్నాడు. అందుకు బలి 'మూడడుగులేనా? నీకు ఎక్కడ, ఎంత స్థలం కావాలన్నా ఇస్తాను' అన్నాడు. మూడడుగులే చాలన్న బ్రాహ్మణుడి పాదం బ్రహ్మాండంగా ఎదిగి భూభాగ మంతా ఆక్రమించింది. మరో అడుగు ఆకాశాన్ని ఆక్రమించింది. వచ్చిందెవరో, జరుగుతున్నదేమిటో గ్రహించిన బలి 'మూడో అడుగు నా తల మీద పెట్టు స్వామీ' అన్నాడు. వామన రూపంలో ఉన్న విష్ణుమూర్తి హృదయం మెత్తబడి ఏదైనా వరం కోరుకోమన్నాడు. పాతాళలోకానికి వెళ్లబోతున్న బలిచక్రవర్తి ఈ రోజున దీపం పెట్టి దానం చేసేవారి ఇళ్లు లక్ష్మీ నిలయాలు అయ్యేటట్టు వరమివ్వు అన్నాడు. అలా దీపావళి పండుగ ఆరంభమైంది. ఆరోజు బలిచక్రవర్తిని తలచుకుంటూ దీపదానం చేయాలంటారు. □



ఆధ్యాత్మికం

# గుజియా



**కావలసినవి :** కండెన్స్‌డ్ మిల్క్ - పావుకిలో మైదాపిండి, ఉప్మా రవ్వ-అర కప్పు చొప్పున, కొబ్బరి తురుము-కప్పు, నెయ్యి-2 చెంచాలు, జీడిపప్పు, బాదం పలుకులు, కిస్‌మిస్-అన్నీ కలిపి అరకప్పు, యాలకుల పొడి-పావు చెంచా,నూనె - వేయించేందుకు సరిపడా.

**తయారీ:** ముందుగా రవ్వను నేతిలో వేయించాలి. అది దొరగా వేగాక, కొబ్బరి తురుము, జీడిపప్పు కాదు, కసినిస్, యాటకుల పొడి వేసి కాస్త వేయించాలి. ఒక తర్వాత నిమిషంలో కండెడ్ వేసి కలియ తిప్పుతుండాలి. దగ్గరగా అయ్యాక దించాలి. ఒక పాత్రలో పుణపిండి, కాస్త నూనె, కొన్ని నీళ్లు కలిపి శుభ్రమైన వస్త్రం చుట్టి, ఓ పావుగంట పక్కనుంచాలి. ఈ పిండిని చిన్న ఉండలుగా తీసుకుని చపాతీల్లా చేసుకోవాలి. వాటి మధ్యలో నిమ్మకాయంత కొబ్బరి మిశ్రమాన్ని ఉంచి, మధ్యలోకి మడవాలి. అంచులకు రెండు చుక్కల నీళ్ల తడి రాస్తే విడిపోకుండా తేలిగ్గా అతుక్కుంటాయి. చివర్లలో ఫోర్క్స్ కాగుతున్న నూనెలో వేయిస్తే సరిపోతుంది. తియ్యటి ఈ గుడియాలు శక్తినీ ఇస్తాయి. □



### రంజీ ట్రోఫీ: తొలి ఇన్నింగ్స్‌లో

# విదర్భ 383 రన్స్

### 365 రన్స్ వెనుకబడిన ముంబయి

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీలో విదర్భతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ముంబై 365 పరుగులు వెనుకబడి ఉంది. విదర్భ భారత స్టార్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. విదర్భతో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరపున దూబే 5వికెట్ల ప్రదర్శనతోమెరిశాడు. దూబే ధాటికి విదర్భ తొలిఇన్నింగ్స్‌లో 383 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 308/5 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన విదర్భ మరో 75పరుగులు మాత్రమే జోడించి మిగతా 5 వికెట్లు కోల్పోయింది. తొలిరోజు ఆటలో 2 వికెట్లు తీసిన దూబే రెండో రోజు చెలరేగిపోయి మరో 3 వికెట్లు తీశాడు. ఈ మ్యాచ్లో దూబే పార్థ్ రేఖడే, కీలకమైన కరుణ్ నాయర్, హర్ష్ దూబే, భూటే, యశ్ ఠాకూర్ వికెట్లు తీశాడు. ముంబై బౌలర్లలో షమ్స్ములానీ, రాయ్‌స్టన్ డయాస్ తలో 2, శార్దూల్ ఠాకూర్ 1 వికెట్ తీశారు. విదర్భ ఇన్నింగ్స్‌లో ధ్రువ్ షోరే (74), దినిశ్ మాలేవార్ (79), యశ్ రాథోడ్ (54) అర్ధ సెంచరీలతో రాణించగా, కరుణ్ నాయర్ (45), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసి ఔట్ కాగా, దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై 18 పరుగుల వద్దే తొలి వికెట్ కోల్పోయింది. దర్శన్ నల్కండే బౌలింగ్‌లో దనిశ్ మలేవార్‌కు క్యాచ్ ఇచ్చి ఆయుశ్ మాత్రే (9) ఔటయ్యాడు. ప్రస్తుతం ఆకాశ్ ఆనంద్ (7), సిద్దేశ్ లాడ్ (0) క్రీజ్లో ఉన్నారు. విదర్భ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ముంబై ఇంకా 365 పరుగులు వెనుకపడి ఉంది.

## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా రాహుల్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ జట్టుకు కొత్త సారథిని నియమించనుంది. తాజా సమాచారం ప్రకారం, భారత క్రికెట్ జట్టు వికెట్‌కీపర్, బ్యాట్స్‌మన్ అయిన కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా ఎంచుకోనుంది. ఇప్పటి వరకు, రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకునాయకత్వం వహించాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. రాహుల్‌కు ఐపీఎల్‌లో విశేష అనుభవం ఉంది. 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతోతన ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించిన రాహుల్, సన్‌రైజర్స్ హైదరాబాద్,కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్), లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2022 సీజన్‌లో లక్నో జట్టుకు కెప్టెన్‌గా నియమితులైన రాహుల్, 3సీజన్లపాటు ఆ జట్టుకు నాయకత్వం వహించాడు. 2025 సీజన్‌కు ముందు, లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషభ్ పంత్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది, దీంతో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరాడు. రాహుల్ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్‌ను మెరుగుపరచే అవకాశం ఉంది. అతని స్థిరత, క్లాస్ బ్యాటింగ్ శైలి జట్టుకు చాలా బలాన్ని అందించగలదు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్: అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్, మిచెల్ స్టార్క్, రీలి రాహుల్, హ్యారీ బ్రూక్, జేక్ ఫ్రేజర్‌మెక్‌గుర్క్, గి. నటరాజన్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మ, మోహిత్ శర్మ, ఫాఫ్ డు ప్లెసిస్, ముఖేష్ కుమార్, దర్శన్ నల్కాండే, విప్రజ్ నిగమ్, దుష్మంత చమీర, డోనోవన్ ఫెర్రీరా, అజయ్ మండల్, మన్వంత్ కుమార్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ.

# నేటి నుండి ఛాంపియన్స్ ట్రోఫీ



### భారత్‌కు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లే కీలకం

### పాకిస్థాన్, న్యూజిలాండ్‌తోనే అగ్ని పరీక్ష

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి సర్వం సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన టీమ్ఇండియా ఈ నెల 19 నుంచి జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సన్నద్ధమవుతోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈ సారి వన్డే ఫార్మాట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. టీమ్ఇండియా మ్యాచులన్నీ దుబాయ్ లోనే జరగనున్నాయి.

ఇక గ్రూపు దశ మ్యాచ్‌లే భారత్‌కు కీలకం కానుంది. ఈ ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్న డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్, తాజాగా ముక్కోణపు సిరీస్‌ను సొంతం చేసుకున్న న్యూజిలాండ్, సంచలనాలు సృష్టించే బంగ్లాదేశ్‌తో గ్రూప్ దశలో భారత్ తలపడనుంది. ముఖ్యంగా పాకిస్థాన్, న్యూజిలాండ్ నుంచి టీమ్ఇండియాకు పెద్ద అగ్ని పరీక్షే. గ్రూప్ దశలో టాప్2లో నిలిచే జట్లే సెమీస్‌కు అర్హత సాధించనున్న నేపథ్యంలో ప్రతీ మ్యాచ్ కూడా భారత్ జట్టుకు కీలకంగా మారింది. గ్రూప్ ఎ లో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. గ్రూప్ ఎ లో భారత్ మూడు మ్యాచ్‌లు ఆడనుంది. టాప్2 జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ ఓడినా సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారతాయి. ఏ మాత్రం భారీ ఓటమి ఎదురైనా సరే ఇంటి ముఖం పట్టాల్సిందే. ఈసట్రోఫీలో సెమీస్‌కు చేదాలంటే భారత్ మూడు మ్యాచుల్లోనూ గెలవాలి. ఏమాత్రం ఒక్క ఓడినా ఇతర జట్లు ఆడే మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రూప్ స్టేజ్‌ను దాటడం కష్టమవుతుంది. కాగా గ్రూప్ ఎ లో భారత్ తొలి మ్యాచ్ 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత ఆడిన 12 వన్డేల్లో కేవలం 4 మ్యాచ్‌లనే బంగ్లాదేశ్ నెగ్గింది. 2007 వన్డే ప్రపంచకప్‌లో టీమ్ఇండియాకు బంగ్లా షాకిచ్చింది. అయితే బంగ్లా క్రికెటర్లకు 50 ఓవర్ల క్రికెట్ ప్రాక్టీస్ కూడా లేదు. వీరంతా నేరుగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ నుంచి వచ్చారు.

కెప్టెన్ షాంటోతో పాటు, మహ్మదుల్లా, ముష్ఫికర్ రహీం, ముస్తాఫిజుర్‌పైనే బంగ్లా ఎక్కువగా ఆధారపడి ఉంది. దీంతో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో భారీ విజయం సాధించి సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ఇక 23న దుబాయ్ వేదికగా దాయాదులు తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాకిస్థాన్ బరిలోకి దిగుతోంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పైనే పాక్ విజయం సాధించి టైటిల్‌ను నెగ్గింది. ఆ మ్యాచ్ ఓటమికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘా మంచి ఫామ్‌లో ఉండటం పాక్‌కు కలిసొచ్చే అంశం. స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. ఫామ్‌లో ఉన్న యువ సంచలనం సయీమ్ అయుబ్ గాయం కారణంగా వైదొలగడం పాక్‌కు నష్టమే. పాక్ పేస్ త్రయం షహీన్, రవూఫ్, నసీమ్ భారత్‌పై అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నారు. మరోపక్క భారత్‌కు న్యూజిలాండ్ నుంచి కఠిన సవాల్ తప్పదు. ఆ జట్టులోని ప్రధాన బ్యాటర్లు డేవన్ కాన్వే, టామ్ లేథమ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ మంచి ఫామ్‌లో ఉన్నారు. అయితే, ప్రధాన పేసర్లు టిమ్ సౌథీ, ట్రెంట్ బౌల్ట్, లాకీ ఫెర్గూసన్ లేకుండానే ఆడనున్న నేపథ్యంలో న్యూజిలాండ్ పేస్ విభాగం కాస్త బలహీనంగానే ఉంది. కివీస్ బౌలింగ్‌తో పోలిస్తే బ్యాటింగ్ బలంగా ఉంది.

### పింక్ లేడీస్ కప్ ఫుట్‌బాల్ టోర్నీకి..

## భారత్ జట్టు ఖరారు

### తెలంగాణ అమ్మాయికి చోటు

**న్యూఢిల్లీ:** నాలుగు దేశాలు పాల్గొనే పింక్ లేడీస్ కప్ అంతర్జాతీయ మహిళల ఫుట్‌బాల్ టోర్నమెంట్ కోసం భారత జట్టును ప్రటించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఈ టోర్నీ జరుగుతుంది. 23 మంది సభ్యులతో కూడిన భారత జట్టులో తెలంగాణ అమ్మాయి, నిజామాబాద్ జిల్లాకు చెందిన గుగులోత్ సౌమ్య చోటు సంపాదించింది.



7 నుంచి అనంతపురంలో శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న భారత జట్టు మంగళవారం యూఏఈకి బయలుదేరివెళ్లింది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను ఈనెల 20న జోర్డాన్‌తోను, రెండో మ్యాచ్‌ను 23న రష్యాతో, మూడో మ్యాచ్ 26న దక్షిణకొరియా జట్టుతో ఆడుతుంది. ఈ ఏడాది మే-జూన్‌లో జరిగేఆసియా కప్-2027 క్వాలిఫయర్స్ టోర్నీకి సన్నాహాల్లో భాగంగా పింక్ లేడీస్ కప్‌లో భారత జట్టు బరిలోకి దిగుతోంది. పింక్ లేడీస్ కప్ టోర్నీ ద్వారా భారత క్రీడాకారిణులకు తమ సామర్థ్యమేంటో తెలుస్తుంది. కాగా రష్యాతో పోలిస్తే దక్షిణ కొరియా జట్టు పూర్తి భిన్నంగా ఉంటుంది. రష్యా శైలితో పోలిస్తే కొరియా ఆటలో చాలా వేగం ఉంటుంది. ఈ జట్ల బలా బలాలను పరిగణనలోకి తీసుకుని భారత జట్టు రెండు రకాలుగా వ్యూహాలు రచించి ఆడాల్సి ఉంటుంది. ఇక ఈ పింక్ లేడీస్ కప్‌లో తలపడే భారత మహిళల ఫుట్‌బాల్ జట్టులో ఎలాంగ్‌బమ్ పంథోయ్ చాను, పాయల్ బసుదె, శ్రేయా హుడా (గోల్కీపర్లు), అరుణ బాగ్, కిరన్ పిస్దా, మార్టినా థోక్‌చోమ్, నిర్మలా దేవి ఫాన్‌జుబమ్, పూర్ణిమ కుమారి, సంజు, సిల్కీ దేవి హెమమ్, స్వీటీ దేవి ఎన్‌గాంగ్బమ్ (డిఫెండర్లు), బబీనా దేవి లిషామ్, గ్రేస్ డాంగ్మె, మోసుమి ముర్ము, ప్రియదర్శిని సెల్లాదురై, ప్రియాంక దేవి నోరెమ్, రత్నబాల దేవి నోంగ్మైథెమ్ (మిడ్ ఫీల్డర్లు), కరిష్మా పురుషోత్తమ్, లిండా కోమ్ సెర్టో, మనీషా, రేణు, సంధ్య రంగనాథన్, సౌమ్య గుగులోత్ (ఫార్వర్డ్స్) ఉన్నారు.



### మహిళల ప్రీమియర్ లీగ్‌లో దూసుకుపోతున్న

# రాయల్ ఛాలెంజర్స్

### రాణించిన స్మృతి, రేణుక

**8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపు**

**ఢిల్లీ:** ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నిలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు దూసుకుపోతోంది. టోర్నీ తొలి పోరులో గుజరాత్ జెయింట్స్‌ను అలవోకగా ఓడించిన బెంగుళూరు టీమ్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. వడోదరలో ఏకపక్షంగా సాగిన పోరులో గత ఏడాది రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. ముందుగా పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసిన రాయల్ ఛాలెంజర్స్ ఆ తర్వాత స్మృతి వ్యాట్ దూకుడైన బ్యాటింగ్‌తో మరో 22 బంతులు మిగిలి ఉండగానే గెలుపు పూర్తి చేసుకుంది. దీంతో ఈ మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఢిల్లీపై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 19.3 ఓవర్లలో 141 పరుగులకే ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (22 బంతుల్లో 34; 4 ఫోర్లు, 2 సిక్సు్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా, సారా బ్రైస్ (19 బంతుల్లో 23; 2 ఫోర్లు) కాస్త పోరాడింది. మిగతా బ్యాటర్లంతా విఫలం కావడంతో జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ రేణుకా సింగ్ (3/23), జార్జియా వేర్‌హామ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా గార్త్, బిష్త్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం బెంగళూరు 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది. స్మృతి మంధాన (47 బంతుల్లో 81; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), డానీ వ్యాట్ (33 బంతుల్లో 42; 7 ఫోర్లు) తొలి వికెట్‌కు 65 బంతుల్లోనే 107 పరుగులు జోడించి జట్టు విజయాన్ని సునాయాసం చేశారు. స్కోరు వివరాలు చూస్తే ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌లో లానింగ్ (సి) పెరి(బి) గార్త్ 17; షఫాలీ (సి) స్మృతి (బి) రేణుక 0; జెమీమా (స్టంప్డ్) రిచా (బి) వేర్హామ్ 34; నెదర్లాండ్ (సి) స్మృతి (బి) రేణుక 19; కాప్ (సి) వ్యాట్ (బి) బిష్త్ 12; జొనాసెన్ (సి) కనిక (బి) బిష్త్ 1; బ్రైస్ బ్రై (స్టంప్డ్) రిచా (బి) వేర్హామ్ 23; శిఖా (సి) బిష్త్ (బి) రేణుక 14; రాధ (సి అండ్ బి) వేర్హామ్ 0; అరుంధతి రెడ్డి (సి) పెరీ (బి) గార్త్ 4; మిన్ను మణి (నాటౌట్) 4; ఎక్స్ట్రాలు 12; మొత్తం (19.3 ఓవర్లలో ఆలౌట్) 141. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్‌లో స్మృతి (సి) అరుంధతి (బి) శిఖా 81; డానీ వ్యాట్ (సి) జెమీమా (బి) అరుంధతి 42; ఎలీస్ పెరి(నాటౌట్) 7; రిచా (నాటౌట్) 11; ఎక్స్ట్రాలు 5; మొత్తం (16.2 ఓవర్లలో 2 వికెట్లకు) 142 పరుగులుగా ఉంది.

## వాణిజ్యం

# బంగారం దిగుమతులు పైపైకి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** జనవరిలో దేశంలో బంగారం దిగుమతులు 40.79శాతం పెరిగి 2.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దేశీయ డిమాండ్ పెరగడం వల్ల బంగారం దిగుమతులు పెరిగాయి. ఈ సమాచారం వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా నుంచి అందింది. ఒక సంవత్సరం క్రితం జనవరి 2024లో బంగారం దిగుమతులు 1.9బిలియన్ డాలర్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో బంగారం దిగుమతులు 32శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 37.85 బిలియన్ డాలర్లుగా ఉంది. దిగుమతుల పెరుగుదల ఈ విలువైన లోహాన్ని సురక్షితమైన ఆస్తిగా పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని కూడా సూచిస్తుంది. ప్రపంచ అనిశ్చితుల కారణంగా పెట్టుబడులను వైవిధ్య పరచడానికి బంగారంలో పెట్టుబడి పెట్టడం, బ్యాంకుల నుంచి డిమాండ్, కస్టమ్ డ్యూటీ తగ్గింపు ఇతర కారణాలు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ యేడాది ఇప్పటి వరకు బంగారం ధర 11శాతం పెరిగి 10గ్రాములకు రూ.88,200కి చేరుకుంది. 2023-24లో భారత దేశ బంగారం దిగుమతులు 30శాతం పెరిగి 45.54బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం దిగుమతులు దేశ కరెంట్ లోటుపై ప్రభావం చూపుతాయి. బంగారం దిగుమతులలో స్విట్జర్లాండ్ అతిపెద్ద వనరుగా ఉంది. దీని వాటా దాదాపు 40శాతం. దీని తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (16శాతం కంటే ఎక్కువ), దక్షిణాఫ్రికా (సుమారు 10శాతం) ఉన్నాయి. దేశ మొత్తం దిగుమతుల్లో ఈ విలువైన లోహం వాటా ఐదు శాతం కంటే ఎక్కువ. బంగారం దిగుమతుల పెరుగుదల జనవరిలో దేశ వాణిజ్య లోటు (దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం) 23 బిలియన్ డాలర్లకు చేరుకుంది. చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు దేశం. దిగుమతులు ప్రధానంగా ఆభరణాల పరిశ్రమ అవసరాల కోసమే. గత నెలలో రత్నాలు, ఆభరణాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15.95శాతం పెరిగి దాదాపు 3 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. జనవరిలో దేశంలో వెండి దిగుమతులు 82.84 శాతం పెరిగి 883.2 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ ధ్వజం

**ముంబై, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఐటిదిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యుఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్ద ఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలించిందని విమర్శించింది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్ ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిందంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు, ఈ విషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాకుండా ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్, తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని



ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆసంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి యేడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సిఇఒగా చేరారు. ఈ రెండు ఐటి కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.

## భారత్‌లో టెస్లా నియామకాలు షురూ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** టెక్ దిగ్గజం టెస్లా భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఎంతో కాలంగా ప్రయత్నాలుచేస్తోంది. కానీ సుంకాలు, ఇతరత్రా కారణాలతో ఆ ప్రణాళికలు ఇప్పటివరకూ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు అందుకు సంబంధించి కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కంపెనీ భారత్‌లో నియామకాల ప్రక్రియ చేపట్టి, ఎంట్రీపై సంకేతాలిచ్చింది. భారత ప్రధాని నరేంద్రమోడీతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భేటీ అయిన కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ టెస్లా సోమవారం తమ లింక్డిన్ పేజీలో ఓ ప్రకటన చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, అడ్వైజరీ సహా కనీసం ఐదు పొజిషన్లకు ఉద్యోగులను ముంబై, ఢిల్లీ రెండు చోట్లా నియమించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇక కస్టమర్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ వంటి ఉద్యోగులను కేవలం ముంబై కేంద్రంగా తీసుకోనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.





టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు 2021 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం 'ఇవి'లపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని మస్క్ కంపెనీ డిమాండ్ చేసింది. ఇందుకు కేంద్రప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలు కొనుగోలు చేయాలన్న కండీషన్ పెట్టింది. ఇందుకు మస్క్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో టెస్లా ఎంట్రీ ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల 40వేల డాలర్ల కంటే ఎక్కువ ఖరీదైన హైఎండ్ కార్లపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70శాతానికి తగ్గించింది. మరోవైపు గత వారం అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీతో మస్క్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సుంకాల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. తాజా పరిణామాలతో త్వరలోనే దేశీయ రోడ్లపై టెస్లా కార్లు చక్కర్లు కొట్టే అవకాశాలున్నట్లు ఆటో రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ 20 పాయింట్లు క్షీణించి 75,967 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 14 పాయింట్లు నష్టపోయి 22,945 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ



మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్‌బ్యారెల్ ధర 75.84డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,925.20 డాలర్ల వద్ద నిలిచింది. అదేవిధంగా డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.96 వద్ద స్థిరపడింది.

## జియో థింగ్స్‌తో ప్యూర్ 'ఇవి' టైఅప్


**ముంబై, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు ప్యూర్ 'ఇవి' తన ఉత్పత్తుల్లో స్మార్ట్ డిజిటల్ క్లస్టర్లను ఏకీకృతం చేయడానికి జియో ప్లాట్‌ఫామ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ జియో థింగ్స్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం వల్ల అధునాతన ఐఒటి పరిష్కారాలు, అంతరాయం లేని కనెక్టివిటీ, పూర్తి డిజిటల్ ఇంటిగ్రేషన్‌ను అందించేందుకు తోడ్పడుతుందని కంపెనీ తెలిపింది. జియోథింగ్స్ ఇంటిగ్రేషన్ సాయంతో ద్విచక్రవాహనంలో ఎంటర్‌టైన్‌మెంట్, నావిగేషన్ సేవలు వంటి వాటిని వాయిస్ ద్వారా నియంత్రించవచ్చని సంస్థ తెలిపింది. వాహనదారులు వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా వాహనంలోని టెక్నాలజీ ఇంటర్‌ఫేస్‌ను మార్చుకోవచ్చు. అందుకోసం వాయిస్ కమాండ్లను ఉపయోగించవచ్చు. దాంతో మెరుగైన రైడింగ్ అనుభూతిని పొందవచ్చని కంపెనీ స్పష్టం చేసింది. ప్యూర్ 'ఇవి' జియోథింగ్స్ స్మార్‌డిజిటల్ క్లస్టర్ల సాయంతో ఎండ్-టు-ఎండ్ ఐఒటి పరిష్కారాలు అందించేందుకు ప్రయత్నిస్తుంది. వాహనాల పనితీరును ట్రాక్ చేయడానికి 4జి కనెక్టివిటీ ఎనేబుల్ చేసిన టెలిమాటిక్స్ ద్వారా రియల్ టైమ్‌లో వాహనంకండిషన్‌ను పర్యవేక్షించవచ్చు.



ఇందుకోసం జియోథింగ్స్ 4జి స్మార్ట్ డిజిటల్ క్లస్టర్ ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ ప్రాజెక్ట్ (ఎఒఎస్‌పి) 'అన్ని ఒఎస్'ను ఉప యోగిస్తుంది. ఇది రియల్ టైమ్ డేటా అనలిటిక్స్, టూ వీలర్ ఇంటర్‌ఫేస్ కస్టమైజేషన్, ఫుల్ హెచ్‌డి టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే కంపాటబిలిటీని అందిస్తుంది. జియోస్టోర్, మ్యూజిక్ స్ట్రీమింగ్, వెబ్‌బ్రౌజింగ్, హ్యాండ్స్ ఫ్రీవాయిస్ అసిస్టెన్స్, నావిగేషన్, గేమింగ్‌తో పాటు మరెన్నో సదుపాయాలను అందిస్తున్నారు. జియో థింగ్స్ ఐఒటి టెక్నాలజీసాయంతో ప్యూర్ 'ఇవి' ఉత్పత్తులను పరిశ్రమ అత్యున్నత ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, ఎండి డాక్టర్ నిశాంత్ దోంగారి అన్నారు. వాహనాల సామర్థ్యం, ఎలక్ట్రిక్ మొబిలిటీని పెంచాలనిలక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సంస్థ వినియోగదారులకు సాంకేతికతసాయంతో మెరుగైన కనెక్టివిటీ,ఫంక్షనాలిటీని అందించనున్నట్లు చెప్పారు.

## రూ.81వేల కోట్లు బిగ్ ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి!

**ముంబై, ఫిబ్రవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గత కొన్ని నెలలుగా తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) విక్రయాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి.దీంతో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలు కరిగిపోయాయి. ముఖ్యంగా కొత్తగా మార్కెట్లోకి వచ్చినవారు ఈ నష్టాలు చూసి తలలు పట్టుకుంటున్నారు. సాధారణ ఇన్వెస్టర్లే కాదు, దేశంలోని పెద్ద పెద్ద ఇన్వెస్టర్లుగా పేరొందిన వారి పోర్ట్‌ఫోలియోలూ ఇందుకు మినహాయింపు కాదని తాజా డేటా చెబుతోంది. సెన్సెక్స్ గతేడాది గరిష్ఠంగా 85వేల మార్కు దాటింది. నిఫ్టీ కూడా 26వేలమార్కును అందుకుంది. ఆ తర్వాత మొదలైన అమ్మకాల ఒత్తిడితో రెండు బెంచ్‌మార్క్ సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 11శాతం కరెక్షన్‌కు లోనైంది. నిఫ్టీ ఏకంగా 15శాతం క్షీణించి 22,800 పాయింట్ల స్థాయి వద్ద కొనసాగింది. డీమార్ట్ పేరుతో రిటైల్ చైన్ నిర్వహిస్తున్న రాధాకృష్ణ దమానీ వ్యాపారవేత్తే కాదే, ప్రఖ్యాత ఇన్వెస్టర్ కూడా. ఆయన సంపద అక్టోబరు 1 నుంచి దాదాపు 28వేల మేర క్షీణించింది. అంటే దాదాపు రూ.64వేల కోట్లు కోల్పోయారు. ఆయన పోర్ట్‌ఫోలియో విలువ రూ.2.31 లక్షల కోట్ల నుంచి రూ.1.67 లక్షల కోట్లకు తగ్గింది. ఒక్క దమానీ మాత్రమే కాకుండా ప్రముఖ ఇన్వెస్టర్ల దివంగత రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కుటుంబం కూడా 18శాతం విలువను కోల్పోయింది. ప్రస్తుతం ఆ కుటుంబం పోర్ట్‌ఫోలియో విలువ రూ.59,709 కోట్లుగా ఉంది. వీరితో పాటు హేమంత్ కొఠారి 28శాతం, ఆకాష్ బన్సాలీ



15శాతం చొప్పున వారి పోర్ట్‌ఫోలియోలు క్షీణించాయి. ముకుల్‌అగర్వాల్, ఆశిష్‌ధావన్, నిమేశ్ షా, యుసఫ్ఫాలీ కదేర్, ఆశిష్ కచోలియా, అనిల్‌కుమార్ గోయల్ వంటివారు ఈటాప్-10 జాబితాలోఉన్నారు.వీరితోపాటు విజయ్‌కేడియా, హితేష్ దోషి, విశ్వాస్ పటేల్, అనుజ్ సేథ్ వంటి పేరొందిన ఇన్వెస్టర్ల సంపదా ఆవిరైంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.